Pubilshed from Eluru
PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




| ఏలురు ELURU | సంపుటి : 01 | సంచిక : 304 | మంగళవారం | నవంబర్ 25, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 01 | Issue No :304 | Tuesday | 25 November 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

## ప్రమాణం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు.

- మిగతా 2లో..



50 శాతం పరిమితి దాటేందుకు రాజ్యాంగ సవరణ

## అవసరం

- రిజర్వేషన్ల పరిమితిపై యనమల రామకృష్ణుడు వ్యాఖ్యలు
- ఇదే నిజమైన సామాజిక న్యాయమని స్పష్టీకరణ

వివరాలు 2లో..



కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని విచ్ఛిన్నం

## చేశారు


పవన్ కల్యాణ్

- తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ ట్వీట్
- గత ప్రభుత్వం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని విమర్శ
- వైసీపీ హయాంలో టీటీడీ బోర్డు భక్తుల మనోభావాలను గాయపరిచిందని మండిపాటు

వివరాలు లోపల పేజీలో

# ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డ్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంను అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సోమవారం సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.



- రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్ ద్వారా కుటుంబం, వ్యక్తుల వివరాల సేకరణ
- ప్రభుత్వ పథకాలు, పౌర సేవల పర్యవేక్షణకు ఒకటే కార్డ్
- ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అందిస్తున్న పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలని సీఎం అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు.

2 పేజీలో..

తిరుచానూరులో

అంగరంగ వైభవంగా

# రథోత్సవం

రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగు తున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం రథోత్సవం ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించారు. అనంతరం అమ్మవారికి రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు.



వివరాలు 2లో..



టీడీపీలో పదవి అలంకారం కాదు-

# బాధ్యత

- కార్యకర్తల సంక్షేమమే టీడీపి లక్ష్యం
- గత ప్రభుత్వ అరాచక పాలన నుండి ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చింది
- పేట నియోజకవర్గం వలన జిల్లా తలసరి ఆదాయం పెరుగనుంది
- టిడిపి శ్రేణుల ఐక్యతే పార్టీ బలం..పార్టీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో హెూం మంత్రి అనిత.

2 లో

ప్రజాభూమి ప్రతినిధి,నక్కపల్లి: అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని నక్కపల్లి హెూం మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ప్రమాణస్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా హెూం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు పాల్గొన్నారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించిన మంత్రి అనిత, అనంతరం టీడీపీ సీనియర్ కార్యకర్తలతో జ్యోతి ప్రజ్వలన చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీంతో హెూం మంత్రి క్యాంప్ కార్యాలయం పసుపుమయంగా మారింది. బూత్, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో వివిధ బాధ్యతలు పొందిన నాయకులతో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం అనంతరం కేక్ కట్ చేసి, పదవులు స్వీకరించిన నేతలకు మంత్రి అనిత శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పండగ వాతావరణంలో ప్రమాణస్వీకారం



మా పంచసూత్రాలు చూసి

# జగన్ ఏడుస్తున్నారు

- జగన్‌కు కుట్రలు, ఈర్ష్య పెరిగిపోయాయన్న మంత్రి అనగాని
- కూటమి పాలనలో రైతుల సంతోషాన్ని చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శ
- పంచసూత్రాలతో రైతులను ప్రపంచ మార్కెట్‌తో పోటీపడేలా చేస్తామని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వైసీపీ అధినేత జగన్ కు కుట్రలు, కుతంత్రాలతో పాటు ఈర్ష్య, అసూయ కూడా పెరిగిపోతున్నాయని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు సంతోషంగా ఉండటాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.ప్రభుత్వం రైతుల సాధికారత కోసం 'పంచసూత్రాలు' అమలు చేస్తుంటే, వారి మంచిని చూడలేక జగన్ ఏడుస్తున్నారని ఆయన మండిపడ్డారు. జగన్ పాలనలో రైతులకు అండగా నిలిచిన దాఖలాలు లేవని, వారిని ఆత్మహత్యల వైపు నెట్టారని

- మిగతా 2లో..

సమాజాన్ని ఉద్ధరించడానికి

# విద్య ఉపయోగపడాలి

కుటుంబం అనేది భగవంతుడు మనకు ఇచ్చిన గొప్పవరం

- అందరూ అమ్మను గౌరవించడం నేర్చుకోవాలి
- అమ్మకు చెప్పలేని పని జీవితంలో ఎప్పుడూ చేయకూడదు
- తల్లిదండ్రుల మాట వింటే నైతిక విలువలు అలవాటవుతాయి
- విద్యార్థులు వృద్ధిలోకి వస్తే సంతోషపడే వ్యక్తి గురువు
- విజయవాడలో నిర్వహించిన 'విలువల విద్యాసదస్సు'లో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దిశానిర్దేశం




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: సమాజాన్ని ఉద్ధరించడానికి విద్య ఉపయోగపడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో నిర్వహించిన 'విలువల విద్యాసదస్సు'లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూ..

2 పేజీలో..

# రూపాయి పతనం..

మోడీపై కాంగ్రెస్ విమర్శలు



న్యూఢిల్లీ : అమెరికా డాలర్‌తో పోలిస్తే.. రూపాయి విలువ దారుణంగా పడిపోతుంది. శుక్రవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 89 రూపాయలకి పడిపోయింది. రూపాయి విలువ రికార్డు స్థాయిలో అత్యంత కనిష్ట స్థాయికి పడిపోవడంతో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేసింది. 2013 యుపిఎ హయాంలో రూపాయి విలువ పడిపోవడంతో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ తీవ్ర విమర్శలు చేశారు.

2 పేజీలో..

## లోయలో పడిన బస్సు..

ఐదుగురు మృతి

తెహ్రి (ఉత్తరాఖండ్) : ఉత్తరాఖండ్‌లో సోమవారం ఘోర బస్సు ప్రమాదం జరిగింది. తెహ్రి జిల్లాలోని నరేంద్రనగర్ ప్రాంతంలో ఓ బస్సు అదుపుతప్పి లోయలో పడింది.

2 లో



# ప్రజాభూమి

మంగళవారం, నవంబర్ 25, 2025




# సంపాదకీయం

## ఎస్సీల ఎదుగుదలకు అడ్డంకిగా క్రిమీలేయర్ !



ఎస్సీలలో క్రిమీలేయర్ విధానం అమలు చేయాలని ఇటీవల పదవీ విరమణ పొందే ముందు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ చేసిన సూచన సమాజానికి ఓ హెచ్చరిక లాంటిది. రాజకీయ పార్టీలు దీనిపై చర్చించాలి. పార్లమెంట్ దీనిపై చర్చించాలి. ఎందుకంటే సామాజికంగా ఎస్సీలు అంతా అభ్యున్నతి చెందాలంటే ఇది అత్యావశ్యకం. అప్పడే ఎస్సీలంతా ఉన్నతంగా ఎదుగుతారు. లేకుంటే రిజర్వేషన్లు ఎన్నేళ్లు పెట్టినా కొందరే తన్నుకుపోతారు. ఇది అమలు కాకపోవడం వల్ల కేవలం కొందరే రిజర్వేషన్ల లబ్దిని పొందుతున్నారు. దీంతో గత 75 ఏళ్లుగా కొందరే ఉద్యోగ, రాజకీయ లబ్ది పొందుతూ వస్తున్నారు. వారి కుటుంబాలే సమాజాంలో వెలుగొందుతున్నాయి. పదవీ విరమణ పొందిన జస్టిస్ గవాయ్ దీనిని గట్టిగా సూచించి ఉంటే బాగుండేది. కేంద్రం కూడా ఎందుకో ఈ విషయంలో పట్టించుకోవడం లేదు. నిజానికి రిజర్వేషన్లను కొంతకాలం వరకే అమలు చేయాలి. ఒక కుటుంబం రిజర్వేషన్ల పొందిన తరవాత వారు ఉన్నత స్థానం చేరుకున్నాక వారిని క్రిమీలేయర్‌గా గుర్తించి, వారిని దూరం పెట్టాలి. ఉద్యోగాల్లో అయినా రాజకీయాల్లో అయినా ఇది చేసితీరాలి. ఇది లేకపోవడం వల్ల ఒకే కుటుంబానికి చెందిన వారు వారసత్వం గా రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారు. వెనకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు, తెగల వారి మధ్యలో రాజ్యం ద్వారా ఈ రిజర్వేషన్ల విధానం సమానత్వం, ఏకరూప అభివృద్ధి సాధించ వలసి వుంది. ఇందుకు బదులుగా, రిజర్వేషన్లు పొందిన కొన్ని కులాలు, కుటుంబాలే మళ్లీ మళ్లీ పొందుతూ అసమానతలను, వెనకబడిన వారి మధ్య మరింత వెనకబడిన పరిస్థితులను సృష్టించాయి. రిజర్వేషన్ల అమలు విధానాల ప్రభావాలను సమీక్ష చెయ్యడంలో ఆయా ప్రభుత్వాలు అనుసరించిన అలక్ష్యం, అలసత్వాలు ఈ ఆంతరిక వ్యత్యాసాల పెరుగు దలకు ఉపకరిం చాయి. హోదాలు, జీతభ త్యాలతో సహా, అన్ని రకాల సంపద అవకా శాలూ ప్రతి ఒక్కరికీ పంచాలని రాజ్యాంగం నిర్దేశిరచిన సంగతిని ఈ విద్యావంతులైన సంపన్నశ్రేణి మరువరాదు. సాంకేతిక అంశాల ను, సమాజాన్ని గందర గోళంలోకి నెట్టే తప్పడు వాదనలను, భయాల ను, స్వార్థపూరిత దుష్ప్రచారాలను కొనసాగిం చవద్దు. ప్రతి కులానికీ, జాతికీ, తెగ కూ రిజర్వేషన్లలో పంపిణీ న్యాయం జరగ టానికి వీలుగా, ఉపవర్గీకరణ చేసి, హేతుబ ద్ధీకరిం చాలని నలభైఏళ్లపాటు దండోరా ఉద్యమం జరిగింది. వర్గీకరణ వ్యతిరేకవాదులు ఆటంకాలు కల్పించి, చివరకు ఓడిపోయారు. ఇలా జరక్కుండా, అత్యంత వెనకబడిన అణగారిన కుటుంబాలకు, సమూహాలకు ప్రాధాన్య తలతో కూడిన ప్రాతినిధ్య న్యాయం కల్పించ డానికి ఇప్పడు సంపన్న శ్రేణిలో చేరినవారు ప్రగతిశీల దృక్పథంతో క్రిమీలేయర్ అమలును స్వాగతించాలి. అగ్రకులాల వారిని విమర్శి స్తున్న వారు ఈ క్రిమీలేయర్ గురించి మాట్లా డడం లేదు. ముఖ్యంగా దళితుల్లో చైతన్యం రావాలి. వారే రిజర్వేషన్ను క్రమబద్దీకరించే విషయంలో పోరాడాలి. అప్పడే అస్సు రిజర్వేషన్లు పొందని వారికి న్యాయం జరగగలదు.

ఉదాహరణకు ఓకుటుంబం తరాలుగా రిజర్వేషన్లను అనుభవిస్తోంది. వారు ఉన్నత స్థానానికి ఎదిగారు. పారిశ్రామిక వేత్తలుగా రాణిస్తున్నారు. ఇలా అనేకులు ముందు ఉన్నారు. కేవలం వీరిని ఉదాహరణగా చూపడం తప్ప వీరిగురించి వేరే ఉద్దేశ్యంతో కాదు. పన్న శ్రేణి అంటే క్రిమీలేయర్ విధానం ఎస్సీలలో ప్రవేశపెట్టడం అత్యంతావశ్యకం. జస్టిస్ గవాయ్ చేసిన సూచన ఇప్పడు దేశవ్యాప్తంగా చర్చ కావాలి. ఎస్సీల్లో ఉపకులాల రిజర్వేషన్ల కోసం ఉద్యమించినట్లుగానే క్రిమీలేయర్ కోసం కూడా దళితులే ఉద్యమించాలి. ఈ డిమాండ్ చాలాకాలంగా ఉంది. అయితే విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా అత్యధికంగా లబ్దిపొందిన ఎస్సీలు దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఇది సరికాదు. ఎస్సీ వర్గీకరణ అనుకూల ఎస్సీ మేధావులు దీనిపై చర్చించాలి. ఈ సంపన్నశ్రేణి విధానం దగ్గరికి వచ్చేసరికి, ప్రగతి నిరోధకంగా వ్యవహరించడం సరికాదు. ఆధిపత్య కులాల వారి సంపదలకు ఏ విధమైన పరిమితులూ విధించనప్పడు, తమకు మాత్రం ఈ సంపన్న శ్రేణి విధానం వర్తింపజేయాలని కోర్టులు, ప్రభుత్వాలు ఆలోచించడం అన్యాయం అని కొందరు వాదిస్తున్నారు. అయితే ఇక్కడ ఎస్సీల ది సమస్య ఆర్థిక సమస్య కాదు, సామాజిక సమస్య. రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాల్సిన తరుణంలో కొందరే అనుభవించడం సరికాదు. ఎస్సీల్లో కొందరు మాత్రమే రిజర్వేషన్ల ఫలాలు పొంది ఆర్థికంగా బాగుపడినప్పటికీ, కులపరంగా మిగతా వారు వేదనకు గురవుతున్నారు. ఇదో రకంగా ఎస్సీల్లో దొరతనానికి పరాకష్టగా చూడాలి. ఎస్సీలో కొందరు పెద్ద దొరలు తయారవుతున్నారు. రిజర్వేషన్ల ఫలాలతో ఎదిగిన ఈ వర్గాల్లో చాలామంది అభివృద్ధి చెందిన ఇతర కులాలతో అంటకాగుతూ, తమ వర్గాలను విస్మరిస్తున్నారు. ఈ కారణంగా 90శాతం మిగతా ఎస్సీల్లో ఇప్పటికీ ఆధిపత్య కులాల సంపన్నులతో పోటీపడలేకపోతు న్నారు. రిజర్వేషన్ల ద్వారా లబ్దిపొందిన వారే మళ్లీ మళ్లీ అవకాశాలు అందుకుంటూ తమ వారికి అడ్డుగా మారుతున్నారు. డబ్బు సంపాదనలో ముందున్న కొందరు తమ వర్గంలోని మిగతావారిని పైకి తీసుకుని రాలేకపోతున్నారు.

సంపన్నశ్రేణిని గుర్తించి సరిచేయడం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం చూపగలం. అలాగే రిజర్వేషన్లు ఎల్లకాలం అనుభవించే హక్కునుంచి వీరిని దూరం చేయాల్సిందు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుస్తూ రిజర్వేషన్ల దగ్గరికి వచ్చినపుడు ఒక ఐఏఎస్ అధికారి సంతతిని, ఒక పేద వ్యవసాయ కూలీ సంతతిని సమానంగా చూడరాదని అన్నారు. ఇది వాస్తవం. నిజానికి రిజర్వేషన్ల నిచ్చెనలు ఎక్కిన ఎందరో మిగతా ఎస్సీల అభ్యున్నతికి పాటుపడుతున్న దాఖలాలు లేవు. అందువల్ల క్రిమీలేయర్ విధానం అమలు జరగాలి. ఒక కుటుంబానికి ఒకటి రెండుసార్లే రిజర్వేషన్లు అమలు కావాలి. అప్పడే ఎస్సీలు సామాజికంగా ఎదుగగలరు.

## కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని విచ్ఛిన్నం చేశారు


తిరుమలలో కల్తీ నెయ్యి వాడకంపై జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వంపై, అప్పటి టీటీడీ బోర్డుపై సంచలన ఆరోపణలు చేస్తూ ఆయన ట్వీట్ చేశారు. గత ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశారని, వారి నమ్మకానికి ద్రోహం చేశారని తీవ్రంగా విమర్శించారు."తిరుమల కేవలం ఆలయం కాదు, అది మన భక్తికి మూలం. ప్రగాఢ విశ్వాసంతో మనమంతా అక్కడికి వెళతాం. కానీ గత ప్రభుత్వ హయాంలోని టీటీడీ బోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారు. మన భక్తిని వారు ఒక అవకాశంగా చూశారు" అని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వడం ద్వారా ప్రతి భక్తుడు మోసపోయాడని ఆయన అన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు 10.97 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని, అంటే ప్రతిరోజూ సగటున 60 వేల మంది తిరుమల వచ్చారని పవన్ గుర్తుచేశారు. సామాన్యుల నుంచి రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత స్థాయి వ్యక్తుల వరకు అందరూ దర్శించుకునే పవిత్ర క్షేత్రంలో నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన పవిత్రమైన నమ్మకాన్ని వారు పూర్తిగా విచ్ఛిన్నం చేశారని పవన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డ్

మొదటి పేజీ తరువాయి



వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు , స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలని సీఎం అన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ అయ్యేలా చూడాలని సీఎం సూచనలు ఇచ్చారు. ఫ్యామిలీ కార్డును స్మార్ట్ కార్డుగా జారీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒకే కార్డు ద్వారా పౌరులు అన్ని ప్రభుత్వ సేవల్ని, పథకాలను అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఆధార్ సహా అన్ని వివరాలూ ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి జూన్‌లోగా కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షకు సీఎస్ కె. విజయానంద్, ఆర్థిక, వైద్యారోగ్య, గ్రామవార్డు సచివాలయ, పురపాలక, ప్లానింగ్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# టిడీపీలో పదవి అలంకారం కాదు-బాధ్యత



కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు. టిడీపీలో పదవి అలంకారం కాదని, అది బాధ్యత అని స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమమే టిడిపి లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. అయితే అన్ని అవమానాలను తట్టుకుని ప్రజాస్వామ్యం కోసం పోరాడామని తెలిపారు.
గత ప్రభుత్వ అరాచక పాలన నుండి ప్రజలకు స్వాతంత్ర్యం లభించినట్లు పేర్కొన్నారు. మునుపటి పెట్టుబడిదారుల సమ్మిట్‌లో వైసీపీ శ్రేణులే హడావిడి చేశారని, భోజనాల కోసం కొట్టుకున్న సందర్భాల్ని వివరించారు. ఇటీవలే విశాఖలో జరిగిన పెట్టుబడిదారుల సమ్మిట్‌లో 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు వెల్లడించారు. అనకాపల్లి జిల్లాకు అత్యధిక పెట్టుబడులు వచ్చాయని చెప్పారు.
పాయకరావుపేట నియోజకవర్గం వలన జిల్లా తలసరి ఆదాయం పెరుగుతుందని తెలిపారు.
పాయకరావుపేట అభివృద్ధినే తాను లక్ష్యంగా పెట్టుకున్నట్లుచెప్పారు.కోటఉరట్ల%-%అడ్డురోడ్డు %చీణ్రా% రోడ్డు పనులు ఆలస్యమైనప్పటికీ త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.
నియోజకవర్గంలో ప్రతి ఇంటిలో ఒక ఉద్యోగి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బొమ్మల పరిశ్రమకు ఇప్పటికే జి.ఓ జారీ అయిందని, మహిళలకు భారీగా ఉపాధి కలిగిస్తుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి శ్రేణుల ఐక్యతే పార్టీ బలం అని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు సూచించారు. టిడీపీలో యువతకు పెద్దపీట వేస్తున్నట్లు వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు.

# రూపాయి పతనం..



ఇప్పుడు ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో రూపాయి విలువ దారుణంగా పడిపోవడంతో కాంగ్రెస్ కూడా మోడీపై మండిపడింది.కాగా, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ నిరంతరం పతనం అవుతూనే ఉంది. ఇప్పుడు అది 90 రూపాయల కనిష్ట స్థాయిని దాటబోతోంది. 2013 జూలైలో తాను చెప్పింది ప్రధానికి గుర్తుందా అని అప్పుడు మోడీ అన్న వీడియోను సోమవారం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ పోస్టు చేశారు. 'రూపాయి ఎంత వేగంగా పతనమవుతుందో చూడండి. కొన్నిసార్లు రూపాయి, ఢిల్లీలో ప్రభుత్వానికి మధ్య పోటీ జరుగుతున్నట్లు అనిపిస్తుంది. అయితే రూపాయి పతనంపై దురుద్దేశపూరిత వ్యాఖ్యలు చేసినా.. అలా అన్న వారి గౌరవం కూడా వేగంగా దిగజారిపోతుంది అని జైరాం రమేశ్ ఈ వీడియోకు జతగా పోస్టు చేశారు.
2022 ఫిబ్రవరి 24వ తేదీన రూపాయి విలువ 99 రూపాయలకి పడిపోయింది. గత మూడు సంవత్సరాలుగా అత్యంత కనిష్ట స్థాయిలోనే రూపాయి విలువ పడిపోతుంది.

# సమాజాన్ని ఉద్ధరించడానికి విద్య ఉపయోగపడాలి




విలువల విద్య గురించి ప్రవచిస్తూ నాకు ఈ కర్తవ్యాన్ని అప్పగించినప్పుడూ సీఎం నాతో ఒక మాట అన్నారు. నైతికత అనేది కుటుంబంలో ప్రారంభం కావాలని అన్నారు. తల్లి మాట వినడం, తండ్రి మాట వినడం, అన్నదమ్ములను ప్రేమించడం ప్రారంభమైతే.. సమాజాన్ని ప్రేమించడం తనంత తానుగా అలవాటవుతుంది. ఇవాళ కుటుంబాల్లో విలువలు తగ్గిపోతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, అవగాహన తగ్గిపోతోంది. కాబట్టి మీరు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగాలు చేసినా, ఆధ్యాత్మిక ప్రవచనాలు చేసినా కుటుంబ విలువలను దృష్టిలో పెట్టుకుని కుటుంబ విలువలు పెరగడానికి దోహదపడే విధంగా మీ ప్రవచనాలు, ప్రసంగాలు చేయాలని సీఎం గారు కోరారు.

**కుటుంబం అనేది భగవంతుడు మనకు ఇచ్చిన గొప్ప వరం**

ఇది ప్రభుత్వ పక్షాన జరుగుతున్న మొదటి సమ్మేళనం కాబట్టి నాకు ఎవరు ఈ కర్తవ్యాన్ని అప్పజెప్పారో వారి చేసిన సూచనతోటే నా ప్రసంగాన్ని ప్రారంభం చేయాలని నేను అనుకున్నాను. కుటుంబం అనేది భగవంతుడు మనకు ఇచ్చిన గొప్ప వరం. తల్లి కడుపున పుడతాం. నిజానికి ఈ తల్లి కడుపున పుట్టాలి అని ఎవరూ నిర్ణయించుకోరు. తల్లి కడుపులో 9 నెలలు పెరుగుతాం. కంటికి రెప్పలా తల్లి తన పిల్లలను కాపాడుకుంటుంది. తండ్రి గొప్ప ధనవంతుడు కావొచ్చు, గొప్ప అధికారి కావొచ్చు.. కానీ పుట్టినటువంటి పసిబిడ్డ ఆకలితో ఏడుస్తుంటే.. ఆ పసిబిడ్డకు పాలు పట్టగలిగినటువంటి శక్తి అమ్మకు మాత్రమే ఉంటుంది. బిడ్డను రక్షించుకోవాలనే తాపత్రయం, తిరుగులేని ప్రేమ తల్లికి మాత్రమే ఉంటుంది. అది కేవలం మనిషిలోనే కాదు.. ప్రతి ప్రాణిలో ఉంటుంది. స్త్రీ ప్రాణి ఎక్కడున్నా బిడ్డలను కడుపులో పెంచుకోవడం, కడుపును గర్భాలయం చేయడం, కన్నబిడ్డలకు పాలిచ్చి పెద్దచేయడం, అంత ప్రేమతో స్త్రీ చేసే త్యాగం లేకపోతే సమాజం లేదు. శంకరాచార్యుల వారు అమ్మ మీద మాత్రమే ఐదు శ్లోకాలు చెప్పారు. అమ్మలాంటి ప్రాణి లోకంలో లేదు.

**అందరూ అమ్మను గౌరవించడం నేర్చుకోవాలి**

అమ్మ అంటే ప్రేమైక మూర్తి. అమ్మలాంటి వ్యక్తి జీవితంలో ఇక దొరకదు. జీవితంలో అన్నిటికన్నా పెద్ద నేరం ఏమిటంటే.. అమ్మకు చెప్పలేము అన్న పని మనం చేయడమే. ఏం పని మనం చేస్తామో ఆ పని అమ్మకు చెప్పగలగాలి. అమ్మకు చెప్పలేని పని జీవితంలో మీరు ఎప్పుడూ చేయకూడదు. భగవంతుడు ఎంతో అమ్మ కూడా అంతే. మహాత్ముల జీవిత చరిత్ర ఎవరిది పరిశీలించినా అమ్మకు నమస్కార చేయకుండా, అమ్మ గొప్పతనం చెప్పకుండా ఎవరూ లేరు. ప్రకాశం పంతులు గారు, ఏపీజే అబ్దుల్ కలాం గారు, ప్రధాని నరేంద్ర మోదీ గారు అమ్మ గొప్పదనం గురించి చెప్పారు. ఈ జాతి మొదటి లక్షణం అమ్మను గౌరవించడం. మాతృదేవో భవ. అందరూ అమ్మను గౌరవించడం నేర్చుకోవాలి, అమ్మకు నమస్కారం చేయాలి. పాఠశాలకు వచ్చేప్పుడు అమ్మకు నమస్కారం చేయండి.

**అమ్మకు చెప్పలేని పని జీవితంలో ఎప్పుడూ చేయకూడదు**

మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమ్మగారు అమ్మణ్ణమ్మ గారు కష్టపడి పనిచేయాలని ఆయనకు చెప్పారు. కష్టపడినవారు జీవితంలో వెనుతిరిగి చూడరు, కష్టపడటం నేర్చుకోవాలని చంద్రబాబుకి చెప్పారు. కష్టపడటం గురించి మా అమ్మ గారు చెప్పిన కథ నా జీవితానికి దిశానిర్దేశం చేసిందని చంద్రబాబు గారు చెప్పారు. కష్టపడటం మా అమ్మగారి దగ్గరి నుంచి నేర్చుకున్నానని చంద్రబాబు రాసిన వ్యాసంలో చెప్పారు. మీరు ఏది చేసినా మీ అమ్మగారికి చెప్పగలగాలి. అమ్మకు చెప్పలేని పని చేయవద్దు. మీరు ఒకవేళ తప్పుచేస్తే క్షమించడానికి సిద్ధంగా ఉండే మొదటివ్యక్తి ఎవరన్నా ఉన్నారంటే ప్రపంచంలో అది అమ్మ మాత్రమే. కుటుంబం దగ్గరే నైతిక విలువలు మొదలవుతాయి.

**తల్లిదండ్రుల మాట వింటే నైతిక విలువలు అలవాటవుతాయి**

తల్లి ఎంత గొప్పదో తండ్రి అంత గొప్పవాడు. జీవితాంతం దైవంతో సమానంగా చూడాలి. భగవంతుడే తండ్రి రూపంలో ఉన్నాడు. మన కంటికి కనపడని భగవంతుడు తండ్రి రూపంలో ఉన్నాడు. బిడ్డలు వృద్ధిలోకి రావాలని అహరహం కోరుకునే వ్యక్తి తండ్రి. పిల్లల కోసం ఏ త్యాగం చేయడానికైనా తండ్రి సిద్ధంగా ఉంటాడు. అమెరికా అధ్యక్షులుగా పనిచేసిన అబ్రహం లింకన్ గారు, లతా మంగేష్కర్ గారు తండ్రి గొప్పదనం గురించి ఎన్నో సందర్భాల్లో చెప్పారు. తండ్రి మాటను పెడచెవిన పెట్టవద్దు. తల్లిదండ్రుల మాట వినడం నేర్చుకుంటే మీకు నైతిక విలువులు చాలా అలవాటవుతాయి. తోబుట్టువులను ప్రేమించాలి. తన సోదరుడి గురించి ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఎన్నో సందర్భాల్లో చెప్పారు. తల్లి, తండ్రి, గురువు ఎంత గొప్పవారో తోడబుట్టిన వారు అంత గొప్పవారు. అక్కరకు వస్తారు. వారిని ప్రేమించాలి, గౌరవించాలి. పెద్దలను, గురువులను గౌరవించాలి. తరగతి గదిని కేవలం పాఠాలు చదువుకోవడానికే కాకుండా.. సమాజాన్ని ఉద్ధరించడానికి విద్య ఉపయోగపడాలి. తల్లి, తండ్రి తర్వాత అంత వెంపర్లాడే వ్యక్తి గురువు ఒక్కరే. విద్యార్థులు వృద్ధిలోకి వస్తే సంతోషపడే వ్యక్తి గురువు అని చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

## 50 శాతం పరిమితి దాటేందుకు రాజ్యాంగ సవరణ అవసరం

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** రిజర్వేషన్లు 50 శాతం పరిమితికి మించరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో, బలహీన వర్గాలకు మేలు జరగాలంటే రాజ్యాంగ సవరణ ఒక్కటే మార్గమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ సవరణ జరిగినప్పుడే దేశంలో నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు యనమల విజ్ఞప్తి చేశారు. సమాజంలో అసమానతలను రూపుమాపడంలో ప్రభుత్వాల పాత్ర కీలకమని ఆయన గుర్తుచేశారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారానే ఇది సాధ్యపడుతుందని సూచించారు. ఈ రెండు రంగాలను బలోపేతం చేయడం వల్ల మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని, తద్వారా ప్రజల మధ్య ఆర్థిక, విద్య, ఆరోగ్యపరమైన అంతరాలు తగ్గుముఖం పడతాయని యనమల వివరించారు. బలహీన వర్గాల అభ్యున్నతి దిశగా ప్రభుత్వాలు ఈ అంశాలపై దృష్టి సారించాలని ఆయన కోరారు.

## తిరుచానూరులో అంగరంగ వైభవంగా రథోత్సవం

ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేసి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. రాత్రి అమ్మవారు అశ్వవాహనంపై దర్శనం ఇవ్వనున్నారని ఆలయ అర్చకులు తెలిపారు. రథోత్సవంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, శ్రీనివాసా చార్యులు, అర్చకులు పాల్గొన్నారు.


## మా పంచసూత్రాలు చూసి జగన్ ఏడుస్తున్నారు



ఆరోపించారు. రైతుల ఆత్మహత్యలే ఆయన పాలనకు నిదర్శనమని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పంచసూత్రాల ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామని అనగాని భరోసా ఇచ్చారు. రైతులు తాము పండించిన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో పోటీ పడే స్థాయికి ఎదుగుతారని ధీమా వ్యక్తం చేశారు. రైతుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుతుంటే, జగన్ ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

# లోయలో పడిన బస్సు..

ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా.. 13 మందికి తీవ్ర గాయలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. 18 మందికి ప్రయాణీకులతో వెళుతున్న బస్సు కుంజాపురి హిండోలఖల్ సమీపంలోకి రాగానే అదుపుతప్పి 70 మీటర్ల లోతైన లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురి ప్రయాణీకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.కాగా, ఎస్‌డిఆర్‌ఎఫ్ కమాండెంట్ శ్రీ అర్పణ్ యదువంశీ ఆదేశాల మేరకు పోస్ట్ ధల్వాలా, పోస్ట్ కోటి కాలనీ, ఎస్‌డిఆర్‌ఎఫ్ బెటాలియన్ ప్రధాన కార్యాలయాల నుండి మొత్త ఐదు ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సంఘటనా స్థలానిక చేరాయి. బస్సులో 18 మంది ప్రయాణీకులున్నారు. ఐదుగురు మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని రిషికేష్ ఎయిమ్స్ ఆసుపత్రులో చేర్చారు. మరో పదిమందిని చిక్సి కోసం నరేంద్ర నగర్ ఆసుపత్రికి తరలించినట్లు తెహ్రీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ తెలిపారు.ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# సమస్య పరిష్కారంలో ఉదాసీనతను విడనాడండి

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు:జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ప్రజా సమస్యల పరిష్కరించడంలో అధికారులు ఉదాసీనతను విడనాడాలని ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టి చిత్తశుద్ధితో సమస్యలను పరిష్కరించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను హెచ్చరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ప్రజల సమస్యల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల జీవితాలతో ముడిపడిన అర్జీలపై ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. అధికారులు సమస్యలు పరిష్కరించడంలో ఉదాసీనతను విడనాడాలని త్రికరణ శుద్ధితో ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కార మార్గం చూపడం ద్వారా అర్జీదారుడు పిజిఆర్ఎస్పై పెట్టుకున్న ఆకాంక్షను నెరవేర్చేందుకు కృషిచేయాలన్నారు. ఆర్జీలకు ఎండార్స్మెంట్ నెంబర్ ఇచ్చి పరిష్కరిస్తామని చెప్పి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసమో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీనత ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని, అర్జీలను సరైన విధంగా పరిష్కరించ లేనంత సమయం ఉండి కూడా దృష్టి పెట్టడం లేదని రోజులో ఒక్క గంట అర్జీల పరిష్కారంపై దృష్టి పెడితే అద్భుతమైన ఫలితాలు వచ్చి, ప్రభుత్వం ఆశించిన విధంగా ప్రజల్లో సుపరిపాలనపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. అర్జీకి సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు అర్జీదారుడు చెప్పే విషయాన్ని ఓపిగ్గా వినాలని సమస్య పరిష్కారంలో కింది స్థాయిలో జరుగుతున్న జాప్యాన్ని, అలసత్వం, అర్జీదారుడు పడుతున్న ఇబ్బందులు వంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంతవరకు జిల్లా అధికారుల స్థాయిలోనే పరిష్కారం చూపాలన్నారు. ఈ విషయంలో ఎద్కైనా ఇబ్బంది ఉంటే ఆర్జీలో నమోదు చేసి తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటానని. కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.పిజిఆర్ఎస్ ద్వారా మొత్తం 182 ఆర్జీలు స్వీకరించగా వీటిలో రెవెన్యూ శాఖ 53, మున్సిపల్ 31, పోలీస్ 18, పంచాయతీరాజ్ 8, విద్య శాఖ 8, విద్యుత్ 7, విభిన్న ప్రతిభావంతులు 6, సర్వే 6, రవాణ 6, డిఆర్డిఏ 5, వైద్య ఆర్యోగ 5, హౌసింగ్ 3, అర్అండ్ బి 3, కో- ఆపరేటివ్ 2, సాంకేతిక విద్య 2, దేవాదాయ 2, సాంఘీక సంక్షేమం 2, మత్స్య, కార్మిక, డ్వామా, రిజిస్ట్రేషన్, ఇరిగేషన్, బిసి వెల్ఫేర్, పొల్యూషన్, ఎపిఐఐసి, ట్రజరీ, పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖ, గునులు, బ్యాంకుకు సంబంధించి ఒక్కొక్క ఆర్జీ స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి. జ్యోతి, కేఆర్సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసి బాబు, ఏసీపీ కె. వెంకటేశ్వరరావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# వాహ్.. స్పేస్ ఆన్ వీల్స్!

## – అంతరిక్ష విజ్ఞాన వాహనాన్ని సందర్శించిన వందలాది విద్యార్థులు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

అంతరిక్ష రంగంలో భారతదేశ మైలురాళ్లు.. విజయవంతమైన ఉపగ్రహ ప్రయోగాలు.. ఉపగ్రహ వాహక నౌకలు.. ఇలా సమస్త సమాచారాన్ని కళ్లకు కట్టినట్లు అందించే స్పేస్ ఆన్ వీల్స్కు విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ చొరవతో కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 23, 24వ తేదీల్లో అందుబాటులో ఉంచిన ఇస్రో స్పేస్ ఆన్ వీల్స్ మొబైల్ ఎగ్జిబిషన్ను వివిధ పాఠశాలలకు చెందిన వందలాది విద్యార్థులు సందర్శించారు. అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికతపై విదార్థులు, యువతలో ఉత్సుకతను పెంపొందించేందుకు ఆధునిక అంతరిక్ష పరిజ్ఞానంపై సానుకూల దృక్పథాన్ని కల్పించేందుకు ఈ ప్రదర్శన ఎంతగానో దోహదపడింది. సోమవారం కూడా కలెక్టర్ లక్ష్మీశ స్పేస్ ఆన్ వీల్స్ను సందర్శించి.. విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్పేస్ ఆన్ వీల్స్ ప్రదర్శన కార్యక్రమం విజయవంతమైందని.. 1960ల నుంచి ఇప్పటివరకు ఇస్రో చేసిన ప్రయోగాలు, ఉపగ్రహ వాహన నౌకలు, చంద్రయాన్, మంగళయాన్, రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్, శాటిలైట్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, ఇండియన్ రీజినల్ నావిగేషన్ శాటిలైట్ (ఐఆర్ఎన్ఎస్ఎస్) తదితర విషయాలపై పరిజ్ఞానాన్ని పెంచేలా ప్రదర్శనలు ఉన్నాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో షార్ టెక్నికల్ అధికారి కిరణ్ పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి



పెనుగంచిప్రోలు స్నేహ గార్డెన్స్ లో అనిగండ్లపాడు గ్రామానికి చెందిన దండ వెంకటాద్రి నాయుడు రమాదేవిల కుమార్తె రేణుక (శిరీష) వివాహ సందర్భంగా ఏర్పాటుచేసిన రిసెప్షన్ వేడుకలలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఓ తండ్రి ఆవేదన

## ఒక్క మార్కుతో కోల్పోయిన ఎంబీబీఎస్ సీటు ఎంపీ అవినాష్ రెడ్డి ఎదుట ఆవేదన

ప్రజాభూమి,పులివెందుల

కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం, కుట్రపూరిత ఆలోచనల కారణంగా వేలాది మంది ఆంధ్రప్రదేశ్ యువత వైద్య విద్యకు దూరం అవుతున్నారు అని దీనికి ఉదాహరణ గా కడప జిల్లా ప్రాంతానికి చెందిన గాజుల జయ కుమారుడు గాజుల చరణ్ సాయి అనే విద్యార్థి నీట్ పరీక్ష లో470 మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు. కానీ ఎస్వీ యూనివర్సిటీ పరిధి లో ఎంబీబీఎస్ అడ్మిషన్ కు 471 మార్కుల వరకు కటాఫ్ తో ఆగిపోవడం జరిగింది.కేవలం ఒకే ఒక్క మార్కు తో ఈ విద్యార్థి వైద్య విద్యను అభ్యసించే అవకాశం కోల్పోయాడు.పులివెందుల వైద్యకళాశాల కు ఎన్ ఎం సి నిర్ణయిం చిన 50 సీట్లు కానీ, పాడేరు వైద్య కళాశాల కు నిర్ణయించిన 50 సీట్ల ను కొనసాగించడం కానీ లేదా జగన్ మోహన్ రెడ్డి నిర్మించిన కాలేజ్ లలో ఎంబీబీఎస్ సీట్ల కోసం ఎన్ ఎం సికి దరఖాస్తు చేసి వుంటే ఈ రోజు వేలాది మంది విద్యార్థుల కల ,వారి తల్లిదం డ్రుల ఆశయం నెరవే రేది. ఇలాంటి వేలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్ ను అంధకారం లోకి నెట్టి ఈ కూటమి ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగా టం ఆడుతోంది అని గాజుల చరణ్ సాయి తండ్రి జయ ఎంపీ అవినాష్ రెడ్డి ఎదుట బాధ పడ్డారు.





# శ్రీరాం సుబ్బారావుకు సన్మానం

## అవార్డు గ్రహీత శ్రీరాం సుబ్బారావు ను సన్మా నించిన ఎమ్మెల్యేశ్రీరాం రాజగోపాల్ , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

బంగారు ఆభరణాల వ్యాపారంలో విశేష సేవలు అందిస్తున్నందుకు గాను ఏపీ జెమ్ అండ్ జ్యూవెలరీ ఫెయిర్, ఏపీ బులియన్ మర్చంట్ అసోసియేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డు అందుకున్న జగ్గయ్యపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావును శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కౌన్సిల్ సభ్యులు ప్రముఖులు ఆత్మీయ సత్కారం చేశారు.జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు గత 75 సంవత్సరాలుగా బంగారపు ఆభరణాల వ్యాపారంలో విశేష సేవలు అందిస్తూ కొనసాగుతున్నందుకు ఏపీ జెమ్ అండ్ జ్యూవెలరీ ఫెయిర్, ఏపీ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ సంయుక్తంగా "ఉత్తమ అవార్డు"ను గత శుక్రవారం అందుకున్నారు.ఈ సందర్భంగా, జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు కలిసి ఏర్పాటు చేసిన సన్మాన సభలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. అనంతరం, అవార్డు గ్రహీత శ్రీరాం సుబ్బారావు ను ఎమ్మెల్యే ఎమ్మెల్యే రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు,జగ్గయ్యపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, మరియు కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, వేధులపురి సైదా, దువ్వల రామకృష్ణ, ప్రముఖులు షేక్ షరీఫ్, పెంటేల నరేష్, ఏలూరి క్రాంతి వీర్, కట్టా నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ భూమి అక్రమిస్తే చర్యలు అంటూ అధికారుల హెచ్చరిక ఫ్లెక్సీలు

## గతంలో ఆక్రమణలు చేస్తుంటే ఏం చేస్తున్నారంటూ విజయ గణపతి ఆలయ భక్త బృందం ఆగ్రహం



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

పట్టణంలోని కోదాడ రోడ్డులో జిల్లా పరిషత్ కు సంబంధించిన స్థలంలో కొందరు వాటర్ ప్లాంట్ లు బడ్డీ కో ట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల ఆ ప్రాంత భక్త బృందం వారు విజయ గణపతి దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. దీంతో స్పందించిన అధికారులు ఈ ప్రాంతం జిల్లా పరిషత్కు సంబంధించిందని దీనిని ఎవరు ఆక్రమించరాదంటూ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ చర్య పై విజయ గణపతి దేవాలయ భక్త బృందం ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గతంలో ఆక్రమణలు చేస్తుంటే అధికారులు ఎందుకు ప్రశ్నించలేదంటూ నిలదీశారు.జగ్గయ్యపేట పట్టణం కోదాడ రోడ్డు,పుట్ట బజార్ వద్ద సర్వే నెంబర్ 164/2 లో 70 సెంట్ల జిల్లా పరిషత్ భూమిలో గల ప్రైవేటు వాటర్ ప్లాంట్,బడీ కొట్టు,నిర్మాణం మరియు స్వయంభూ విజయ గణపతి స్థలాలలో ఉన్న అక్రమ నిర్మాణాలకు "ఈ స్థలం కృష్ణా జిల్లా పరిషత్ యాజమాన్యమునకు చెందిన ఆస్థి.దీనిని ఎవ్వరు అతికించరాదు.అందుకు విరుద్ధంగా ప్రవర్తించిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోబడును."అని హెచ్చరికలతో కూడిన ఫ్లెక్సీలు అధికారులు అంటించడం జరిగింది.దీనితో స్వయంభూ శ్రీ విజయ గణపతి ఆలయ భక్త బృందం వచ్చిన అధికారులను శ్రీ విజయ గణపతి ఆలయం అభివృద్ధి భక్తులు అభివృద్ధి చేస్తుంటే ఇదేమి పని అని నిలదీసారు.ఇదే స్థలంలో వాటర్ వ్యాపారం,బడి కొట్టు, నిర్మాణాలు అధికారులకు కనబడలేదా అని వారు ప్రశ్నలు లేవనెత్తారు.స్వయంభూగా వెలసిన శ్రీ విజయ గణపతి ఆలయ ప్రాంగణ స్థలాన్ని భక్తుల అభివృద్ధి చేస్తుంటే అడ్డుకుంటూన్నారని మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ అభివృద్ధికి అధికారులు సహకరించాలని పి.జి.ఆర్.యస్ నిర్వహిస్తున్న మండల తహశీల్దార్ మనోహర్ ను ఆయనకార్యాలయంలో గల అధికారులను కలసి స్థానిక భక్తులు విన్నవించుకున్నారు. ఈ మేరకు తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు కనపర్తి రాజేష్,దంతిరెడ్డి ప్రసాద్ రెడ్డి,కనపర్తి సత్యనారాయణ ప్రసాద్,గద్దె తులసీ ప్రసాద్,దంతిరెడ్డి కిరణ్మై, మాలెంపాటి సురేష్, నూతలపాటి నాగమణి, గుడిబండ కల్పన,హిందూ పరిరక్షణ నాయకులు వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.





# రైతన్న కోసం ఇంటింటికి ప్రభుత్వం



## –'రైతు రాజ్యం' దిశగా కీలక అడుగు! రైతుల కోసం ప్రత్యేక సర్వే –సమస్యలు, అవసరాలపై నేరుగా దృష్టి

ప్రజాభూమి తొండూరు:

మండలవ్యాప్తంగా నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3 వరకూ జరుగనున్న 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్పెషల్ ఆఫీసర్ జి. సతీష్ సూచించారు. బూచుపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆయన, సర్వేలో పాల్గొంటున్న సిబ్బందికి పలు మార్గదర్శకాలు అందించారు.ఈ కార్యక్రమం ద్వారా సిబ్బంది రైతులను ఇంటింటికీ కలుసుకుని, వారి సమస్యలు, అవసరాలు, సూచనలను రికార్డు చేయాలి. రైతు సేవా కేంద్రం లేదా సచివాలయ సిబ్బంది ఈ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆయన స్పష్టంచేశారు.'రైతు రాజ్యం' కోసం ఐదు కీలక విధానాలుప్రభుత్వం రాబోయే ఐదు సంవత్సరాల్లో రైతులను నిజమైన రాజులుగా నిలబెట్టేందుకు ఐదు ప్రధాన రంగాల్లో చర్యలు తీసుకుంటోంది:,*నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్ సాంకేతికత,ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వ మద్దతు వ్యవస్థల బలోపేతంరైతుల సమస్యలన్ని రికార్డు రూపంలో భద్రపరచాలని మండల వ్యవసాయ అధికారి కే. రాజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో రమాదేవి, హార్టికల్చర్ మరియు ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి వేడుకలు

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని గరండాల్ బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి విగ్రహాన్ని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల వైకాపా ఇన్చార్జ్ వైయస్ మదన్ మోహన్ రెడ్డి ,చవ్వా దుష్యంత్ రెడ్డిలు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి విగ్రహాన్ని వారు ఆవిష్కరించా రు. అనంతరం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉయ్యాల వాడ నరసింహారెడ్డి ఆంగ్లేయులపై తొలి తిరుగుబాటు జండా ఎగరవేసిన గొప్ప మహో న్నతుడన్నారు. బ్రిటిష్ వ్యతిరేక పోరాటానికి నాంది పలికారన్నారు. స్వతంత్ర సమరయోధుడు మన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ఆయనఅన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తక్కువ కాలమే పోరాటం చేసిన ఎంతో మంది స్ఫూర్తిగా తీసుకొని స్వాతంత్ర ఉద్యమంలో పోరా టం చేశారని ఆయన అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆ రోజుల్లో ఎవరూ సాహసించలేని చూపించలేని ధైర్యాన్ని ప్రదర్శించి భారతీయ స్వాతంత్ర పోరాటంలో ఒక మూర్తీభవించిన సమరయోధుడిగా స్థిరస్థాయిగా నిలిచారని ఆయన అన్నారు. అనంతరం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 12వ తరం వారసులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నేను పులివెందులకు వచ్చి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం గా ఉందన్నారు.ఎవరైనా ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేస్తే నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి శక్తివంతమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదురించి పోరాడిన సమర శంఖం పూరించి తెలుగువారి పౌరుషాన్ని రుచి చూపించిన రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ఆయన అన్నారు. అలాంటి రేనాటి వంశంలో పుట్టడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలోఆర్ సి డి ఎస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంచర్ల సర్వోత్తమ్ రెడ్డి, చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లెకిషోర్ , వేల్పుల రామలింగారెడ్డి, సాంబశివరెడ్డి,బయప రెడ్డి, మాజీ చైర్మన్, రసూల్, దేరంగులచంద్రమౌళి, కులాయప్ప, సంపత్, హనుమంతు నాయుడు, శ్రీరాములు, తదితర వైకాపా నాయకులు, కార్యక ర్తలు, రెడ్డి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
ఏలూరు, పశ్చిమ గోదావరి 4
మంగళవారం 25, నవంబర్ 2025

## ఆదర్శప్రాయాలు ఆంధ్ర బ్యాంక్ (యూనియన్ బ్యాంక్) వ్యవస్థాపకులు పట్టాభి సీతారామయ్య



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

ఆంధ్ర బ్యాంక్( యూనియన్ బ్యాంక్) ను స్థాపించి గుండుగొలను కు ప ఏలూరు జిల్లా తో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చిన ఆంధ్ర బ్యాంక్( యూనియన్ బ్యాంక్) వ్యవస్థాపకులు పట్టాభి సీతారామయ్య స్ఫూర్తి ప్రదాత అని పట్టాభి అభ్యుదయ సంఘం కార్యదర్శి ప్రముఖ న్యాయవాది కోటేశ్వరరావు అన్నారు. జనసేన నేత మామిళ్ళపల్లి కాళీ బాబు ఆధ్వర్యంలో సోమవారం గుండుగొలను లో పట్టాభి సీతారామయ్య జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలు ప్రణాళికను కొనియాడారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ సూర్యనారాయణ రావు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఏ నాగరాజు, జనసేన అధ్యక్షులు సింహాద్రి సాయి, టిడిపిఉపాధ్యక్షులు సూరిబాబు, రాము, వాసు, హేమ, సుబ్బారావు, నరసింహారావు గ్రామస్తులు ఉన్నారు.

## గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో ప్రెషర్స్ డే సెలబ్రేషన్స్




ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

మండలంలోని స్థానిక వ్యాయామ కళాశాలలో 2025౹-26 సంవత్సరం గాను సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియల్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డాక్టర్ జి గిరి బాబు ప్రిన్సిపల్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఏలూరు మరియు ఐడి కాలేజ్ ఏలూరు జిల్లా వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు, మరియు ఎల్ వెంకటేశ్వరరావు లైన్స్ క్లబ్ ఆఫ్ హేలాపురి ఏలూరు వారు ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులు ,జూనియర్స్ కు కళాశాలలో ఏ విధమైన ఫెసిలిటీస్ ఉన్నాయి కళాశాలలో ఏ విధమైన సబ్జెక్టులు ఉన్నవి ఈ కళాశాలలో చదివితే ఏ విధమైన అవకాశాలు ఉన్నవి మరియు ఏ విధమైన సందేహాలు ఉన్న సీనియర్ విద్యార్థుల అనుభవాన్ని స్వీకరించి ఏ విధమైన పొరపచ్చులు లేకుండా అందరం కలిసి మెలిసి కళాశాలలో క్రమశిక్షణ తోటి విద్యను అభ్యసించి మంచి ఉన్నత స్థానానికి ఎదగాలని జూనియర్ విద్యార్థులకు సూచించడం జరిగినది. ఈ మీటింగ్ అనంతరము కల్చరల్ ప్రోగ్రామ్స్ మరియు క్యాంపెర్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు బహుమతులు ప్రధానం చేయుట మరియు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించుట మొదలైన కార్యక్రమాలు తో జూనియర్ విద్యార్థులకు గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై పోలిరెడ్డి ,లెక్చరర్ ఈశ్వర్ కుమార్, సూపర్డెంట్ పతాంజలి మరియు జై శ్రీ పాల్గొన్నారు.

## ఏపీ గ్రామీణ బ్యాంక్ వినియోగ పరిధి పెంపు




ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

ఏపీ గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులు ఇకపై వినియోగ పరిధిని 50 వేల రూపాయలు చేసుకోవచ్చని దెందులూరు ఏపీ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నాగార్జున అన్నారు. సోమవారం బ్యాంకు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా పాతికవేల రూపాయలు మాత్రమే పరిధి ఉందన్నారు. వినియోగదారుల రోజువారి వ్యాపార లావాదేవీలు మెరుగైన సకాల సౌకర్యం దృష్టిలో ఉంచుకొని గ్రామీణ బ్యాంకు యాజమాన్యం ఉన్నతాధికారులు పాతికవేల నుంచి 50 వేల రూపాయలు పెంచడం జరిగిందని వినియోగదారులు గమనించి ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## కె కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "యాంటీబయాటిక్స్ వాడకం" పై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట



స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అధ్యక్షతన ఎన్.ఎస్.ఎస్ విభాగం మరియు స్థానిక తడికలపూడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వారి సంయుక్త ఆధ్వర్యంలో "యాంటీబయాటిక్స్ వాడకం" పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ప్రసంగిస్తూ యాంటిబయాటిక్స్ వాడేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకో వాలని పేర్కొన్నారు. అనంతరం తడికలపూడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బీ బి జాన్ అధిక యాంటీబయాటిక్స్ తో కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, డాక్టర్ బీ బి జాన్, కళాశాల అధ్యాపకులు, స్థానిక వైద్య సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన

## బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాంచనమాల

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



మండలంలోని కొల్లాయిగూడెంలో నిర్మిస్తున్న గ్రామ దేవత ఆలయానికి జిల్లా బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు వంకా కాంచనమాల నగదు విరాళాన్ని అందించారు. ఈనెల 23 వ తేదీ, ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని కొల్లాయగూడెం లో ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు శ్రమదానంతో తామంతా కలిసి నిర్మించుకుంటున్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ ఆలయం గురించి జిల్లా బిజెపి ఎస్టి మోర్చా అధ్యక్షురాలు వంక కాంచనమాల దృష్టికి తీసుకువెళ్లారు. మహిళలందరూ రోజు కూలి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న వారు కావడం,అందరూ కలసి శ్రమదానంతో గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి ఆలయ నిర్మాణం చేపట్టడంతో కాంచనమాల సోమవారం బిజెపి నేతలతో కలిసి గ్రామానికి వెళ్లి ఆలయ నిర్మాణం కోసం మహిళలకు రూ. 10000/- అందించారు. ఈ సందర్భంగా కాంచనమాల మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అనేక ఆలయాలు దూప, దీప, నైవేద్యాలు లేక శిథిలావస్థకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను అభివృద్ధి చేయడానికి నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. ప్రభుత్వం గిరిజన ప్రాంత హిందూ దేవాలయాల పోషణ, నూతన ఆలయాల నిర్మాణానికి కృషిచేయాలని కోరారు. తద్వారా ఏజెన్సీ ప్రాంతాలలో శాంతి సామరస్యతలు నెలకొల్పడానికి ఉపయోగ పడుతుంది అని తెలిపారు. హిందూ సనాతన ధర్మాన్ని పరిరక్షించడానికి ప్రధాని నరేంద్ర మోదీ ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా సనాతన ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజక వర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ ,జిల్లా కార్యవర్గ సభ్యురాలు పులపర్తి స్వరాజ్య లక్ష్మి, ఓబీసీ మోర్చా సభ్యుడు పిల్లి అరవాలరాజు,ఎస్సీ మోర్చా సభ్యులు జాలపర్తి నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన

## బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాంచనమాల

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



మండలంలోని కొల్లాయిగూడెంలో నిర్మిస్తున్న గ్రామ దేవత ఆలయానికి జిల్లా బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు వంకా కాంచనమాల నగదు విరాళాన్ని అందించారు. ఈనెల 23 వ తేదీ, ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని కొల్లాయ గూడెంలో ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు శ్రమదానంతో తామంతా కలిసి నిర్మించుకుంటున్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ ఆలయం గురించి జిల్లా బిజెపి ఎస్టి మోర్చా అధ్యక్షురాలు వంక కాంచనమాల దృష్టికి తీసుకువెళ్లారు. మహిళలందరూ రోజు కూలి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న వారు కావడం,అందరూ కలసి శ్రమదానంతో గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి ఆలయ నిర్మాణం చేపట్టడంతో కాంచనమాల సోమవారం బిజెపి నేతలతో కలిసి గ్రామానికి వెళ్లి ఆలయ నిర్మాణం కోసం మహిళలకు రూ. 10000/- అందించారు. ఈ సందర్భంగా కాంచనమాల మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అనేక ఆలయాలు దూప, దీప, నైవేద్యాలు లేక శిథిలావస్థకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను అభివృద్ధి చేయడానికి నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. ప్రభుత్వం గిరిజన ప్రాంత హిందూ దేవాలయాల పోషణ, నూతన ఆలయాల నిర్మాణానికి కృషిచేయాలని కోరారు. తద్వారా ఏజెన్సీ ప్రాంతాలలో శాంతి సామరస్యతలు నెలకొల్పడానికి ఉపయోగ పడుతుంది అని తెలిపారు. హిందూ సనాతన ధర్మాన్ని పరిరక్షించడానికి ప్రధాని నరేంద్ర మోదీ ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా సనాతన ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజక వర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ ,జిల్లా కార్యవర్గ సభ్యురాలు పులపర్తి స్వరాజ్య లక్ష్మి,ఓబీసీ మోర్చా సభ్యుడు పిల్లి అరవాలరాజు,ఎస్సీ మోర్చా సభ్యులు జాలపర్తి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి




ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలని, స్థానిక ఎస్టీ బాలుర వసతి గృహానికి నూతన భవనాన్ని నిర్మించాలని ప్రగతి ప్రగతిశీల విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహసిల్దార్ పాయం రమేష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ. భూషణం మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం వలన ప్రభుత్వ వైద్య విద్యకు పేద విద్యార్థులు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. తక్షణమే జీవో నెంబర్ 107 108 లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మొత్తం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు బన్నే వినోద్ మాట్లాడుతూ బుట్టాయగూడెం గిరిజన బాలురవాసతి గృహ భవనం శిథిలమైపోయిందని, ఇప్పటికైనా స్పందించి నూతన భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకి తరుణ్, చోడే మురళి, దాసరి ఆదిత్య, కోర్స దానియల్, సోదే హరీష్, మాడే మనోజ్, ఇరప అభిలాష్, కుంజ తేజ, సరియం సంజీవ్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతున్న-మీకోసం నవంబర్ 24 నుంచి 30 వరకు వారోత్సవాలు


ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట



రైతన్న మీకోసం కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ భాషా కామవరపుకోట మండలం రావికంపాడు గ్రామంలో రైతన్న మీకోసం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు రైతన్న మీకోసం కార్యక్రమం గురించి వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు కామవరపుకోట మండలం వ్యాప్తంగా రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలం వ్యాప్తంగా నవంబర్ 24 నుండి 29, 2025 వరకు " రైతున్న- మీకోసం " ముఖ్యమంత్రి దిశానిర్దేశాల ప్రకారం రైతుల జీవనోపాధి, ఆర్థిక స్థితి, నైపుణ్యాభివృద్ధికి శాశ్వత మార్పు తీసుకురావడం లక్ష్యంగా ఈ వారోత్సవాలు ఇంటింటి ప్రచారం కార్యక్రమం,. ఇంటింటికీ వెళ్లి రైతులను కలుసుకునే విధంగా 7 రోజుల పాటు హౌస్-టు-హౌస్ ప్రచార కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సూచించిన ఐదు సూత్రాలు పై ఈ ప్రచారం చివరి మైలు వరకు చేర వలసి ఉంది, అందులో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం, వ్యవసాయ పద్ధతుల్లో సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే విషయాన్ని స్పష్టంగా రైతులకి అవగాహనా కల్పించడం ఇందులో భాగమని అన్నారు .నవంబర్ 30 నుండి డిసెంబర్ 2 వరకు సందర్శనల ద్వారా సేకరించిన డేటాను సమీకరించి వాటిపై పూర్తి విశ్లేషణ చేయడం. డిసెంబర్ 3న 2026-27 సంవత్సరానికి చెందిన కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయడానికి ప్రతి రైతు సేవా కేంద్రం లో కార్యశాల నిర్వహించడం జరుగును.గ్రామ స్థాయిలో రైతు సేవా కేంద్రం ద్వారా నిర్వహించే ఈ ప్రచారంలో ఆర్ ఎస్ కే సహాయకులు, పశుసంవర్ధక /మత్స్య సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎనర్జీ అసిస్టెంట్లు, ప్రగతిశీల రైతులు,. ప్రాథమిక వ్యవసాయ కమిటీలు, నీటి వినియోగదారులు సంఘాలు ప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలి.ప్రతి 3 కుటుంబాలను ఒక క్లస్టర్గా విభజించి, ఒక బృందం రోజుకు 30 క్లస్టర్లు (90 ఇళ్లు) సందర్శిస్తుంది అని చెప్పారు . ఈ సందర్శనలో రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం లేఖ, ఆధునిక వ్యవసాయ లక్ష్యాలపై కరపత్రం అంద జేయనున్నారు. ఆపైమ్స్ యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తారు. ఇంటింటి ప్రచారం లో రైతుల నుంచి సేకరించిన సూచనలు, ఫిర్యాదులను నవంబర్ 30 న, డిసెంబర్ 2 న పూర్తిగా విశ్లేషించి, డిసెంబర్ 3 న ఆర్ ఎస్ కే అనగా రైతు సేవా కేంద్రము స్థాయి వర్క్షాప్లో అందరూ కలిసి 2026-27 కార్యాచర ణ సాగు ప్రణాళికను ఖరారు చేయాలని వారు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి ముత్యాల రావు మరియు గ్రామ వ్యవసాయ నాయకులు, పశు వర్ధక శాఖ సహాయకులు, ప్రకృతి సేద్య సిబ్బంది, రెవిన్యూ అధికారులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గిరిజన బాలుర వసతి గృహాన్ని బుట్టాయిగూడెం లోనే ఏర్పాటు చేయాలి

-భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

స్థానిక గిరిజన బాలుర వసతి గృహాన్ని విద్యాలయాలకు దూరంగా మార్చడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడతారని, బుట్టాయగూడెంలోనే అద్దె భవనంలోనైనా వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ ) కోరింది. వసతి గృహాన్ని దూర ప్రాంతానికి మార్చడంపై నిరసన వ్యక్తం చేస్తూ విద్యార్థులు సోమవారం ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి కె. రాములు నాయక్ ను, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ను కలిసి, హాస్టల్ను దూర ప్రాంతానికి మార్చడంపై అభ్యంతరం తెలిపారు. ఈ సమస్యపై విద్యార్థులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె. లెనిన్ మాట్లాడుతూ బుట్టాయగూడెంలో ఉన్న ఎస్టీ బాయ్స్ హాస్టల్ శిథిలావస్థలో ఉందని, అధికారులు చేతులు జరుపుకోవడానికి బుట్టాయిగూడెం నుండి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న బొత్తప్పగూడెం పాత ప్రైమరీ పాఠశాల భవనాలలో హాస్టల్ నిర్వహించి, చేతులు దులుపుకోవడానికి చూస్తున్నారు, తప్ప విద్యార్థులు పడే ఇబ్బందులు చూడటం లేదన్నారు.హాస్టల్ దూరంగా ఉండటంతో విద్యార్థులు సమయానికి విద్యాలయాలకు చేరుకోవడానికి పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే పరిష్కరించాలని లేకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేంద్ర, రాహుల్, మణికంఠ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వేగవరంలో పర్యటించిన చింతలపూడి ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది నర కాలంలో అభివృద్ధి సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందించారని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు జంగారెడ్డి గూడెం మండలం వేగవరం గ్రామంలో చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ పర్యటించి ఇంటింటికీ తిరుగుతూ రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ పథకాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు ప్రజల సమస్యలు తెలుసుకున్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలకు నిద్రపట్టక ఏదో రకంగా బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు మన కూటమి ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిరోజు రాష్ట్ర అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇర్రిపాకలో రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

## వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకే రైతులకు ఈ కార్యక్రమం ఎమ్మెల్యే నెహ్రూ

ప్రజాభూమి ప్రతినిధిజగ్గంపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి, సాగును లాభసాటిగా మార్చడమే ఏకైక లక్ష్యంగా 'రైతన్నా మీ కోసం' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించి వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ర్యాలీగా అన్నదాతల ఇళ్లకు వెళ్లి రైతుల సమస్యలు తెలుసుకుని లాభసాటి వ్యవసాయానికి పలు సూచనలు అందించారు. జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ




కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఈ నెల 24వ తేదీ నుండి 29 వరకు వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు నేరుగా అన్నదాతల ఇళ్లకు వెళ్లివారితో మమేకమవుతాము. వ్యవసాయంలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను, ముఖ్యంగా అధిక పెట్టుబడి, సరైన మార్కెటింగ్ లేమి వంటి సవాళ్లను అర్థం చేసుకోవడం, ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించడం, పామాయిలు తోటలో అంతర పంటలు సిఫార్స్ మరియు తగిన పరిష్కారాలను సూచించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. రైతుల వద్దకే వెళ్లి వారికి అవగాహన కల్పించడం ద్వారా, ప్రభుత్వ పథకాలు, ఆధునిక సాగు పద్ధతులు మరింత సమర్థవంతంగా క్షేత్ర స్థాయిలో అమలు అయ్యేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది అని దీనిద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయటమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలోజగ్గంపేట వ్యవసాయ అధికారి నరసింహం.. ఉద్యాన శాఖ అధికారిణి శ్రీవల్లి,వ్యవసాయ సహాయకులు శ్యామ్ , సందీప్ వ్యవసాయ ఉద్యాన శాఖల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుటమి నాయకులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం

–జిల్లా ఎస్.పి రాహుల్ మీనా



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి రాహుల్ మీనా, జిల్లా అడిషనల్ ఎస్.పి ఏ.వి.ఆర్. పి.బి ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్.పి దృష్టికి తీసుకువచ్చారు. ఎస్.పి రాహుల్ మీనా ప్రతి అర్జీదారునితో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను సానుకూలంగా, క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో 27ఫిర్యాదులువచ్చాయి.ప్రధానంగా భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు మరియు సివిల్ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు సిఫార్సు చేశారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, పెండింగ్ లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించేలా, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిష్కరిస్తామని ఎస్.పి బాధితులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్.పి. రాహుల్ మీనా , అడిషనల్ ఎస్.పి ఏ.వి. ఆర్. పి. బి. ప్రసాద్ తో పాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పురోహితునికి మంత్రి సుభాష్ రూ.10 వేలు సాయం



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

ఒక నిరు పేద పురోహితునికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు. రామచంద్రపురానికి చెందిన నందిగామ సూర్యనారాయణమూర్తి స్థానిక శివాలయంలో పూజారిగా పనిచేస్తున్నారు. ఆ శివాలయానికి దర్శనం నిమిత్తం వెళ్లిన మంత్రి సుభాష్ కుఅ నిరుపేద పురోహితులు సూర్యనారాయణమూర్తి ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని తక్షణ సహాయంగా రూ.10 వేలు చెక్కును అందించారు. మంత్రి సుభాష్ ఔదార్యానికి పురోహితులు కృతజ్ఞతలు తెలిపి, ఆశీర్వదించారు.

# తొలి ప్రాధాన్యత ప్రజా సమస్యలు పరిష్కారానికే

- ప్రజలకు అందుబాటులో ఉంటా – సమస్యలు పరిష్కరిస్తా.
- రామచంద్రపురంలో ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి సుభాష్

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్ లో పలు గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని మంత్రి సుభాష్‌కు అర్జీలు సమర్పించారు. స్వీకరించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ



సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలోని సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తు న్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తాను అందుబాటులో లేని సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తన దృష్టికి తీసుకు వచ్చేందుకు సిద్ధంగా ఉండాలని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు రూ.10 లక్షల ప్రమాద బీమా

## కుటుంబ సభ్యులకు బాండ్లు అందజేసిన మంత్రి సుభాష్.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

కష్టపడి పని చేసిన పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురంలో ఇటీవల అకాల మరణం చెందిన ఇద్దరు కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుంచి మంజూరైన రూ.10 లక్షల రూపాయల బాండ్లను మంత్రి సుభాష్ చేతులమీదుగా సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రామచంద్రపురంలో ఇటీవల అకాల మరణం చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నక్కా వెంకటేష్, ఉజూరి శంకర్రావులు తెలుగుదేశం పార్టీ కోసం పనిచేస్తూ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సభ్యత్వం ఉన్న కార్యకర్తలు మరణిస్తే వారి కుటుంబానికి అండగా ఉండేందుకు ప్రమాద బీమా క్రింద రూ. 5 లక్షలు అందేలా తెలుగుదేశం పార్టీ ఇన్సూరెన్స్ అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. మంత్రి నారా లోకేష్ తీసుకున్న చొరవతో చనిపోయిన కార్యకర్తల కుటుంబాల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ఈ ప్రమాద భీమా దోహదపడుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. దేశంలో ఏ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారా



లోకేష్ కృషి చేశారని అన్నారు. రెండు కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ప్రమాద బీమా అందించి, ధైర్యం చెప్పారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద కొడుకులా అండగా ఉండి ఆదు ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, కంచుమర్తి బాబురావు గడి గోవిందు,తాళబత్తుల మురళీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత అన్నా క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం



ప్రజాభూమి ప్రతినిధి–జగ్గంపేట

జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆశీస్సులతో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ సోమవారం ఆర్థిక సహాయం అందించిన దాతగోకవరం గ్రామదేవత గుబ్బలమ్మ అమ్మవారి దేవస్థానం వైస్ చైర్మన్ గండ్రెడ్డి సన్యాసిరావు లక్ష్మీ దంపతుల కుమార్తె వసంత పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాంటీన్ నిర్వహించారు. సన్యాసిరావు కుమారులు గండ్రెడ్డి సాయిరాం, గండ్రెడ్డివీర మణికంఠ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత అన్నా క్యాంటీన్‌కు ముఖ్య అతిథిగాజగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై అన్న క్యాంటీ న్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. అనంతరం దాత వసంత పుట్టినరోజు సందర్భంగా ఆమెకు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకే టిడిపి ఆవిర్భవించిందని 44 సంవత్సరాలుగా ప్రజలకు అన్ని విధాల అండగా ఉందని జగ్గంపేటలో దాతల సహకారంతో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని తొందరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోగండ్రెడ్డిసాయిరాం,గండ్రెడ్డి వీర మణికంఠ,ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, దేవరపల్లి మూర్తి, జీను పెద్ద రాంబాబు, మండపాక అప్పన్న దొర, మారిశెట్టి రాధా, దేగల సత్తిబాబు, బద్ది సురేష్, సాంబత్తుల చంద్రశేఖర్, మారిశెట్టి గంగ, ఎండి కాజా, దుర్గపు ప్రకాష్, వాకా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డైట్ లెక్చర్ ఆకస్మిక సందర్శన

### చిన్నారులను అభినందించిన డైట్ లెక్చర్ ఎల్. చూడామణి



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి ప్రధాన ప్రాథమిక ఫౌండేషన్ పాఠశాలను సోమవారం ఆత్రేయపురం మండల పాఠశాలల పరిశీలకురాలు డైట్ లెక్చర్ ఎల్ చూడామణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల గుణాత్మక విద్యకు ప్రత్యేకంగా రూపొందించిన జి ఎఫ్ ఎల్ ఎన్ పరీక్ష విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఒకటి రెండు తరగతులు విద్యార్థులు కిచెన్ గార్డెన్ లో పెంచుతున్న వంకాయి గోరుచిక్కుడు బీరకాయి బెండకాయ టమాట అరటి వంటి మొక్కలను పరిశీలించి చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రకృతితో అనుసంధానం చేస్తూ విలువలతో కూడిన విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు శ్యామ్ కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైట్ విద్యార్థి నరుకుల జ్ఞానశ్రీ నీలవేణి పాల్గొని విద్యార్థులకు ఆన్లైన్లో పరీక్షలు నిర్వహించారు.

# హాసన్‌బాధలో రైతు సేవలో మీకోసం..

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

అన్నదాత సుఖీభవ పి.ఎం. కిసాన్ పథకంలో భాగంగా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో రైతన్న సేవలో మీకోసం మన మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సాగుభూమి కలిగి ఉన్న భూయజమాని రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ 14 వేలు,పి.ఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ 6 వేలు వెరసి సంవత్సరానికి రూ.20 వేలు చొప్పున రైతుల ఖాతాలో ఆర్థిక సహాయం జమ చేసిన నేపథ్యంలో సర్పంచ్ నాగిరెడ్డి



సతీష్ రావు, ఎం.పి.టి.సి.యర్రం దేవి,చింతపల్లి వీరభద్రరావు,పి.ఏ.సి.ఎస్. త్రిసభ్య కమిటీ సభ్యులు చోడిశెట్టి వీరభద్రరావు, పాందురంగా రావు తదితర కూటమి నాయకులు ఇంటింటా తిరిగి రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, వి.ఆర్.ఓ. నరహరశెట్టి సత్తిబాబు, నీటిపారుదల సంఘ సభ్యులు బొల్లం సత్తిరాజు,గ్రామ వ్యవసాయ సహాయకారిణి గీతాశ్రీ, రెవిన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా ఉంటాం

## చాగల్లు – కొవ్వూరు మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ చేసిన మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్

ప్రజాభూమి ప్రతినిధి–కొవ్వూరు

అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.సోమవారం తూర్పుగోదావరి జిల్లా చాగల్లు, దొమ్మేరు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల పంట పరిస్థితులు, ధాన్యం తూకం పరికరాలు, గోనె సంచుల లభ్యత, కొనుగోలు విధానాలను పరిశీలించారు. రైతుల పొలాల వద్దకే వెళ్లి ధాన్యం నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు.అనంతరం రైతులతో, అధికారుల, పి పి సి సిబ్బంది తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ జరిగిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన



వెంటనే ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యాలని, ఏ రోజుకు ఆరోజు మధ్యాహ్నం ఒంటి గంటలోగా ధాన్యం కొనుగోలు వివరాలు నమోదు చెయ్య గలిగితే సాయంత్రం 4 గంటలకు రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రైతుల కోసం మాత్రమే పని చెయ్యాలని పేర్కొన్నారు.రైతులకు ఉచిత టార్పాలిన్లు రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నామని మంత్రులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం 17 దాటితే కొనుగోలులో ఇబ్బందులు రావచ్చుని, అయితే రైతులకు ఇబ్బంది కలగకుండా రైస్ మిల్లర్లను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.కొత్తగా ఏర్పడిన అల్పపీడనం నేపథ్యంలో ముందస్తుగా భారీ స్థాయిలో కూలీలను సమీకరించామని, ధాన్యం సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అండగా ఉంటామని మంత్రులు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఆర్డీవో రాణి సుస్మిత, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, డీఎస్వో వి. పార్వతి, డీఎం బి. గణేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో పది మంది టీచర్లు




ప్రజాభూమి ప్రతినిధి–యు.కొత్తపల్లి

కోనపాపపేట ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం పది మంది ఉపాధ్యాయులను నియమించిందని పాఠశాల యాజమాన్యకమిటీ చైర్మన్ మైలపల్లి రాజు సోమవారం విలేకరుల సమావేశంలో తమ ఆనందాన్ని పంచుకున్నారు . ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమిస్తూ ఈ సంవత్సరం ఆదర్శపాఠశాలలను ప్రారంభించింది. కోనపాపపేట ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో 236 మంది విద్యార్దులతో నియోజకవర్గంలోనే అత్యధిక నమోదు కలిగిన పాఠశాలగా గుర్తింపు పొందినది.పాఠశాలకు పి యస్ హెచ్ యం పోస్టును మంజూరు చేసి ఆంగ్ల ఉపాధ్యాయుడు సిద్దాంతపు బెన్ జాన్సన్ ను నియమించింది.పది సెక్షన్లు లలో తరగతులు జరుగుతున్నవని పది మంది ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరగుతున్నారని సంతోషం వ్యక్తం చేసారు.గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వానికి విద్యాశాఖా మంత్రివర్యులు నారా లోకేష్,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి కృత్జతలు తెలియజేసారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు



మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం.ల వరకు 33/11 కే వీ కాజులూరు సబ్ స్టేషన్ లో గల 11 కే వీ ఫీడర్స్ పరిధి లో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు నిలిపివేయడం జరుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ ఉదయభాను పేర్కొన్నారు. ఈ మేరకు విషయం సోమవారం ఒక ప్రకటనలో ద్వారా తెలియజేశారు. కాజు లూరు, ఐతపూడి ,తిప్పరాజుపాలెం గ్రామములో తోపాటు కాజులూరు ఇండస్ట్రియల్ పరిధిలో గల ఆక్వా సర్వీస్ లకు కొత్త లైన్ వేయుటకు సప్లై నిలిపివేయిదురని కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 25 నవంబర్ 2025


## పర్యాటకులకు, విద్యార్థులకు అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు (గుత్తి):




ప్రపంచ వారసత్వ వారోత్సవాలను పురస్కరించుకొని గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి పట్టణం లో గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం పర్యాటకులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈనెల19 వతేదీ నుండి 25వ తేదీ వరకు జరుగుతున్న ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో 6 వ రోజు అనగా 24 వ తేది న గుత్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లోను, గుత్తి కోట వద్దా విద్యార్థులకు, పర్యాటకులకు వారసత్వ సంపద గురించి అవగాహన కల్పించారు. గుత్తి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుంకన్న అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు వారసత్వ సంపద గురించి వివరించడం.. అలాగే గుత్తి కోట దగ్గర కర్ణాటక బళ్లారి పర్యాటకులకు వారసత్వ సంపదపై వివరించారు.ఈ కార్యక్రమం లో గర్ల్స్ హైస్కూల్ సీనియర్ ఉపాధ్యాయిని రాజేశ్వరి, గుత్తి కోట వద్ద గుత్తి కోట సంరక్షణ సమితి గౌరవ సలహాదారులు బాబా సాహెబ్, సమితి సోషల్ మీడియా కన్వీనర్ శివ, విద్యార్థినులు, పర్యాటకులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా జోరుగా 'రైతన్న మీకోసం' కార్యక్రమాలు

ప్రజాభూమి, ముదిగుబ్బ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతన్న మీకోసం" కార్యక్రమం ముదిగుబ్బ మండల వ్యాప్తంగా 25 పంచాయతీల పరిధిలో సోమవారం జోరుగా కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సచివాలయాల పరిధిల్లో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులతో కలిసి నిర్వహిస్తున్నారు. ముదిగుబ్బ పాతవూరులో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'రైతన్న మీకోసం' కరపత్రాలను



వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన రైతు పంచసూత్రాలు ప్రతి రైతు ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శివకుమార్, ఆనంద, అమరనాథ్, లింగుట నారాయణస్వామి, మల్లెల నారాయణస్వామి, దుండేటి రఘునాథ నాయుడు, గోర్తి నంద, కొలసాని చంద్ర, గంగన్న తదితరులు పాల్గొన్నారు. ముదిగుబ్బ-4 సచివాలయంలో 'రైతన్న మీకోసం' పై ప్రత్యేక చర్చా సమావేశం నిర్వహించారు. రైతు పంచసూత్రాల ప్రయోజనాలు, నష్టపోకుండా పంటల యాజమాన్యం, పంటల ఎంపిక వంటి ముఖ్య అంశాలపై వ్యవసాయ సిబ్బంది రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సూరి, డిష్ రామంజి, అమర్, సునీల్, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మలకవేముల పంచాయతీ ఎనుములవారిపల్లిలో ఇంటింటా రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టారు. రైతుల ఇళ్లకు వెళ్లిన పశు వైద్య సిబ్బంది చెన్నకృష్ణ, అగ్రికల్చరల్ అసిస్టెంట్ పవన్, ఏపీఏఐఎంఎస్ రైతు యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ మార్గదర్శకాలు తెలుసుకొని పంటల లాభదాయకతను పెంచుకోవచ్చని సూచించారు.కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి మల్లికార్జున, మాజీ సర్పంచ్ వెంకటరమణ, ఆదినారాయణ, అబ్దుల్ రషీద్, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి కి ఘన స్వాగతం: జిల్లా కలెక్టర్



ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి


ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్బీఎస్ఎన్ఏఏ) డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి అనంతపురం పర్యటనకు విచ్చేశారు.



సోమవారం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్బీఎస్ఎన్ఏఏ) డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటిని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, పిటిసి వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవన్, తదితరులు ఉన్నారు.

## పుట్టపర్తిలో మంత్రి నారా లోకేష్ ను కలిసిన లేపాక్షి ఆలయ చైర్మన్

ప్రజాభూమి, లేపాక్షి :



పుట్టపర్తిలో సత్యసాయి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్ఞాపికను మంత్రికి అందజేశారు. లేపాక్షి ఆలయ సందర్శనకు రావాలని మంత్రిని చైర్మన్ ఆహ్వానించారు. అందుకు స్పందించిన మంత్రి ఆలయ సందర్శనకు వస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన దేవాలయాలు ఉండడం రాష్ట్రానికి ఉన్నత గౌరవాన్ని తెచ్చిపెడుతున్నాయన్నారు. మంత్రి చైర్మన్ తో మాట్లాడుతూ, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నంది ఉత్సవాలపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. భవిష్యత్తులో లేపాక్షిలో జరిగే ప్రతి కార్యక్రమంలోని పాల్గొంటానని చైర్మన్కు తెలిపారు. ఆలయానికి వచ్చే పర్యాటకులు, యాత్రికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆలయ చైర్మన్ కరణం రమానందన్‌కు సూచించారు.

## గుంతకల్లు నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

### - గుంతకల్లు నియోజకవర్గ రైతు విభాగం(వైసీపీ అనుబంధం) నేతల డిమాండ్

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి :



గుంతకల్లు నియోజకవర్గ పరిధిలోని గుత్తి,గుంతకల్లు, పామిడి మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని గుంతకల్లు నియోజకవర్గ రైతు విభాగం (వైసీపీ అనుబంధం) నేతలు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రాష్ట్రంలోని రైతాంగం పట్ల ఎక్కడలేని ప్రేమ ఒలకబోసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఈ మేరకు సోమవారం గుంతకల్లు పట్టణంలోని వైసిపి మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బాబురావు మాట్లాడుతూ ప్రస్తుతం అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల వల్ల రాష్ట్రంలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. టమోటా పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో దానిని సాగుచేసిన రైతులు ఆ పంటను పొలాల్లోనే వదిలేస్తున్నారని.. మరికొందరు నిరాశ నిస్పృహతో రోడ్లపై పారబోస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. అలాగే మొక్కజొన్న పంటకు కూటమి ప్రభుత్వం క్వింటాలు రూ.2500 గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిందన్నారు. అయితే బహిరంగ మార్కెట్లో క్వింటాలు రూ.1500 ధర కూడా పలకడం లేదన్నారు. అరటి వంటి ఇతర అనేక పంటలకు గిట్టుబాటు ధర లేక రైతాంగం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోందన్నారు. ఈ పరిస్థితిలో కూటమి ప్రభుత్వం రైతు నేస్తం పేరుతో గ్రామాల్లోకి వెళుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు ఏ ముఖం పెట్టుకొని గ్రామాల్లోకి వెళ్తారో అర్థం కావడం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వంటి సదుపాయం కల్పించారన్నారు. పంట నష్టపోతే పరిహారం అయినా దక్కుతుందనే భరోసా తమ ప్రభుత్వ హయాంలో రైతులకు ఉండేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులనే నేరుగా బ్యాంకులకు వెళ్లి ఇన్సూరెన్స్ కట్టుకొని పుర మాయిస్తోందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో దాదాపు 20 లక్షల మంది దాకా రైతులు ఇన్సూరెన్స్ కట్టుకునే వారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో 19 లక్షల మంది కూడా ఇన్సూరెన్స్ కట్టుకునేందుకు సుముఖంగా లేరన్నారు. ఉల్లి పంటకు బీమా లేదు.. యూరియా అందడం లేదు.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఇవేమి పట్టినట్టు లేదు. కనీసం రాష్ట్రంలో నెలకొన్న వ్యవసాయ పరిస్థితుల పట్ల సమీక్షించిన పాపాన పోలేదన్నారు. ఇక జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విషయానికొస్తే అది కూడా అరకొరగానే సాగుతోందన్నారు. ఏడాదిలో వంద రోజులు కల్పించాల్సి ఉంటే కనీసం 20 రోజులు కూడా ఉండడం లేదన్నారు. చేసేది లేక గుంతకల్లు మండల పరిధిలోని గ్రామీణ వ్యవసాయ కూలీలు ఉపాధి కోసం సరిహద్దులో ఉన్న కర్ణాటక ప్రాంతానికి ఆటోలో వెళుతున్నారన్నారు. తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు వెళితే తిరిగి రాత్రి 8 గంటలకు ఇల్లు చేరుకుంటున్నారన్నారు. అప్పటివరకు ఇంట్లో పిల్లలు తదితర ఆలన పాలన చూసేందుకు కూడా వీలు లేని పరిస్థితి ఉందన్నారు. ఉపాధి కోసం ఒక్కో ఆటోలో సామర్థ్యానికి మించి 25 మంది దాకా కూలీలు ఇతర ప్రాంతానికి వెళుతున్నారన్నారు. ఇందులో ఆటోడ్రైవర్లకు కూడా వ్యవసాయ కూలీల నుండే కమిషన్ ఉంటోందన్నారు. సామర్థ్యానికి మించి ఆటోల్లో వెళ్తున్న సమయంలో జరగరాని ప్రమాదం ఏదైనా సంభవిస్తే ఆ వ్యవసాయ కూలీల కుటుంబాల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. గుంతకల్లు నియోజకవర్గ పరిధిలో పవర్ గ్రిడ్ ప్లాంట్లను నెలకొల్పుతున్నారు. రైతుల పొలాల వెంట ఈ పవర్ గ్రిడ్ ప్లాంట్లకు సంబంధించి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ విద్యుత్ స్తంభాల ఏర్పాటు వల్ల పవర్ గ్రిడ్ సంస్థ ఒక్కో విద్యుత్ స్తంభానికి రైతులకు రూ.3 లక్షల నుండి రూ.4 లక్షల వరకు ఇస్తున్నారు. అయితే రైతుల పొలాల్లో ఈ పవర్ గ్రిడ్ కు సంబంధించి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం వల్ల ఎకరా రూ.20 లక్షలు ధర పలికే పొలం ప్రస్తుతం రూ. 5 లక్షల ధర కూడా పలకడం లేదన్నారు. ఈ పవర్ గ్రిడ్ సంస్థ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిందే కాబట్టి.. కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్రంలోని కూటమి పార్టీలు కూడా భాగస్వామిగా ఉంటున్నాయి కాబట్టి పవర్ గ్రిడ్ సంస్థ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసిన రైతులకు ఎకరాకు రూ.10 లక్షల నుండి రూ.20 లక్షల వరకు పరిహారం అందించే విధంగా కృషి చేయాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తానన్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి పుణ్యమా అని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకం అమల్లోకి వచ్చిందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రైతుల తరపున చెల్లించిన ఫసల్ బీమా మొత్తం ఇప్పటివరకు ఆయా రైతుల అకౌంట్లో జమ కాలేదన్నారు. చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో ఉల్లి పంటకు గిట్టుబాటు ధర కల్పించినట్లుగానే అనంతపురం జిల్లాలోని ఉల్లి రైతులకు కూడా గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత అనంతపురం జిల్లాలోని కూటమి ఎమ్మెల్యేల పై బాధ్యత ఉందన్నారు.ఈ మీడియా సమావేశంలో రైతు విభాగం ( వైసీపీ అనుబంధం) గుంతకల్లు పట్టణ, మండల అధ్యక్షులు టి. జగదీశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వైసిపి బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు రంగనాయకులు, వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి వంశీ యాదవ్, ప్రచార విభాగం అధ్యక్షుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల నందు ఎన్ సీ సీ బాలికల ఆధ్వర్యంలో

# ఘనంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి




77 వ జాతీయ ఎన్ సి సి దినోత్సవం పురస్కరించుకొని సోమవారం అనంతపురం నగరంలోని ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ఎన్ సీ సీ బాలికల బేటాలియాన్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్ సి సి విద్యార్థులు రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న హర్షిత, లక్ష్మి, జమునా, రజిని మరికొందరు 25 మంది రక్తదానం చేశారు. 6 ఆంధ్ర ఎన్ సి సి బాలికల అధికారి కోల్ ఎల్ డి లాడ్రిక్విజ్ మాట్లాడుతూ రక్తందానం చేసే వారు ప్రాణం




దానం చేసినెట్లేనన్నారు. వక్తలు మాట్లాడుతూ ఎన్ సీ సీ అంటే నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (నేషనల్ క్యాడిట్ కార్ప్స్) ఇది దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించే స్వచ్ఛంద యువజన సంస్థ. ఇది భారత సాయుధ దళాలలో భాగం పాఠశాల, కళాశాల విద్యార్థులకు శిక్షణ ఇస్తుంది . ఎన్ సీ సీ లో ఆర్మీ, నేవీ, ఎయిర్ వింగ్స్ అనే విభాగాలు ఉన్నాయి. యువతను క్రమశిక్షణ, దేశభక్తి కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడం. ఇది రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థులకు డ్రిల్, ఆయుధాల వినియోగం, మ్యాప్ రీడింగ్, కమ్యూనికేషన్, ప్రాథమిక సైనిక శిక్షణ, వాతావరణ అవగాహన, ఆరోగ్యం, పరిశుభ్రత వంటి అనేక అంశాలలో శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఎన్ సీ సీ విద్యార్థులకు ఏ బి సి సర్టిఫికేట్లు పంపిణీ చేస్తామన్నారు. ఇందులో ఆర్మీ, నేవీ, అధికారులు ఎయిర్ వింగ్స్ అనే మూడు ప్రధాన విభాగాలు ఉన్నాయి, వీటిలో విద్యార్థులు చేరవచ్చును. ఈగల్ డిపార్ట్మెంట్ ఎస్సై డి హనుమంత డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ పి ఎల్ ఎన్ రెడ్డి, సెక్రటరీ డాక్టర్ కె. నిర్మలమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. సరిత, ఎన్ సి సి అధికారిని యమ్. జైను బేగం తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు పాల్గొన్న చిలకం మధుసూదన్

ప్రజాభూమి, ధర్మవరం




ధర్మవరం పట్టణంలోని 13వ వార్డ్ యాదవ వీధిలో జనసేన పార్టీ నాయకులు డిష్ రాజు సత్య సాయిబాబా 100వ జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం, బట్టల పంపిణీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా చేసిన సేవలను మరవలేమన్నారు. ముఖ్యంగా ప్రజల కొరకు



సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా లక్షలాదిమందికి పూర్తిగా ఉచిత వైద్యం అందించారని గుర్తు చేశారు. మానవ సేవే మాధవ సేవ అనే భావంతో ప్రజలకు నిత్యావసరమైన తాగునీరు అందించే సేవా కార్యక్రమాలు సహా అనేక సేవలను సత్య సాయి బాబా జీవితాంతం నిర్వహించారని తెలిపారు. బాబా ఎల్లప్పుడూ ప్రజల హృదయాలలో కొలువై ఉంటారని ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సాటి మనిషికి సహాయం చేయ డంలో ముందుండాలని సత్యసాయి బాబా 100వ జన్మదినోత్సవ శుభాకాంక్షలను సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పిలుపునిచ్చారు. మహిళలకు చీరలను అందజేసి, రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నదానం చేశారు. అదే విధంగా డిష్ రాజు యాదవ వీధిలో నిర్మిస్తున్న వినాయకుని ఆలయానికి రూ.లక్ష అదేవిధంగా ఓడిసి మండలంలో నిర్మిస్తున్న శివాలయానికి 50 వేల రూపాయలు విరాళంగా చిలకం మధుసూదన్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు.




## ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతిగా ఎప్పుడూ ఉంటుంది : ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా

- ప్రతి ఇంట ఒక మహిళా ఎంటర్ప్రెన్యూర్ ఉండాలి
- మహిళా సంఘాల సభ్యులకు రూ.130 కోట్ల రుణాల చెక్కులు అందజేత
- 25 మంది స్వయం సహాక సంఘాల సభ్యులకు ర్యాపిడో ఈ-బైక్ లు అందజేత

ప్రజాభూమి,అనంతపురం ప్రతినిధి



అనంతపురం నగరంలోని అంబేద్కర్ భవన్లో సోమవారం జరిగిన మహిళా సంఘాల సభ్యులకు రుణాల పంపిణీ కార్యక్రమంలో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. నగరంలోని 846 సంఘాలకు 126.46 కోట్ల రూపాయల మెగా చెక్కులను ఎంపీ, ఎమ్మెల్యేలు అందజేశారు. స్వయం సహాయక స్వయం ఉపాధి పథకం కింద ఒక్కో సభ్యురాలకు రెండు లక్షల రూపాయలు చొప్పున



102 మందికి కోటి 33 లక్షల రూపాయల మెగా చెక్కును అందజేశారు. డిజిలక్ష్మి కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అశోక్ నగర్ నందు 54.3 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మ నిర్భర్ నిధి కింద 879 మందికి 2.02 కోట్ల రూపాయల మెగా చెక్కును అందజేశారు. అనంతరం 25 మంది స్వయం సహాయక సభ్యులకు 25 రాపిడో ఈ బైకులను అందజేశారు. ఇందులో ఒక్కో బైక్ రూ. 1,22,500 కాగా ప్రభుత్వ సబ్సిడీతో పాటు ఈఎంఐ సౌకర్యం కల్పించి మహిళా సంఘాల సభ్యులకు వీటిని అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఇంట ఒక మహిళ ఎంటర్ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. అందుకు అనుగుణంగా ఈ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మహిళల సొంతంగా తమ కాళ్ల మీద నిలబడాలని ప్రభుత్వం ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. ర్యాపిడో ఈ బైక్ ల ద్వారా వారు స్వయం ఉపాధి పొందుతారన్నారు. ఒక మహిళ సొంతంగా ఉపాధి పొందడమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలన్నారు. ఈ ప్రభుత్వం ఎప్పటికీ మహిళా పక్షపాతిగా ఉంటుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే తమ ఉద్దేశం అని స్పష్టం చేశారు. జిల్లాకు కావలసినటువంటి అనేక మౌలిక వసతులు, మహిళా సంఘాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహించి, ఆర్థిక సహాయం అందజేస్తున్నదని తెలియజేశారు. ప్రభుత్వం ప్రతి మహిళలకు మహిళా సాధికారత కోసం ఉచిత బస్సు ఏర్పాటు చేసిందని, ప్రతి కుటుంబానికి మూడు సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, మెప్మా పిడి విశ్వజ్యోతి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, పోతుల లక్ష్మీనరసింహులు, బెస్త పవన్ కుమార్, బొమ్మినేని శివ, కార్పొరేటర్ బాలాంజనేయులు, టిడిపి నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, మంజునాథ, బంధువుకు రాజా, రవికుమార్, మున్సిపల్ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిట్ట నిలువునా ముంచిన కూటమి ప్రభుత్వం

### కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం.. చేతల ప్రభుత్వం కాదు

### ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం - ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



రైతులను నిట్ట నిలువునా ముంచిన కూటమి ప్రభుత్వం,రాష్ట్రంలో అన్నదాతల గోడు పట్టించు కునే వారే కరువయ్యారని, ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారంఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చ కపోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అరటి ధరలు పతనంఅయ్యాయి అన్నారు. రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభు త్వం కల్పించలేదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటి అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూ స్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పెండింగ్ లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫలమైందన్నారు. పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణ పల్లె గ్రామ సమీపంలో కట్టిన శీతల గిడ్డంగులు నిరుపయోగం గా ఉన్నాయన్నారు. అవి మళ్లీ మనుగడలోకి తెస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. జగనన్న రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తే వాటిని కూడా ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం చూడడం దారుణమన్నారు.గత ప్రభు త్వంలోనే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి కావడం జరిగిందన్నారు.వచ్చిన మెడికల్ సీట్లను వెనక్కి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పేద ప్రజల ఉసు రు చంద్రబాబు నాయుడుకు కూటమి నాయకు లకు తగులుతుందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరిం పజేశారు.

## ఒంటిమిట్టలో రోడ్డు ప్రమాదం.. శివమాల ధరించిన భక్తుడికి తీవ్రగాయాలు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



మండల కేంద్రం ఒంటిమిట్టలో జడ్పీహెచ్ఎస్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో శివమాల ధరించిన భక్తుడు శేఖర్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల వివరాల ప్రకారం, ఒంటిమిట్టకు చెందిన శేఖర్ రహదారి దాటుతున్న సమయంలో కడప నుండి తిరుపతి వైపు వేగంగా వెళ్తున్న ఒక కారు ఆయనను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయన చెయ్యి విరగడంతో పాటు తలకు గాయమై తీవ్రంగా రక్తస్రావం జరిగినట్లు తెలిసింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన శేఖర్‌ను 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారని సమాచారం. హై స్కూల్ ఎదుటి జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. జడ్పీ హైస్కూల్‌కు వచ్చి వెళ్లే అనేక మంది విద్యార్థుల భద్రత దృష్ట్యా స్పీడ్ బ్రేకర్ తప్పనిసరి అని వారు పేర్కొన్నారు. వాహనాల అధిక వేగం నియంత్రణకు కనీస చర్యలు తీసుకోవడం అధికారులు విస్మరిస్తున్నారనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి ప్రమాదాలు నివారించేందుకు తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## కడపలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు భవ్యంగా నిర్వహించనున్నారు

### పోతన సాహితీ పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కడప జిల్లా కందుల ఓబుళరెడ్డి మెమోరియల్ ఇంజినీరింగ్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా స్టెప్ ఇన్‌చార్జి, సీఈఓ సుబ్బారాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు సభలో భారత రాజ్యాంగ రచన, ఆవిర్భావం, రాజ్యాంగ నిర్మాతల సేవలు, రాజ్యాంగం సమాజ అభివృద్ధిలోని ప్రాధాన్యం తదితర అంశాలపై విస్తృతంగా చర్చ జరగనుండగా, విద్యార్థుల్లో రాజ్యాంగ స్ఫూర్తిని పెంపొందించే దిశగా వివిధ అవగాహన కార్యక్రమాలూ చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు కార్యక్రమానికి కె.ఓ.ఆర్.ఎం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిదీశ్వరరావు, రిటైర్డ్ స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మంగళగౌరీ, యువజన సేవల శాఖ అధికారులు, అధ్యాపక వర్గం, విద్యార్థులు తదితరులు హాజరుకానున్నారని సుబ్బారాయుడు తెలిపారు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పఠనం, అతిథుల సందేశాలు, విద్యార్థులలో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

# ప్రతి పేదవాడికి రెండు ఎకరాల బంజరు భూమి, మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి సిపిఐ

### - రెవిన్యూ అధికారుల కనుసన్నుల్లో దర్జాగా ప్రభుత్వ భూములు కబ్జా సిపిఐ ఆగ్రహం

ప్రజాభూమి పోరుమామిళ్ల :






కలసపాడు మండలంలో వందల ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జాయినా, చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ లు అధికారులపై మండిపడ్డారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కలసపాడు మండలంలో మామిళ్లపల్లె నరవ దళితులకు పది అడుగుల దూరంలో ఉన్న ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ ఒక్క సెంటు ఇంటి పట్టా ఇవ్వకపోవడం, ధనవంతులు మీరింత మేమంతా అని పంపకాలు పెట్టుకున్న రెవెన్యూ అధికారులు భూములకు కాపలా ఉండి ధనవంతులకు కట్టబెట్టడం, అదేవిధంగా చింతల పల్లె చెరువు సమీపంలో, అయ్యవారిపల్లె పొలము, తెల్లపాడు, వన్ బి లో, రామాపురం, తంబళ్లపల్లె గంగాయి పల్లి, ఇలా అనేక గ్రామాలలో నీ ప్రభుత్వ భూములు ఎకరాలకు ఎకరాలు దర్జాగా జెసిబి లు,, హిటాచిలు, డోజర్లు పెట్టి చదును చేసుకుంటే రెవెన్యూ అధికారులు కల్లుండి చూడలేని గుడ్డివాడిలా, చెవులు ఉండి వినలేని చెవిటి వాడిలా వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరం అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సింధుజ దళితులు, ఎన్నిసార్లు చెప్పినా, మొరపెట్టుకున్న, అర్జీలు ఇచ్చిన, ఉపయోగం లేదు దానికి తోడు ధనవంతుల కోసం పనిచేయడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదనివారన్నారు. కలసపాడు టౌనుకు కూత వేట దూరంలో పుల్లారెడ్డి పల్లె గ్రామం లో ప్రభుత్వ బంజరు భూమి ఆక్రమించుకొని రూములు కట్టడం, దిబ్బలు, బర్రెలకు పాగా లా పేరుతో ఆక్రమించుకుంటే , రెవెన్యూ అధికారులకు తెలియదు, ఈ విధంగా ప్రతి గ్రామంలోని ప్రభుత్వ బంజర భూమి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానం ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, ఎండెకరాల బంజరు భూమి ఇవ్వాలని , గతంలో ఇప్పటికీ మూడుసార్లు రెవెన్యూ అధికారులకు అప్లికేషన్ ఇచ్చిన కింది స్థాయిలో ఉన్న విఆర్ఓ సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి అర్హుల జాబితా తేల్చకపోవడం సిగ్గుచేటని వారన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కాలయాపన చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని లేని పక్షంలో రిలే దీక్షలు చేపట్టి మండలంలోని ప్రతి పేదవారికి న్యాయం జరిగే వరకూ దీక్షలు చేపడుతామని రెవెన్యూ అధికారులను వారి హెచ్చరించారు. అనంతరం తాసిల్దారు మధురవాణికి వినతిపత్రం అందించి మండలంలోని అనేకవంతమైన భూములకు ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాము, పై అధికారులైన రెవెన్యూ అధికారులకు నివేదిక పంపడం జరిగింది పై ఉత్తర్వులు మేరకు మేము యాక్షన్ తీసుకుంటామని వారు చెప్పడం, అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్,ఏరియా సహాయ కార్యదర్శి పి వి రమణ, ఏరియా కార్యవర్గ సభ్యులు రవికుమార్, కేశవ, సనమాల చెన్నయ్య, సఫా, మండల నాయకులు షరీఫ్ హరి, సుబ్బరాయుడు, చాంద్ భాష,ఓబులేసు,వరదరాజు, సునీల్, విజయేంద్ర, సలోమి, దుర్గయ్య, దానం, ప్రవీణ్, పరిమళ, మేరమ్మ, అధిక సంఖ్యలో మండలంలోని ప్రజలు, పాల్గొనడం జరిగింది.

## తూతూ మంత్రంగా కార్యక్రమం

ప్రజాభూమి వేముల



రైతన్న సేవలో,మన మంచి ప్రభుత్వం,కార్యక్రమం పట్ల వ్యవసాయ అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న వైనం రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతు సమస్యలను అధికారులు విని వాటి పరిష్కారానికి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సి ఉండగా రైతులకూ గాని గ్రామ ప్రజలకు గాని ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు మండలంలో రైతులకు ఎన్నో సమస్యలు ఉండగా వాటిని రైతుల ద్వారా తెలుసుకొని పరిష్కరించాల్సిన వ్యవసాయ అధికారులు కనీసం రైతులకు సమాచారం ఇవ్వకపోవడం ఎంతవరకు కొసమెరుపు ప్రతి కార్యక్రమాన్ని రైతులకు కనీస సమాచార ఇవ్వకుండా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా కార్యక్రమం నిర్వహణ

## యురేనియం మైన్స్ ను సందర్శించి భద్రత ఆరోగ్యం సంక్షేమం పాటించాలి

### –లేబర్ కోడ్ ప్రయోజనాలను వివరించిన గనుల భద్రత అధికారి కిషోర్ కుమార్

ప్రజాభూమి, వేముల



తుమ్మల పల్లి యురేనియం మైన్స్ లో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తగా వచ్చిన లేబర్ కోడ్స్ ఇంప్లిమెంట్ చేయాలని నెల్లూరు రీజన్ గనుల భద్రత అధికారి కిషోర్ కుమార్ డోకుపర్తి గారు యురేనియం మైన్ ను సందర్శించి భద్రత, ఆరోగ్యం, సంక్షేమం, పాటించాల్సిన విధి విధానాలు గురించి వివరించారు, మహిళలకి కూడా సమాన పని కి సమాన వేతనం కల్పించాలని, ప్రసూతి టైమ్ లో 26 వారాలు వేతనంతో కూడిన సెలవలు ,ప్రతి ఒక్కరికి వార్షిక ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వయించాలి అని, అంతరాష్ట్ర వలస కార్మికులకు సంబంధించిన సోషల్ సెక్యూరిటీ బెనిఫిట్స్ గురించి మీటింగ్ నిర్వహించటం జరిగింది. మైన్స్ ఏజెంట్ కిషోర్ భగత్ మైన్ మేనేజర్ బాధవత్ శ్రీను ఈ నాలుగు లేబర్ కోడ్స్ సంబంధించిన కరపత్రాలు గని కార్మికులకు పంపిణీ చేయటం జరిగింది,తప్పకుండా ఇవన్నీ మైన్స్‌లో అమలు పరిచేలా చేస్తామని తెలియజేశారు, కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ మోహన్ రెడ్డి, వెల్ఫేర్ ఆఫీసర్ తారక్, ఎస్ఎం ఎస్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రావు,పర్సనల్ మేనేజర్ సురేష్ బాబు పాల్గొన్నారు. సిబ్బంది, కార్మికులు ఈ విషయం విని హర్షం వ్యక్తం చేశారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి

ప్రజాభూమి, వేంపల్లె



రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఇడుపులపాయ జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి పేర్కొన్నారు. సోమవారం మండలం లోని ఇడుపులపాయ గ్రామంలో కూటమి నాయకులతో కలిసి అన్నదాత సుఖీభవ పథకం అమలు, ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖీభవ కింద రెండో విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయబడిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నైతృత్వంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తోందన్నారు. రైతు పక్షపాతిగా తమ కూటమి ప్రభుత్వం గుర్తింపు సాధించిందని, రైతుల పట్ల చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వమేనని చలపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలముని, మారుతి, సూర్య నారాయణ, చంద్రమౌళి, వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

## తెరుసుకొని ఎంపీడీవో కార్యాలయం

ప్రజాభూమి ,వేముల



మన మండలంలోని ఉదయం 11:30 అయినా కూడా, తెరుచుకొని ఎంపీడీవో కార్యాలయం ఏ ఒక్కరు కూడా విధులకు హాజరుగాని,అధికారులు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆపిస్ దగ్గరికి వచ్చి వెను తిరుగుతున్న ప్రజలు

## ఇద్దరు విద్యార్థులు వాటర్ గండికి ఈతకు వెళ్లి మృతి ఈ ఘటన బాధాకరం

### -డా. జీలాన్ భాష కడప టిడిపి అధికార ప్రతినిధి

ప్రజా భూమి, కడప సిటీ :



కడప పట్టణమందు ప్రైవేట్ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న విద్యార్థుల ముగ్గురు ఆదివారం సెలవు దినం కావడంతో వినోదం కోసం కడప సమీపంలో ఉన్న వాటర్ గండి వద్ద పెన్నా నదిలో ఈత కోసం వెళ్లి ఇద్దరూ విఘట్ట జీవులుగా మారిన విషయాన్ని ప్రస్తావిస్తూ కడప టిడిపి అధి కార ప్రతినిధి డాక్టర్ జలాన్ భాష ఈ చావు కబురు రావ డం అత్యంత విషాదకరం,దీ నిపై సమగ్ర చర్చ జరిపి తగు చర్యలు తీసుకోవాల్సిన అవస రం ఉంది అన్నారు. పెన్నా నది యందు ఇసుక ఆ క్రమ తవ్వ కాలతో ఏర్పడిన భారి లోతైన గుంతల వలన, సరైన పోలీసు ప్రహర లేకపోవడం వలన,వి నోదం కొరకు వెళ్లే పర్యాటకు లకు ఎటువంటి భద్రతాపరమై న హెచ్చరికలు ఏర్పాట్లు చే యకపోవడం వలన, వెళ్లే పర్యాటకులకు నీటి ప్రవాహం పై అవగాహన లేకపోవడం వలన తగు కారణాలతో ఇలాం టి ప్రమాదాలు సంభవించడం దురదృష్టకరం అన్నారు.ఈ ప్ప టికైనా జిల్లా అధికార యంత్రాంగం దీనిపై దృష్టి సారించాలని అన్నారు.భవిష్యత్తులో ఇటువంటి విచారకర మైన సంఘటన లు జరగకుండా చర్యలు తీసు కోవాల్సిన ఆవశ్యకత ఉన్నది. ఈతకు అనువుగా ఫెన్సింగ్ భ ద్రతతో తగు ఘాట్లను వినోదం కొరకు నిర్మించి ఇటు ప్రమాదా లను అరికట్టుతూ వాటర్ గండి అటు పర్యా టక టూరి జం కేంద్రంగా నిర్మించాల్సిన అవసరం ఉన్నది అని డాక్టర్ జిలాని భాష అభిప్రాయపడ్డా రు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### - టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి

### - అన్నదాత సుఖిభవతో రైతులకు లబ్ధి

ప్రజాభూమి, వేంపల్లె



రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, ఇతరత్రా టిడిపి శ్రేణులతో కలిసి అన్నదాత సుఖిభవ పథకం అమలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖిభవ కింద రెండో విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయబడిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం కేవలం రైతులను పావులుగా వాడుకుని నమ్మించి మోసం చేసినట్లు ఆరోపించారు. సీఎం చంద్రబాబు నాయుడు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తోందన్నారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం గుర్తింపు సాధించిందని, రైతుల పట్ల చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణాధ్యక్షుడు వేమాకుమార్, మహమ్మద్, దక్కా రమేష్, జబిబుల్లా, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పులివెందులకు రానున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్

ప్రజాభూమి,పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు పులివెందులకు చేరుకోనున్నారు.నేటి నుంచి మూడు రోజుల పాటు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటన లో భాగంగా సాయంత్రం 4 గంటలకు పులివెందుల చేరుకుని క్యాంప్ ఆఫీస్‌లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు, రాత్రికి అక్కడి నివాసంలో బస చేయనున్నారు. 26వ తేదీ బుధవారంఉదయం 9గంటలకు పులి వెందుల వాసవి ఫంక్షన్ హాల్‌లో జరిగే వివాహానికి వివాహ వేడుకలకు హాజరుకానున్నారు. అక్కడి నుంచి బ్రహ్మణపల్లి చేరుకుని అరటి తోటలను పరిశీలించి అక్కడే అరటి రైతులతో మాట్లాడను న్నారు. అనంతరం అక్కడినుంచి పులివెందుల చేరుకుని లింగాల మాజీ సర్పంచ్ మహేష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం వేల్పులలో లింగాల రామలింగారెడ్డి నివాసానికి చేరుకుంటారు.అనంతరం అక్కడి నుంచి పులివెందుల చేరుకుని క్యాంప్ ఆఫీస్‌లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు, రాత్రికి అక్కడి నివాసంలో బస చేయనున్నారు. 27వ తేదీ పులివెందుల నుండి గురువారం ఆయన బెంగళూరు చేరుకుంటారు.

## అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా తొండూరు వాసి వాసుదేవాచారి

ప్రజా భూమి తొండూరు :



అఖిల భారత అభ్యుదయ వేదిక కడప జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం సోమవారం ఎస్టియు భవన్‌లో ప్రతిష్ఠాత్మకంగా జరిగింది. సామాజిక సేవా పట్ల నిబద్ధత, ప్రజావ్యవహారాల్లో చురుకైన పాత్ర, వేదిక కార్యకలాపాల్లో నిరంతరంగా చూపుతున్న కృషిని గుర్తించిన సంఘం, తొండూరు వాసి వాసుదేవాచారిని జిల్లా నూతన ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా మాట్లాడిన వాసుదేవాచారి . రాజ్యాంగ విలువలైన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయ పరిరక్షణ కోసం అభ్యుదయ వేదిక నిబద్ధంగా పని చేస్తున్నదని తెలిపారు. లౌకిక ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో యువత, ప్రజాసంఘాలు కలసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం వేదిక చేపడుతున్న కార్యక్రమాలకు మరింత ఉత్సాహం, వ్యాప్తి కల్పించేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. కార్యకర్తలతో సమన్వయం చేసి సామాజిక-విద్యా రంగాల్లో సేవలను విస్తరించడం తన లక్ష్యమని పేర్కొన్న ఆయన, ప్రజల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని పరిష్కారాల దిశగా పని చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికతో వేదిక కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొనగా, తొండూరు ప్రాంత ప్రజల్లో కూడా ఆనందం వ్యక్తమవుతోంది.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
మంగళవారం 25 నవంబర్ 2025

# రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

- రైతుల ఇంటింటి సందర్శన చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్
- ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్దిని, తదితర అంశాలను రైతులకు వివరించిన జిల్లా కలెక్టర్
- జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్లకు అవసరమైన యూరియా అందుబాటులో వుంది

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:







రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 24 నుండి 29 వరకు నిర్వహిస్తున్న రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సోమవారం ఉదయం గాజులమండ్యంలో నిర్వహించిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఒకటిన్నర సంవత్సరంలో పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకాలు,సౌకర్యాలు ప్రతి రైతు ఇంటి వద్దకే చేరేలా నేటి నుండి 29వ తేదీ వరకు గ్రామ సచివాలయం సిబ్బంది ఇంటింటికీ చేరి అవగాహన కల్పిస్తున్నారన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు, విఆర్ఓలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎనర్జీ అసిస్టెంట్లు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, రైతులకు ప్రభుత్వం అందించే మద్దతు అంశాలపై రైతులకు వివరిస్తారని అన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా సంవత్సరానికి రూ.20,000 సహాయం నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో మూడు విడతల్లో జమ చేస్తోందన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లకు అవసరమైన యూరియా సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉందనీ, ఎకరాకు కనీసం మూడు బస్తాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. జిల్లాలో 20 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉండగా, ఇప్పటివరకు 12,500 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు పంపిణీ చేశామన్నారు. రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు వరి/ధాన్యం అమ్మాల్సిన పరిస్థితి రాకుండా ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. జిల్లాలోని 2600 చెరువులను ముందుగానే మరమ్మత్తులు చేసి, కలుజులు శుభ్రం చేసి, వర్షాకాలానికి సిద్ధంగా చేశామని, ఈ సంవత్సరం వర్షాలు బాగా పడినందున రెండు పంటలు వేసుకునే అవకాశాలు కలిగాయని, బోర్లలో నీరు పెరిగే పరిస్థితి కూడా ఏర్పడిందన్నారు. భూసారం పెరగడం, ఖర్చులు తగ్గడం, దిగుబడి పెరగడం వంటి ప్రయోజనాల దృష్ట్యా రైతులు సహజ వ్యవసాయం వైపు మరింత ఆకర్షితులవుతున్నారు. ప్రభుత్వం దీనిని పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందన్నారు. లేబర్ కొరతను తగ్గించేందుకు సిహెచ్ సిల ద్వారా తక్కువ ఖర్చుతో యంత్రాలను అందుబాటులోకి తెచ్చారన్నారు. డ్రోన్ సహాయంతో ఒక ఎకరాకు 6 నిమిషాల్లో పిచికారి పూర్తి చేయవచ్చుని, రోజుకు డ్రోన్‌తో 30 ఎకరాలు వరకూ స్ప్రేయింగ్ సాధ్యమన్నారు. మామిడి, వేరుశనగ తదితర పంటలకు డ్రిప్/స్ప్రింక్లర్ ఇరిగేషన్ పరికరాలు సబ్సిడీపై అందిస్తున్నారన్నారు. మామిడి ధరలు పడిపోకుండా కేజీకి రూ.4 ప్రభుత్వ సహాయం కల్పించడంతో పాటు ప్రాసెసింగ్ యూనిట్లు రూ.6 నుండి రూ.8 వరకు అదనంగా చెల్లించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రతి రైతు ఏ పంటలు వేస్తున్నారనే వివరాలను "ఫార్మర్ రిజిస్ట్రీ"లో నమోదు చేసి పంటబుకింగ్ వ్యవస్థను బలోపేతం చేశారని, పర్యటనల్లో రైతులను ప్రస్తావించి సమస్యలను రెవెన్యూ, వ్యవసాయ శాఖలు తక్షణమే గుర్తించి పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా, రైతుల కోసం ఎల్లప్పుడూ ప్రభుత్వం అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాదరావు, రేణిగుంట తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, మండల విఏఓ, విఆర్ఓలు, రెవెన్యూ, మత్స్య శాఖ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి ప్రభుత్వం- కూటమి ప్రభుత్వం

### -గూడూరు ఎమ్మెల్యే డాక్టర్.పాశం సునీల్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు రురల్ తిరుపతి జిల్లాగూడూరు మండలం రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా..పోటుపాలెం గ్రామం నందు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రభుత్వం నుండి అందిన అన్నదాత సుఖీభవ రైతులను కలసి రైతన్న సేవలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వారికి వివరించారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు పంట వేసేందుకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ఇప్పటికే రెండు విడతలు నగదును రైతులకు అందజేయడం జరిగింది. రైతుల పక్షపాతి ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా నియోజకవర్గంలో 22 వేల మందికి 14 కోట్ల 83 లక్షలు అందిచామని అన్నారు. ఇంత మంచి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కూటమి ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...

## అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ లేఖలు ప్రజలకు అందజేత

### ప్రజలకు అందజేసిన పేరం నాగరాజునాయుడు, గురవారెడ్డి






ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా అమందూర్, ఎర్పేడు, కోబాక, కొత్తవీరాపురం, ఎండి, పుత్తూరు గ్రామాలలో "రైతన్న మీ కోసం - ఐదు సూత్రాలు" లబ్ధిదారులకు సచివాలయం సిబ్బందితో సమన్వయము చేసుకొని సీఎం పంపిన "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" లేఖని అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ పేరం.నాగరాజ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి, అమందూర్ సర్పంచ్ గుణా యాదవ్, యూనిట్ ఇంచార్జ్ రవి నాయుడు, యూనిట్ ఇంచార్జి కేశినేని.సుబ్రహ్మణ్యం, పీ.ఏ.సి డైరెక్టర్ గాలి.క్రిష్ణవేణి, యూనిట్ ఇంచార్జి రాచటి సుబ్రహ్మణ్యం, మేర్లపాక బూత్ ఇంచార్జ్ రమణ, ముసలిపేడు బూత్ ఇంచార్జి వై మనోహర్ నాయుడు, నరేంద్ర,అగ్రికల్చర్ ఏ.వో, పశు వైద్య అధికారులు పాలుగున్నారు..

## తిరుచానూరులో వైభవంగా రథోత్సవం

### భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు





ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన సోమవారం ఉదయం రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఉదయం 09.15 గంటలకు ధనుర్ లగ్నంలో రథోత్సవం మొదలై ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించే వేళలో ఆ తల్లిని సేవించిన భక్తుల కోరికలు సిద్ధిస్తాయని విశ్వాసం. రథోత్సవం ఉత్సవం మాత్రమే కాదు. భక్తుల హృదయక్షేత్రాలలో తాత్త్వికబీజాలు విత్తే ఒక యజ్ఞం. సింగారించిన పాలకడలి గారాలపట్టిని దర్శించిన వారికి జన్మాదిదుఃఖాలు నశించి మోక్షం లభిస్తుంది. రథోత్సవం అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మవారికి రథ మండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేస్తారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనం పై అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. రథోత్సవంలో తిరుమల శ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి.వీర బ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో.హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, శ్రీనివాసా చార్యులు, అర్చకులు, ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు...

## రైతన్న మీ కోసం - రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం

### ఏఎంసి చైర్మన్ ఎం.జ్యోతి సుధాకర్ నాయుడు వ్యవసాయ అధికారి కే.షణ్ముఖం సింగిల్ విండో అధ్యక్షులు భాస్కర్ యాదవ్



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బి.యన్ కండ్రిగ మండలం పరిధిలోని కాటూరు రైతు సేవ కేంద్రంలో బుచ్చినాయుడు కండ్రిగ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఎం.జ్యోతి సుధాకర్ నాయుడు అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి, కే.షణ్ముగం, మండల తహసిల్దార్ శ్రీదేవి మండల అభివృద్ధి అధికారి, వెంకటరత్నమ్మ సింగల్ విండో అధ్యక్షులు భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారి కే.షణ్ముగం మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ సీఎం కిసాన్ రైతన్నలకు రెండో విడత మంజూరైన నిధులు గురించి తెలియపరచడం తేజరంశాల పై రైతులకు తెలియజేశారు. 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం మంజూరు చేయడం గురించి, పొలం పిలుస్తుంది కార్యక్రమం గురించి, ప్రకృతి వ్యవసాయం గురించి, అవగాహన కల్పించడం పాడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు గురించి తెలియజేశారు. యూరియా సరఫరా గురించి ప్రతి రైతుకు కార్డులు జారీ చేసి వారికి ఎన్ని ఎకరాలు ఉంటే ఒక ఎకరాకు మూడు బస్తాలు యూరియా అవసరాన్ని బట్టి ఇవ్వడం జరుగుతుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటూరు రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 288 అర్జీలు

- పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్





ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీ దారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షీ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ- 196, స్కిల్ డెవలప్మెంట్ -2, డిఆర్ డి ఎ -8, డి ఎం అండ్ హెచ్ ఓ - 2, వ్యవసాయ శాఖ -3, పౌర సరఫరాల శాఖ - 5, పంచాయతీ రాజ్ -15, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- 10, సర్వే శాఖ- 6, ఎ.పి.ఎస్ ఆర్ టి సి - 5, జి ఎస్ డబ్ల్యు ఎస్ -2, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -1, పరిశ్రమల శాఖ-2, నీటి వనరుల శాఖ-2, పోలీస్ శాఖ -10 , బిఎస్ఎన్ఎల్ -1, ఎస్ డి సి - 1, టౌన్ ప్లానింగ్-1, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ రిజిస్టర్ -1, విద్యాశాఖ -2, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ -1, గృహ నిర్మాణ శాఖ -1, ఎస్ ఎస్ సి ఎగ్జావి -నేషన్స్ -1, విద్యుత్ శాఖ -2, డ్వామా-2, జిల్లా అటవీ శాఖ -1, గనుల శాఖ -2, ఆర్ అండ్ బి -1, సాంఘిక సంక్షేమ శాఖ-1, ఏపీఎస్ డబ్ల్యు ఆర్ ఇ ఐ ఎస్-1 మొత్తం 288 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# లేబర్ కోడులను రద్దు చేయాలి

### నవంబర్ 26న దేశవ్యాప్త ఆందోళన విజయవంతం చేయండి - కార్యక్రమంలో దేశాండి అరుణాచలం, మెలుగు రమేష్

ప్రజాభూమి ప్రతినిధి -సత్యవేడు:



బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్లను రద్దు చేయాలని, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మెలుగు రమేష్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేశాండి అరుణాచలం సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి నూతన శ్రమ శక్తి నీతి విధానాన్ని వెనక్కి తీసుకోవాలని,44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పరాదని, రైతాంగ ఉద్యమ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ చెప్పి రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టం చేస్తామని, ఉద్యమంలో మరణించినటువంటి వందలాది మంది రైతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లిస్తామని, అన్యాయంగా రైతులని చంపినటువంటి బిజెపి ఎంపీ కుమారుడుఅజయ్ కుమార్ ని అరెస్టు చేసి చట్టపరంగా శిక్షిస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాల నే ప్రధాన డిమాం డ్లతో కేంద్ర కార్మిక సంఘాలు కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 26న జరుగు ఆందోళనలు విజయవంతం చేయాలని నేడు సత్య వేడు సిఐటియు ఆఫీసులో ప్రజా సంఘాల నాయ కుల సమావేశంలో పిలుపునిచ్చారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాండి అరుణాచలం మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ప్రపంచ కార్పొరేట్ శక్తుల లాభాల కొరకు బ్రిటిష్ కాలం నుండి భారతదేశం కార్మిక వర్గం త్యాగాలు చేసి సాధించు కున్నటువంటి 44 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులక అనుకూలమైనటువంటి నాలుగు లేబర్ కోర్లను నవంబర్ 21 వ తేదీ నుండి అమలు చేయాలనిగజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం చాలా దుర్మార్గమైన విషయమని ఇది భారతదేశ చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపో తుందని తక్షణమే లేబరు కోడులను వెనక్కి తీసుకొని 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే ఢిల్లీ సరిహద్దుల్లో ఒకటిన్నర సంవత్సరం పాటు జరిగినటువంటి రైతాంగ ఉద్యమంలో వందల మంది ప్రాణ త్యా గాలు చేసి నా సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి ఈ దేశంలో ఉన్నటువంటి రైతాంగానికి స్వామి నాథన్ సిఫారసులు అమలు చేస్తానని రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడని అందుకే 26వ తేదీన తిరుపతి జిల్లాలోని అన్ని నియోజకవర్గ మండల కేంద్రాల్లో కార్మికులు రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యువజన సంఘం నాయకులు మురళి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ లీడర్ తిరుమలరెడ్డి కెవిపిఎస్ సత్య వేడు మండల కార్యదర్శి విజయభాస్కర్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటరత్నం పాల్గొన్నారు.

# టయోటా షోరూం వద్ద తరచూ ప్రమాదాలు

## వెహికల్ అండర్ బ్రిడ్జి కోసం ఎంపీ.గురుమూర్తి కృషి

ప్రజాభూమి ప్రతినిధి - రేణిగుంట



తిరుపతి పార్లమెంటు పరిధిలోని శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట మండలం తూకివాకం, పన్నీరు కాల్వ, కొత్తకాల్వ, కొత్ర మంగళం, వి.ఆర్. కండ్రిగ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు భద్రతా సమస్యలను వివరించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి ఎంపీ మద్దిల.గురుమూర్తిని ఆయన కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. చిత్తూరు, నాయుడుపేట జాతీయ రహదారి ఎన్. హెచ్-16 పై తూకివాకం సమీపంలోని టయోటా షోరూమ్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అతిగా పెరిగిన వాహన రద్దీ కారణంగా సాధారణ ప్రజలు హైవే దాటడమే ఒక సవాలుగా మారిందన్నారు. సమీప గ్రామాల ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు వరుసగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి విస్తరణతో వాహనాల వేగం పెరిగి ప్రమాదాల సంఖ్య కూడా పెరిగాయని ఎంపీకి తెలిపారు. వెహికల్ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నాయకులు తెలిపారు. ఈ సమస్య పై ఎంపీ మద్దిల.గురుమూర్తి స్పందిస్తూ ఇప్పటికే కేంద్ర రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ ప్రదేశంలో వెహికల్ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు సాధ్యా సాధ్యాల పై పూర్తి స్థాయి సాంకేతిక నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించాల్సిందిగా గడ్కరీ మంత్రి ఆదేశించినట్లు ఎంపీ వెల్లడించారు. దీనికి సంబంధించి తమ కార్యాలయం నుంచి నిరంతరం ఫాలోఅప్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రేణిగుంట మాజీ జడ్పీటిసి తిరుమల రెడ్డి, తూకివాకం ఎంపిటిసి ఆనందరావు, వార్డు మెంబర్ శేఖర్ రెడ్డి, పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
మంగళవారం 25 నవంబర్ 2025

# దళిత దళారుల వల్లే బహుజనులకు రాజ్యాధికారం దక్కడం లేదు

● బరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఐఏఎస్ విజయ్ కుమార్ ● స్వాతంత్ర్యం సిద్ధించి సుమారు 75 ఏళ్ళు కావస్తున్నా బహుజనుల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదు ● రాజకీయ అసమానతలు తొలగినా సామాజిక అసమానతలు అలాగే ఉన్నాయి..బానిస సంకెళ్లు అలాగే ఉన్నాయి ● కార్పొరేట్ దిగ్గజాలకు అటవీ భూమిని, ఖనిజ సంపదను దోచిపెట్టడానికే అడవుల్లో బూటకపు ఎన్కౌంటర్లు ● శాశ్వత అధికారం కోసం బహుజనుల ఐక్యతను దెబ్బ తీయడానికి మత పరమైన, కుల పరమైన వివక్షలు తెస్తున్నారు ● ఒక్క అమరావతి ప్రాంతం కోసం రూ.50 వేల కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వం లక్షలాది పేదల ఆరోగ్యం కోసం రూ.5 కోట్లు నిధులు కేటాయించలేదా? ● అసమానతలు తొలగడానికి నిర్ణయాలు చేసే రాజ్యాధికారం కావాలి..బహుజనుల ఓట్లు బహుజనులకే..బహుజన పార్టీలకే! ● నేను హిందువుగా జన్మించాను..అది నా చేతుల్లో లేదు..కానీ హిందువుగా మాత్రం మరణించను అని అంబేద్కర్ చెప్పినట్టుగా.. ● పేదలు..పేదలుగా చనిపోకూడదు..బానిసలుగా చనిపోకూడదు అని..ప్రతి బహుజనుడు శపథం చేసుకోవాలి..





ప్రజాభూమి ప్రతినిధి – కోట

బహుజనులకు సాధారణ రాజ్యాధికారం కాదు నిర్ణయాలు చేసే రాజ్యాధికారం అధికారం కావాలని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఐఏఎస్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా కోట పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆదివారం బహుజన ఐక్య వేదిక మాల ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ రాష్ట్ర స్థాయి భారీ సభ జరిగింది. బహుజన ఐక్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్ సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ఐఏఎస్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే విశిష్టమైన రాజ్యాంగం అతి పెద్ద లిఖిత రాజ్యాంగం భారతదేశానికే ఉందన్నారు. రాజ్యాంగం రాయడం వెనుక అంబేద్కర్ అవిశ్రాంత కృషి ఉందన్నారు. రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్ గా నియమితులైన నాటి నుండి అంబేద్కర్ కు ఎదురైన అనుభవాలు పడిన కష్టాన్ని వివరించారు. స్వాతంత్ర్యం సిద్ధించి సుమారు 75 ఏళ్ళు కావస్తున్నా బహుజనుల బతుకుల్లో మార్పు రాలేదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో రాజకీయ అసమానతలు తొలగినా సామాజిక అసమానతలు నేటికీ అలాగే ఉన్నాయన్నారు. రాజకీయ పార్టీలు దళిత బహుజనులను ఓటు బ్యాంకుగా చూస్తూ బానిసలుగా మారుస్తున్నారన్నారు. పేద విద్యార్థుల వైద్య, విద్య కోసం 500 కోట్లు ఖర్చు చేయకుండా 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసిందన్నారు. ఒక్క అమరావతి ప్రాంతం కోసం 50,000 కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వం లక్షలాది పేదల ఆరోగ్యం కోసం 5 కోట్లు నిధులు విడుదల చేయక పోవడం దారుణంగా పరిగణించారు పరిగణించారు. సామాజిక అసమానతలు పెంచేందుకు గాను ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టడం కోసం ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేస్తుందన్నారు. దండకారణ్యం ప్రాంతంలోని ఆదివాసీలను తరిమివేయాలి అంతం చేయాలి భూమిని లాక్కోవడానికి భూమి కింద ఖనిజాలను అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ దిగ్గజాలకు దోచిపెట్టడానికి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తుందన్నారు. మనుషులను చంపుతున్న ఉగ్రవాదులను సైతం వదలి కాశ్మీర్ నుండి సైనికులను అడవులకు తీసుకొచ్చి ఈ దుశ్చర్యకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ప్రస్తుతం బహుజనులను రెండు రకాల వివక్షలకు గురిచేస్తున్నారని మతపరమైన వివక్ష కులపరమైన వివక్ష అని అన్నారు. శాశ్వత అధికారం కోసం మనోభావాలను రెచ్చగొడుతూ..బహుజనుల ఐక్యతను దెబ్బ తీసి బానిసలుగా మార్చాలన్న కుట్రలను గ్రహించాలన్నారు. పెత్తందార్లు శాశ్వత అధికారం కోసం బహుజనుల ఉనికిని దెబ్బ తీస్తున్నారని చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. వేరే పార్టీలకు ఓట్లు వేసి సమానత్వం పొందామా..? గౌరవం దక్కిందా.? బానిసత్వం పోయిందా.? ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఇలాంటి ప్రతి ప్రశ్నకు బహుజనులు చట్టాలు బహుజనుల చేసుకునేలా బహుజనుల ఓట్లతోనే బహుజనులు చట్ట సభల్లోకి వెళ్తారని స్పష్టం చేసారు. నేను హిందువుగా జన్మించాను.. అది నా చేతుల్లో లేదు..కానీ హిందువుగా మాత్రం మరణించను అని అంబేద్కర్ మహార్ కులస్తులతో చెప్పినట్టుగా..ప్రతి బహుజనుడు పేదలుగా పుట్టినా పేదలుగా చనిపోకూడదు..బానిసత్వంలో మగ్గుతున్నా బానిసలుగా చనిపోకూడదు అని శపథం చేసుకోవాలి..సంకల్పం చేసుకోవాలి..'బోధించు – పోరాడు – సమీకరించు' అన్న అంబేద్కర్ సిద్ధాంతానికి అనుగుణంగా ముందుకెళ్ళాలన్నారు. తద్వారే నిర్ణయాలు చేసే రాజ్యాధికారం సాధించుకోగలమని విజయ్ కుమార్ ఆలోచింపజేసేలా ఆచరింపజేసేలా సుధీర్ఘంగా ప్రసంగించారు..

# గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పెండింగ్లో ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించాలి


## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

## -కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

తిరుపతి జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పెండింగ్లో ఉన్న పది వారాల బిల్లులను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నాగలాపురం పుత్తూరు వెంకటగిరి కేవీబి పురం మండలాల నుంచి వచ్చిన వ్యవసాయ కూలీలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ మాట్లాడుతూ ఆగస్టు నుంచి చేసిన పనికి బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం కూలీలను తీవ్ర ఇబ్బందులు పెడుతుందని విమర్శించారు.





చట్టంలో 14 రోజుల కు మించి బకాయిలు ఉండకూడదని ఉన్నప్పటికీ అధికారులు చట్టాన్ని అమలు చేయకపోవడం దారుణం అన్నారు. ఒక్క నాగలాపురం మండలంలోనే ఒక్క కోటి 50 లక్షల రూపాయలు బకాయిలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే చేసిన పనులకు బకాయిలు విడుదల చేయాలని కోరారు. వెంకటగిరి మండలం కలపాడు రెవెన్యూ 1440 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెట్లూరు పేదలు కు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరారు. కెవిబి పురం మండలం ఎగువపూడి గ్రామంలో అక్రమంగా ఏర్పాటు చేస్తున్న క్వారీని తక్షణమే రద్దుచేసి సమీప గ్రామాల రైతులు మేత బీడిగా ఉపయోగించుకోవాలని కోరుతున్నారని కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. పుత్తూరు పట్టణం జ్యోతిబసు నగర్ లో పేదలు ఇంటి పట్టాల కొరకు గత పది సంవత్స రాలుగా బేస్ మెట్లు వేసి ఆందోళన చేస్తున్నారని వారికి తక్షణమే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నారాయణవనం మండలం వెత్తల తడుకు దళితులకు సాగులో ఉన్న భూమికి పట్టాలి అవ్వాలని కోరారు, ఫారెస్ట్ వారి దౌర్జన్యం ఆపాలని కోరారు. నాగలాపురం మండలంలో అకారణంగా మధ్యాహ్నం భోజనం కార్మికరాలను తొలగించారని ఆమె తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ప్రాంతీయ కార్యదర్శి వెంకటేష్, నాగలాపురం మండల కార్యదర్శి మురుగేష్, కెవిబిపురం మండల కార్యదర్శి శంకరయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు అముదా, నాగలాపురం మండల నాయకులు దినమని, వెంకటగిరి నాయకులు చంగయ్య తదితరులు పాల్గొన్నారు

# గత వైసిపి పాలకులు ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారు

- కూటమి ప్రభుత్వం రాకతో ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుంది
- కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుంది
- అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ కూటమి ప్రభుత్వం అందిస్తుంది : ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి ,తిరుపతి రూరల్

రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉంది అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. అందులో భాగంగానే అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం. చంద్రగిరి నియోజకవర్గ తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట గ్రామంలో అన్నదాత సుఖీభవ ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. ముందుగా మల్లంగుంట గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి మహిళలు హారతులు పట్టి... తిలకం దిద్ది ఘన స్వాగతం పలికిన మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, రైతులు. ఎన్నికల సమయంలో రైతులకు సంవత్సరానికి 20 వేలరూపాయలు విడతల వారీగా ఇస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం. 14 వేల రూపాయలను ఆగస్టు, నవంబర్ లో రెండు విడతలుగా రైతుల ఖాతాలో జమ చేసిన కూటమి ప్రభుత్వం. స్వయంగా లబ్ధిదారులైన రైతుల ఇంటి వద్దకు వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం గురించి వివరించిన ఎమ్మెల్యే రైతన్న జీవితాలలో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వం ప్రథమ లక్ష్యం.పార్టీ మూల సిద్ధాంతంలో రైతు సంక్షేమం ఉంది... పార్టీ జెండాలో నాగలి గుర్తు ఉంది........ కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుంది. అన్నదాత సుఖీభవ పథకం రానివారు సంబంధిత అధికారుల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకొని నిబంధనలు పాటిస్తే తప్పక వస్తుందని తెలిపారు. పాస్ బుక్కు ,ఆధార్ కార్డు మరియు ఆధార్, బ్యాంకు ఖాతాకు కచ్చితంగా అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. సంక్షేమ పథకాన్ని రైతులకు వివరించడంతోపాటుగా గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట గ్రామంలో అన్నదాత సుఖీభవ ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ముందుగా మల్లంగుంట గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికిన మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు రైతులు. ఎన్నికల సమయంలో రైతులకు సంవత్సరానికి 20 వేలు విడతల వారీగా ఇస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం. 14 వేల రూపాయలను ఆగస్టు, నవంబర్ లో రెండు విడతలవారీగా రైతుల ఖాతాలో జమ చేసిందని తెలిపారు. ఇంటి ఇంటి వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం గురించి రైతులకు వివరించిన ఎమ్మెల్యే .... పార్టీ మూల సిద్ధాంతంలో రైతు సంక్షేమం ఉంది... పార్టీ జెండాలో నాగలి గుర్తు ఉంది........ కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకంలో అర్హులైన 26062 మంది రైతులకు 17.61 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. సాదారణ రైతు కుటుంబం నుంచి బయటకు వచ్చి రాజకీయంలో తనదైన శైలిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రైతుల కష్టాలు తెలుసునని ....కష్టకాలంలో రైతులను ఆదుకునే దిశగా ముందుచూపుతో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అందులోభాగంగా పలు దఫాలు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి వారిని ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతు కష్టాలను చూసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ...... మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున కేజీకి 8 రూపాయలు చొప్పున రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది. రైతులకు సబ్సిడీ వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు, గోకులం షెడ్లు,యూరియా, విత్తనాలు, సెనగకాయలు, డ్రిప్పు పైపులు, ఇతర వస్తువులను సబ్సిడీ ద్వారా రైతులకు కూటమి ప్రభుత్వం అందించిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ పథకం అందని రైతులు తప్పనిసరిగా నిబంధనలు పాటిస్తూ ఆధార్, బ్యాంకు ఖాతాకు మరియు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డుకు అనుసంధానం చేసుకోవాలని కోరారు. సంక్షేమ పథకాన్ని రైతులకు వివరించడమే కాకుండా గ్రామంలోని పలు సమస్యలపై ఆరా తీసి రోడ్డు సమస్య ఉందని తెలుసుకొని ఒక కోటి 50 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.









# శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ లోనికి వెళ్లాలంటే రోగులకు చాలా ఇబ్బంది

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ లోనికి వెళ్లాలంటే రోగులకు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రతి నిత్యం ఏరియా హాస్పిటల్ కు వైద్య సేవల నిమిత్తం, అనేక మంది రోగులు, వస్తుంటారు. వీరిలో ఎమర్జెన్సీ కేసులు, గర్భవతులు, వృద్ధులు, దివ్యాంగులు వస్తుంటారు. హాస్పిటల్ లోపల టైల్స్ వేసి చాలా బాగున్నది కానీ లోనికి పోవాలంటే ప్రధాన గేటు ముందర హాస్పిటల్ కట్టినప్పుడు ఏర్పాటు చేసిన పైపులు దెబ్బతిని ఉన్నాయి. ఆవులు, ఇతర జంతువులు లోనికి పోకుండా ఇనుప పైపులు ఏర్పాటు చేసి ఉన్నారు. వాటి పరిస్థితి ప్రస్తుతం విరిగి ఆ దారి దాటాలంటే గగనంగా ఇబ్బందిగా విరిగిపోయిన పైపులు గుచ్చుకొనే ప్రమాదం, తగులుకొని పడిపోయే ప్రమాదం కనిపిస్తున్నది. దీనిని వెంటనే మరమ్మత్తులు చేసి వచ్చిన రోగులకు, వారికి తోడు వచ్చిన వారికి ప్రమాదము జరగకుండా మరమ్మత్తులు చేయించగలరని హాస్పిటల్ కి వచ్చే రోగులు కోరుచున్నారు...



## నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నగరి నూతన సిఐ మల్లికార్జున్ రావు



ప్రజాభూమి ప్రతినిధి – నగరి

ఎమ్మెల్యే భాను ప్రకాష్ని నగరి నూతన సిఐ మల్లికార్జున్ రావు సోమవారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సిఐ మల్లిఖార్జున్ రావుతో మాట్లాడుతూ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మొగళ్లపాలెం గ్రామంలో చంద్రన్న విద్యుత్ వెలుగులు ప్రారంభం

## ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి.గిరిధర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు రూరల్

నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని మొగళ్ల పాలెం గ్రామంలో చంద్రన్న విద్యుత్ వెలుగులు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి.గిరిధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కాటంరెడ్డి.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికలు లేనివేళ అభివృద్ధి కార్యక్రమాల సాధన మరియు ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేస్తా అని అన్నారు. మొత్తం 26 ప్రాంతాలలో 3 ఫేజ్ కరెంటు పనులు జరిగాయి. వాటిలో 19 ప్రాంతాలలో పనులు పూర్తి స్థాయిలో పూర్తయ్యాయి. మిగిలిన 7 ప్రాంతాలలో పనులు పూర్తయి, ఛార్జింగ్ దశలో ఉన్నాయి. వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తాం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తునందుకు నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, నెల్లూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మెన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మెన్ రాపూరు చంద్రశేఖర్, జడ్పీ కో – ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, ఎంపీటీసీ రాపూరు.చెంచమ్మ, ఉప సర్పంచ్ చల్ల.నరసయ్య, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంఛార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ జలదంకి సుధాకర్, టిడిపి నాయకులు మన్నవరపు భాస్కర్, అన్నం సుధాకర్ గౌడ్, మన్నవరపు సుధాకర్, మన్నవరపు.నరసయ్య, ఉబ్బల. పెంచలయ్య, బిరుదోలు పెంచలయ్య, కీలుకుప్పు శ్రీనివాసులు, కీలుకుప్ప.సునీల్, కీలుకుప్ప. మస్తానయ్య, భాస్కర్, కమలాకర్, ఏసుపోగు.నాగరాజు, నాగార్జున, బాబులు, రాజయ్య, వెంకట సుబ్బయ్య, అరెద్దుల.మని, పెళ్లూరు.రవీంద్ర, ఆర్.వెంకయ్య, బండి.వెంకట రమణయ్య, శ్రవణ్ కుమార్, విజయ్ కుమార్, సునీల్, కిష్టయ్య, పి.వేణు, ఉంటా.శివయ్య, దయాకర్, ప్రసన్న, చైతన్య, బట్టా కార్తీక్, తిప్పన. కామాక్షయ్య, వెంకటేశ్వర్లు, తిరుపాల్, వెంకటేశ్వర్లు, సురేష్, మాతంగి సురేష్, తదితరులు పాల్గొన్నారు...



# క్రీడల్లో అధ్యాపకుల ప్రతిభ

ప్రజాభూమి ప్రతినిధి – నగరి

శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం పరిధిలోని కళాశాలలు, విశ్వవిద్యాలయం బోధనా సిబ్బందికి జరిగిన క్రీడా పోటీల్లో స్థానిక నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ప్రతిభ కనబరచి పలు పోటీల్లో విజేతలుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ తెలిపారు. త్రో బాల్ నందు అధ్యాపకురాలు డా.ఇందిరా ప్రియదర్శిని, డా. అరుణ కుమారి విజేతలుగాను, బాల్ బ్యాడ్మింటన్ నందు రన్నరప్ గా నిలిచారన్నారు. టెన్నిస్ విభాగంలో సింగిల్స్ విజేతగా డా. భాస్కర రాజు నిలిచారన్నారు. సోమవారం విజయం సాధించిన అధ్యాపకులను ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు అభినందించారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

మంగళవారం 25 నవంబర్ 2025


## రాయల చెరువు ముంపు గ్రామాల్లో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**– మత్స్య కార్మికులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలి**
**– ప్రభుత్వ జూనియర్ కళాశాల కు ప్రహరీ నిర్మించాలి**
**– జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ను కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం





కేవిబి పురం మండలం లోని పెద్ద రాయల చెరువు వరద బాధిత గ్రామాల్లో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ను కోరారు.సోమవారం ఎమ్మెల్యే ఆదిమూలం తిరుపతి లోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని సత్యవేడు నియోజకవర్గంలోని సమస్యలను కలెక్టర్ వెంకటేశ్వర్లు కు విన్నవించారు.ఈ మేరకు తన నియోజకవర్గంలో సుమారు 320 మంది మత్స్య కార్మికులకు వరద సాయం క్రింద బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు.నారాయణవనంలో 20 మంది చేనేత కార్మికులకు బియ్యం పంపిణీ పెండింగ్ ఉందని, త్వరగా వారికి కూడా పంపిణీ చేయాలని ఎమ్మెల్యే కోరారు.అలాగే నియోజకవర్గంలో రేషనలైజేషన్ పేరిట రద్దు చేసిన పాఠశాలను పునః పరిశీలించాలని ఎమ్మెల్యే ఆదిమూలం కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.పిచ్చాటూరు జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మించాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరగా, రూ.35 లక్షలతో ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారికి సూచించారు.తన వినతులకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

**సత్యవేడు – మదనపల్లి బస్సును పునరుద్ధరించండి :** సత్యవేడు – మదనపల్లి బస్సును పునరుద్ధరించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరుపతి ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ను కోరారు.పదిరోజుల్లో సత్యవేడు – మదనపల్లి బస్సును పునరుద్ధరించాలని సత్యవేడు డిఎంకు రీజనల్ మేనేజర్ సూచించారు.

## తిరుచానూరులో కనిపించకుండా పోయిన 2ఏళ్ల దాన్వినీ గంటలోనే పట్టుకున్న పోలీసులు

### పుష్కరిణి దగ్గర గుర్తించి తల్లిదండ్రులకు అప్పగింపు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించడానికి తల్లిదండ్రులతో కలిసి వచ్చిన రెండేళ్ల దాన్వి కనిపించకుండా పోయిన ఘటనలో తిరుపతి జిల్లా పోలీసులు అత్యంత వేగంగా స్పందించి కేవలం గంట వ్యవధిలోనే బాలికను సురక్షితంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. వియత్నం కాలనీ, కొత్త గుమ్మిడిపూడి, తిరువళ్లర్ జిల్లాకు చెందిన దాన్వి భక్తుల రద్దీలో కనిపించకుండా పోవడంతో వెంటనే ఆందోళన చెందిన తల్లిదండ్రులు తిరుపతి కమాండ్ కంట్రోల్‌కు సమాచారం అందించారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు కమాండ్ కంట్రోల్ సీసీ కెమెరాల పర్యవేక్షణతో ప్రత్యేక శోధన బృందాలు ఏర్పాటు చేయగా టెక్నికల్ టీమ్ సహకారంతో పుష్కరిణి పరిసరాల్లో బాలికను గుర్తించారు. వెంటనే భద్రతగా స్వాధీనం చేసుకుని తల్లిదండ్రుల వద్దకు చేర్చడంతో వారు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల భద్రత తమకు అత్యున్నత ప్రాధాన్యతేనని ఎస్పీ పేర్కొంటూ ఎవరైనా కనిపించకుండా పోయిన సంఘటనలు జరిగిన వెంటనే 112 లేదా కమాండ్ కంట్రోల్‌కు సమాచారమివ్వాలని జిల్లా పోలీసులు ప్రజలకు సూచించారు...

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి. కోదండయ్య

ప్రజాభూమి ప్రతినిధి – నగరి




కార్మికులు దశాబ్దాల పాటు వీరోచత పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాసేందుకు దుర్మార్గంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి. కోదండయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ పట్టణ నాయకులు మురళి, శేఖర్ అధ్యక్షతన బస్టాండు ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్ తీసుకురావడానికి ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో ఒక్క ప్రభుత్వ రంగ పరిశ్రమలు కూడా తీసుకొని రాలేదని గత ప్రభుత్వాల కాలంలో వేలాది ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్పొరేట్ సంస్థలైన అంబానీ, ఆదానీలను ప్రభుత్వ రంగసంస్థలను ప్రైవేటు పరంచేసి అప్పగించేందుకే ప్రయత్నిస్తోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వేలన్, ఎఐటీయూసీ నాయకులు రాజేంద్ర భాష, అహ్మద్ , శిరావుద్దీన్, సతీష్, సురేష్, యేసయ్య పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

### మండల విద్యాశాఖ అధికారి ముని.సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని నిస్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంను ఎంఈఓ సోమవారం మధ్యాహ్నం ఎంఈఓ – 2 ముని సుబ్రహ్మణ్యం అకస్మాత్తుగా పర్యటించారు. విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యత, వంటశాల పరిశుభ్రత, దినసరి మెనూ అమలు వంటి అన్ని అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.ఈ పర్యటన అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో ఎండీఎం పథకం కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల నాణ్యత పై ఎలాంటి రాజీపడకుండా పాఠశాలలు మరింత శ్రద్ధ చూపాలి అని సూచించారు. వంట సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు కూడా ఆయన అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది ఈ పర్యటనను అభినందిస్తూ..విద్యార్థుల భోజన నాణ్యతను ఇంకా మెరుగు పరచేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు...

## వ్యవసాయానికి పూర్వ వైభవం..అన్నదాతకు ఆనందం

### -పంచసూత్రాలతో రైతన్నా మీకోసం

ప్రజాభూమి ప్రతినిధి – వెంకటాచలం



తిరుపతి జిల్లా వెంకటాచలం మండలం కనుపూరులో రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. కనుపూరులో పొలాలను పరిశీలించడంతో పాటు రైతులతో ముఖాముఖి నిర్వహించిన సోమిరెడ్డి. మీడియాతో మాట్లాడుతూ.. అప్పుడూ..ఇప్పుడూ రైతుల గురించి ఆలోచించేది చంద్రబాబు నాయుడే. వైసీపీ పాలనలో కీలకమైన పథకాలన్నింటిని మూలనపెట్టి ఏకంగా వ్యవసాయ శాఖనే మూతేశారు. అన్నదాతల కోసం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మరో కార్యక్రమం చేపట్టింది. రైతన్నా మీకోసం పేరుతో ఈ రోజు నుంచి 29వ తేదీ వరకు రైతులకు వివిధ అంశాల పై అవగాహన పెంచే కార్యక్రమాలు జరగనున్నాయి. వచ్చే ఐదేళ్లలో ఐదు విధానాలతో కార్యాచరణ రూపకల్పన జరిగింది.నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ధర కల్పన తదితర లక్ష్యాలతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుంది. వైసీపీ ప్రభుత్వం మూలనపెట్టేసిన బిందు తుంపర్ల సేద్యం మళ్లీ ప్రారంభమైంది. నేను వ్యవసాయ శాఖ మంత్రిగా వ్యవహరించిన సమయంలో 2017 – 18కి గాను బిందు తుంపర్ల సేద్యంలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.అప్పట్లో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయానికి ఎంతో ప్రోత్సాహం అందించాం. వైసీపీ పాలనలో బిందు తుంపర్ల సేద్యంతో పాటు యాంత్రీకరణ, సూక్ష్మ పోషకాల పంపిణీ తదితర పథకాలన్నింటిని పడుకోబెట్టేశారు. పీఎం కిసాన్ పథకంలో కేంద్రప్రభుత్వం ఏడాదికి రూ.6 వేలు ఇస్తోంది అని అన్నారు.జగన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు రైతు భరోసాగా రూ.7,500 కలిపి రూ.13500 ఇచ్చారు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నదాత సుఖీభవ పథకంలో రూ.6 వేలకు రూ.14 వేలు కలిపి రూ.20 వేలు అందిస్తున్నాం అన్నారు. వ్యవసాయ మంత్రిగా వ్యవహరించిన సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యే కాకాణి రెండేళ్లలో ఏ రోజూ రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో నేను రెండేళ్లు, వైసీపీ పాలనలో కాకాణి రెండేళు వ్యవసాయ శాఖ మంత్రులుగా పని చేశాం అన్నారు.ఎవరి హయాంలో వ్యవసాయ పథకాలకు ఎంతెంత ఖర్చుపెట్టామో రైతులకు తెలుసు అని అన్నారు. వేం ఒక్కో పథకానికి ఎంత ఖర్చుపెట్టామో లెక్కలతో సహా చెప్పగలం..వైసీపీ నేతలకు చెప్పుకోవడానికి ఏమీ లేదు అని అన్నారు. నేను వ్యవసాయ శాఖ మంత్రిగా రాష్ట్రంలో 23,500 మంది రైతులకు రైతురథాలు, ట్రాక్టర్లు, సబ్సిడీ పై అందించాం అని అన్నారు. కాకాణి వ్యవసాయ శాఖ మంత్రిగా ఎంత మంది రైతులకు ట్రాక్టర్లు ఇచ్చారో చెప్పగలరా..2014–19 మధ్య వ్యవసాయ యాంత్రీకరణకు మన జిల్లాలో మొదటి సంవత్సరంలో రూ.14.80 కోట్లు, రెండో సంవత్సరం రూ.11 కోట్లు మూడో సంవత్సరం రూ.13.57 కోట్లు, నేను మంత్రి అయ్యాక నాలుగో సంవత్సరం రూ.23 52 కోట్లు, ఐదో సంవత్సరం రూ.52 కోట్లు ఒక్క నెల్లూరు జిల్లలోనే ఖర్చుపెట్టాం అని అన్నారు. ఆ సమయంలో వ్యవసాయ పరంగా ప్రతి అంశంలోనూ చంద్రబాబు నాయుడు సహకారంతో రికార్డులు సృష్టించాం. రాయలసీమలో ఉద్యాన పంటలు ఎండిపోతున్న పరిస్థితుల్లో 80 శాతం సబ్సిడీతో ట్యాంకర్లతో తోటలు కాపాడాం. బీపీటీ ధాన్యం విరుగులు వస్తే ఒక్క నెల్లూరు జిల్లా రైతులకు క్వింటాకు రూ. 210 బోనస్ ఇప్పిస్తూ అర్ధరాత్రి జీవోలు ఇచ్చాం. మిర్చి రైతులకు క్వింటాలుకు రూ.1500 బోనస్ ఇప్పించాం. రైతులకు సాగునీటికి ఇబ్బంది లేకుండా మా నాయకులు మంజూరైన పనులతో పాటు అదనంగా కొన్ని కాలువలు కూడా బాగు చేసేశారు. ఎవరి హయాంలో కాలువల పనులు ఏ విధంగా జరిగియో రైతుల్లోకి వెళ్లితే చెబుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు రైతులు పాల్గొన్నారు...

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

### -మాజీ ఎంపీపీ డి మిందు మాధవి

- సంక్షేమము అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం.
- రైతుల పక్షపాతి సీఎం నారా చంద్రబాబు నాయుడు
- సింగల్ విండో చైర్మన్ జనార్దన్ చౌదరి

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం





అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మాజీ ఎంపీపీ డి బిందు మాధవి అన్నారు. సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు అన్నదాత సుఖీభవ రెండో విడత నగదు విడుదలపై రామ చంద్రపురం మండలంలోని అన్ని గ్రామాలలో స్థానిక టిడిపి నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, వైసీపీ నాయకుల విమర్శలను లెక్కచేయకుండా ప్రజా సంక్షేమము అభివృద్దే లక్ష్యంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు రెండు విడతలరూ.14 వేల రూపాయలను రైతుల ఖాతాలోకి జమ చేశారని గుర్తు చేశారు. అర్హులైన వారికి ఎవరికైనా అన్నదాత సుఖీభవ నగదు జమ కాకుండా ఉంటే వ్యవసాయ శాఖ హెల్ప్ డస్క్ కు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు. సింగిల్ విండో చైర్మన్ సి జనార్దన్ చౌదరి ఇంటింటి ప్రచారంలో అన్నదాత సుఖీభవ వర్తించని రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ..... ప్రజా సమస్యల పరిష్కరిస్తూ..... చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు, వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు, ఎరువులను ప్రభుత్వం సకాలంలో రైతులకు అందించి ఆదుకుంటున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చేకూరి జనార్దన్ చౌదరి, సి వెంకట ప్రసాద్, కోరా హరి ప్రసాద్, లెక్కల మహేష్ నాయుడు, దినేష్ నాయుడు, బాదురు కోటేశ్వర్ రెడ్డి, సుగుణమ్మ, రాజేష్, భూపతి రెడ్డి, జగదీష్, వ్యవసాయ శాఖ అధికారిణి పి మమత స్థానిక నాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

## రైతులకు అండగా నిలబడతాం - ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమి ప్రతినిధి – నగరి





రైతులకు అండగా నిలబడతామని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అన్నారు. సోమవారం నగరి రూరల్ మండలంలోని మిట్టపాలెం పంచాయతీలో వున్న చిన్నతాంగెల్ గ్రామంలో రైతన్నా–మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి సందేశ పత్రాన్ని అందజేసి రైతులకు కూటమి ప్రభుత్వం అందజేస్తున్న వ్యవసాయ శాఖ పథకాలను వివరించారు. అలాగే రైతులు ఎదుర్కొంటూ వున్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ద్వారా రైతులను ఆదుకుంటున్నామన్నారు. గ్రామస్థులు తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను అక్కడికి రప్పించి అత్యవసర ప్రతిపాదనను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి కవిత. ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ కోఆర్డినేటర్ జిల్లా ఏరువాక కేంద్రం డాక్టర్ రామకృష్ణారావు. డిప్యూటీ ఎంపీడీవో బాబు, అగ్రికల్చర్ ఏఈఓ రాఘవేంద్ర. పీఏసీఎస్ అధ్యక్షులు బాలాజి. వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ సురేష్ బాబు. సూపర్వైజర్ లక్ష్మీ ప్రసాద్. డెరెక్టర్ గాలి లక్ష్మి. యార్డ్ అసిస్టెంట్ బాలవర్ధరాజు. నగరి రూరల్ యూత్ ప్రెసిడెంట్ గుణశేఖర్. రూరల్ వైస్ ప్రెసిడెంట్ సెల్వమణి. టిడిపి నాయకులు దయాలెన్.కన్నివేల్ రాజ్. జయ రామ. పి రాజేంద్ర. పురుషోత్తం. నాగప్ప. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యులకు పవన్ భరోసా 5 లక్షల ప్రమాద బీమా చెక్కులను అందజేత

### ఎమ్మెల్సీ నాగబాబుకు కృతజ్ఞతలు -జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిన్నతోటి.నాగరాజు

ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట



జనసేన క్రియాశీలక సభ్యులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అండగా ఉన్నారని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిన్న తోటి నాగరాజు స్పష్టం చేశారు. రాష్ట్రంలో వేరు వేరు ప్రమాదాలలో మృతి చెందిన జనసేన క్రియాశీలక సభ్యులకు తాడేపల్లిలో 5 లక్షల ప్రమాద బీమా చెక్కులను జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నాగబాబు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నతోటి నాగరాజు మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పాలన జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు అందరూ సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు జనసేన పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ అండగా ఉన్నారని ఆనందని వ్యక్తం చేశారు. మండలంలో జనసేన పార్టీ బలోపేతం చేయడంతో పాటు రానున్న స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ గ్రామస్థాయిలో నుండి బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండలం జనసేన పార్టీ నుంచి పట్టణ నాయకులు మహబూబ్ బాషా, మండల కార్యదర్శి చెందిలి గోవర్ధన్ మరియు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## రైతుల పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా గూడూరు శాసనసభ్యులు పాశిం.సునీల్ కుమార్ ఆదేశాల మేరకు రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కోట మండలం కొక్కుపాడు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు పలగాటి. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో ప్రభుత్వం నుండి లబ్ధిపొందిన అన్నదాత సుఖీభవ రైతులను కలసి రైతన్న సేవలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వారికి వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు పంట వేసేందుకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ఇప్పటికే రెండు విడతలు నగదును రైతులకు అందజేయడం జరిగిందన్నారు. రైతుల పక్షపాతి ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఇంత మంచి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కూటమి ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి. ఏ.ఎం.సి. చైర్మన్ మ్రి.ప్రమీల, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్, తిరుపతి జిల్లా రైతు విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, కోట బిట్ వన్ ఎంపీటీసీ దారా.సురేష్, కొత్తపాలెం ఎంపీటీసీ యానాటి.నారాయణ, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్, పలగాటి.జితేందర్ రెడ్డి, సిద్దపరెడ్డి.పోలమ్మ, మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి, మస్తాన్ భాషా, పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# సంఘటన్ శ్రీజన్ అభియన్‌లో భాగంగా సంస్థాగత నిర్మాణ వేగం

## - ఏఐసీసీ పరిశీలకురాలు సుధా రామకృష్ణన్‌కు ఘన స్వాగతం శ్రేణుల్లో ఉత్సాహం





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత బలోపేతం లక్ష్యంగా సుంఘటన్ శ్రీజన్ అభియన్ కార్యక్రమం భాగంగా ఏఐసీసీ పరిశీలకురాలు, తమిళనాడు ఎంపీ సుధా రామకృష్ణన్ పర్యటించారు. డీసీసీ బాలగురవం బాబు అధ్యక్షతన నియోజకవర్గ సమన్వయకర్త తలాపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఆమెకు స్థానిక నేతలు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుధా రామకృష్ణన్ మాట్లాడుతూ..పార్టీ శ్రేణులు గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయివరకు మరింత క్రమశిక్షణతో పని చేయాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలం సంస్థాగత నిర్మాణంలోనే ఉంది. శక్తివంతమైన బూత్ కమిటీలు పార్టీ విజయానికి పునాది. నాయకత్వం చెప్పిన దిశలో ప్రతి కార్యకర్త ప్రజలకు చేరాలి వారి సమస్యలను పరిష్కరించాలని పేర్కొనారు. నియోజకవర్గం మొత్తం కాంగ్రెస్ సిద్ధాంతాలతో ముందుకు సాగే విధంగా బలోపేతం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు మదన్ మోహన్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, మురళి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జ్యోతీశ్వర్ నాయక్, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నాయకుల ఫయాజ్, ఎల్.ఎస్.యు.వై జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ, కేకేసి జిల్లా అధ్యక్షులు బి.చిరంజీవులు, మైనారిటీ ఉపాధ్యక్షులు రాజిక్, కేకేసి ఉపాధ్యక్షులు కృపానందం, జిల్లా కార్యదర్శి ఇళయరాజా, ఎం.కే మనీ, మండల అధ్యక్షులు తిరుమల, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, తొట్టంబేడు మండల నాయకులు కామి.నాగరాజు, మహిళ నాయకురాలు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్మెంట్ డ్రైవ్




ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్మెంట్ డ్రైవ్ అత్యంత విజయవంతంగా పూర్తయింది. ప్రముఖ సంస్థలు క్యాంపస్ను సందర్శించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో ప్రధానంగా పాల్గొన్న సంస్థలు, ష్నీడర్ ఎలక్ట్రిక్, అశోక్ లేలాండ్, ఏ.టి.సి, టాటా అడ్వాన్స్ సిస్టమ్స్, టాటా ఎలక్ట్రానిక్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు పాల్గొని రాత పరీక్షలు, టెక్నికల్ రౌండ్లు, హెచ్ఆర్ ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థుల్ని ఎంపిక చేశాయి. ఈ కార్యక్రమంలో గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, నెల్లూరు నుంచి మొత్తం 395 మంది విద్యార్థులు వివిధ కంపెనీలలో ఎంపిక కావడం కళాశాలకు ఎంతో గర్వకారణం. కళాశాల మేనేజ్ మెంట్ డైరెక్టర్ వినయ్ మరియు డైరెక్టర్ డాక్టర్ దత్తాత్రేయ శర్మ, మాట్లాడుతూ.. మా విద్యార్థులు చూపించిన నైపుణ్యాలు, ప్రతిభ నిజంగా ప్రశంసనీయమైనవి. పరిశ్రమలకు సరిపడ నైపుణ్యాలను అందించడంలో కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుంది. ఇలాంటి మరిన్ని అవకాశాలను విద్యార్థులకు అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము అని తెలిపారు. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ పట్ల రిక్రూట్మెంట్ టీమ్స్ ప్రశంసలు వ్యక్తం చేశాయి. గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విశ్వక్సేన రెడ్డి, మాట్లాడుతూ..ప్లేస్మెంట్ డ్రైవ్ కి సెలెక్ట్ అయిన విద్యార్థులని అభినందించారు. భవిష్యత్లో మరిన్ని ప్రముఖ కంపెనీలను ఆహ్వానించి ఇంకా ఎక్కువ అవకాశాలు కల్పించడానికి కళాశాల ప్రయత్నిస్తుంది అని తెలియజేశారు. ప్లేస్మెంట్ అధికారులు డాక్టర్.రాజేష్ రెడ్డి, వి.సందీప్ రెడ్డి, వివిధ విభాగపు అధ్యాపకులు మరియు నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు...

# మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆస్పత్రికి తరలించిన అధికారులు-జైల్లో ఆరోగ్య సమస్యలు తీవ్రం



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో శుక్రవారం అత్యవసరంగా విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లిక్కర్ స్కాం కేసులో అరెస్టై కొంతకాలంగా విజయవాడ జిల్లా జైల్లో ఉన్న చెవిరెడ్డి గత కొన్ని నెలలుగా వేరికోస్ వెయిన్స్ సమస్యతో బాధపడుతున్నప్పటికీ, సరైన వైద్యం లేకపోవడంతో ఆరోగ్య పరిస్థితి అకస్మాత్తుగా విషమించినట్లు సమాచారం. జైలు అధికారుల నిర్లక్ష్యం, కనీస వైద్య సౌకర్యాలు కూడా అందకపోవడం వల్ల ఆయన ఆరోగ్యం మరింత దెబ్బతిందని పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర అస్వస్థతకు గురైన చెవిరెడ్డిని పరిస్థితిని పరిశీలించిన జైలు వైద్యులు వెంటనే ఆస్పత్రికి తరలించడం అవసరమని నిర్ణయించడంతో ఆయనను ప్రభుత్వ ఆస్పత్రి అత్యవసర విభాగానికి మార్చారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న చెవిరెడ్డి ఆరోగ్య పరిస్థితి పై అభిమానులు, వైయస్ఆర్‌సీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జైల్లో ఉన్న ఖైదీలకు కనీస వైద్యం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు...

# సి కె పల్లి లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

కూటమి ప్రభుత్వం పేదలకు, బడుగు బలహీన వర్గాలకు దూరం చేసే ఆలోచనలో వైద్య విద్య ప్రైవేటీకరణ చేసి ధనవంతులకు కొమ్ముకాస్తుందని రామచంద్రపురం మండల విద్యార్థి విభాగ అధ్యక్షులు ఎం యశ్వంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రామచంద్రాపురం మండలంలోని సికె పల్లి పంచాయతీ కాళేపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, చంద్రగిరి వైకాపా ఇన్చార్జ్ మోహిత్ రెడ్డి, వైకాపారాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి సమన్వయంతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా విజయవంతం చేయబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు మంజుల సిద్ధముని రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు , భాస్కర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రూప సుందర్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సుధాకరయ్య, దాము, నారాయణ , మహేష్ రెడ్డి, ప్రసాద్ ఆచారి, దాము రెడ్డి, మోహన్,. చందు, ఢిల్లీ, .జగదీష్, రమేష్ ఆచారి, మహేష్ తదితరులు సంతకాల సేకరణ లో చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముఖ్య పాత్ర పోషించారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల వినతి పత్రం



ప్రజాభూమి ప్రతినిధి
– గూడూరు టౌన్


తిరుపతి జిల్లా గూడూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చెల్లా.మోహన్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గ దివ్యాంగుల విభాగ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తమ పరిధిలో ఉన్న వివిధ రకాల దివ్యాంగుల సమస్యలను జిల్లా అధికారులకు వివరించి పరిష్కారం కోరారు. ఈ సందర్భంగా నాయకులు జిల్లాలోని దివ్యాంగుల సమస్యల పై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. 2023, 2024, 2025 మార్చి నెలలకు సంబంధించి దివ్యాంగులకు కేటాయించాల్సిన ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించడం, దివ్యాంగుల కుటుంబాలకు ఏపీ డీ.ఎస్పీ.డీసీ.ఎల్ ద్వారా ఉచితంగా విద్యుత్ సదుపాయం అందించాలని కూడా వినతిలో పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని నేతలు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు...



# రైతన్న మీకోసం ఐదు సూత్రాలు

## మార్కెట్ కమిటీ చైర్మన్ రంగనేని.చెంచయ్య నాయుడు





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల.వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు రైతన్న మీకోసం ఐదు సూత్రాల కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గం, శ్రీకాళహస్తి మండలం, అక్కుర్తి గ్రామ సచివాలయం పరిధిలో అధికారులు నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించిన ప్రకారం కూటమి ప్రభుత్వం ఏ విధంగా రైతులకు ఐదు సూత్రాలనే వాటిని వివరించి రైతులకు ఐదు సూత్రాలైన నీటి లభ్యత లాభసాటి పంటల విధానం అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వ మద్దతు అని ఐదు అంశాల పై అవగాహన కల్పించిన అదేవిధంగా అన్నదాత సుఖీభవ తదితర కార్యక్రమాల గురించి వివరించిన శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు. కాపుగున్నేరి. సహకార బ్యాంకు ఛైర్మన్ బతిరెడ్డి, శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్షింతల కృష్ణ యాదవ్, మాజీ పార్టీ అధ్యక్షుడు కామేష్ యాదవ్. వ్యవసాయ అధికారులు రమేష్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, పార్టీ నాయకులు జగన్నాథం నాయుడు, రేవిళ్ళ రమేష్, జగదీష్ రెడ్డి, కృష్ణమ నాయుడు, రమేష్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, సుదర్శన్ రెడ్డి, సతీశ్, నరసయ్య, శివ, కృష్ణమనాయుడు, మణి గంగయ్య, బాబు సురేష్, బీజేపీ నాయకుడు, నాగరాజు, నేతలు పాల్గొన్నారు...

# వెంకటరామపురంలో రైతన్న మీకోసం కార్యక్రమం ..!



ప్రజాభూమిప్రతినిధి,
చంద్రగిరి:

నియోజకవర్గం పరిధిలోని, పాకాల మండలం, పెద్దరామాపురం గ్రామ పంచాయతీ, వెంకటరామపురంలో రైత న్న మీకోసం కార్యక్రమం ను వ్యవసాయ అధికారిణి హరితకుమారి ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతన్న మీకోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు.రైతులందరి వివరాలను నమోదు చేయడం జరిగిందని,రైతులకు ప్రభుత్వం ఆదేశించిన ఐదు సూత్రాలు గురించి వివరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ లతా రెడ్డి,విలేజ్ వెటర్నరీ అసిస్టెంట్ కర్ణ,కూటమి నాయకులు పల్గుణ కుమార్,అనంతనేని బాలాజీ,మందలపు గోకుల్,మోహన్ కృష్ణ,బుజ్జి,విశ్వనాథ నాయుడు,గోపి,బుల్లి,భరత్,తదితరులు పాల్గొన్నారు.

# లారీ నిలిచిపోవడంతో భారీ ట్రాఫిక్ జామ్





ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు నిమ్మం మార్కెట్ సమీపంలో బుధవారం ఉదయం ఓ లారీ రివర్స్ చేస్తుండగా అకస్మాత్తుగా అడ్డంగా నిలిచిపోయింది. రోడ్డుకు అడ్డంగా నిలిచిన లారీ కారణంగా ఆర్టీసీ బస్సులు సహా వందలాది వాహనాలు నిలిచిపోయి.భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దాదాపు రెండు కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయిన ఘటనలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న డ్రైవర్లు మరో లారీ సాయంతో అడ్డంగా నిలిచిన వాహనాన్ని తొలగించారు. అనంతరం రోడ్డు పై వాహన రాకపోకలు మళ్లీ యథావిధిగా కొనసాగాయి. అధికారులు డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు...

# ముద్దలపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి..!



ప్రజా భూమి ప్రతినిధి , చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గం ,పాకాల మండలం, ఇరంగారిపల్లి పంచాయతీ ముద్దలపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి కింద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం పది గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది.మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 25 నుండి 30 సంవత్సరాలలోపు ఉంటుంది.పాకాల రైల్వే ఎస్.ఐ జి.ధర్మేంద్ర సంఘటన స్థలానికి వెళ్లి,పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వేటగిరిపాళెంలో రైతన్నా - మీకోసం

## – ముఖ్య అతిథిగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ



ప్రజాభూమిప్రతినిధి – దొరవారిసత్రం

దొరవారిసత్రం మండలం వేటగిరి పాలెంలో రైతన్నా – మీకొసం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు తెలుగుదేశం నాయకులు స్థానిక నాయకుడు నెలబల్లి సొసైటీ డైరెక్టర్ సంచి విజయకుమార్, సీనియర్ నాయకుడు నాగేంద్ర నాయుడు ఆధ్వర్యంలో వేటగిరిపాళెం గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం పూర్తిగా లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం మొదలుపెట్టారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసుకుంటూ, రైతుల పక్షపాతిగా రైతుల అభివృద్దె ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా సరే ప్రతి ఒక్క పథకాన్ని దిగ్విజయంగా అమలు చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శైలాకుమారి, నెలబల్లి సొసైటీ బ్యాంకు చైర్మన్ ముప్పళ్ళ శ్రీహరి రెడ్డి, డైరెక్టర్లు విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# యోగిమల్లవరం చెరువు భూమి అక్రమ కబ్జా

## -సిపిఎం కలెక్టర్‌కు ఫిర్యాదు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయితీలోని యోగిమల్లవరం గ్రామ ప్రభుత్వ చెరువు భూమి సర్వే నెం.1/1, 1/2ను కొంత మంది వ్యక్తులు యదేచ్ఛగా అక్రమంగా కబ్జా చేస్తున్న నేపథ్యంలో సిపిఎం పార్టీ నేతలు బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువు ఉనికి స్థానిక నీటి సరఫరా భూగర్భ జలాలు, పర్యావరణ సమతుల్యతకు ఎంతో కీలకమని పేర్కొన్న సిపిఎం నాయకులు, భూ కబ్జాదారులను ఆపాల్సిన అధికారులు వారికే వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల విలువ చేసే చెరువు భూమి పై ఇప్పటికే కొందరు ఇళ్లు నిర్మాణం చేసి విక్రయాలు జరుపుతున్నప్పటికీ రెవెన్యూ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. చెరువు భూమిని పూర్తిగా ఆక్రమించే ప్రయత్నాలను తక్షణమే నిలువరించి, కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను సిపిఎం ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది...

# అంగన్వాడి కేంద్రాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రేడ్ వన్ సూపర్వైజర్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ






ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం పాపనపల్లి అంగన్వాడి కేంద్రాన్ని ఆర్కేస్మికంగా తనిఖీ చేసి పిల్లల హాజరు నమోదు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ సక్రమంగా జరుగుచున్నదా లేదా పిల్లలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు లేదా పరిశీలించారు. పిల్లల ఎత్తుకు తగ్గ బరువు వయసుకు తగ్గ బరువు ఉన్నారా అని పరిశీలించారు. పిల్లల వ్యక్తిగత శుభ్రతను పరిశీలించి వారికి నాణ్యమైన భోజనంతో పాటు అంగనవాడి కేంద్రంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని ఆట పాటలతో కృత్యాలను సులభరీతిలో పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ పిల్లలకు చేపట్టిన కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ కో – కన్వీనర్ రామచంద్రయ్య అంగనవాడి టీచర్ మాధవి సహాయకురాలు జ్యోతి గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు...

# కోర్టులో ఉన్న వ్యవహారంలో తహసీల్దార్ సమస్యలు సృష్టిస్తున్నారు

## విజయపురం మండల తహసీల్దార్‌పై కలెక్టర్‌కు విజయపురం వాసుల ఫిర్యాదు




ప్రజాభూమి ప్రతినిధి – నగరి

కోర్టులో విచారణలో ఉన్న భూ తగదాల విషయంలో తహసీల్దార్ అత్యంత చొరవచూపుతూ ఒక వర్గం వారికి అనుకూలంగా చేసేందుకు వ్యవహరిస్తున్నారని మండల ఎంపీటీసీ రాజగోపాల్, రైతులు ముకుందరెడ్డి, కళైవణ్ణన్ చిత్తూరు ప్రజా ఫిర్యాదు అర్జీలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. విజయపురం మండలం బూచివానత్తం గ్రామ లెక్కదాఖలాలో సర్వే నెంబరు 74/1 వ భూములకు సంబందించి ముకుంద రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు అనేవారి మధ్య వివాదాలు ఓ.ఎస్. నెంబరు 282 మేరకు జిల్లా 3వ అదనపు కోర్టులో గడచిన 2014 డిసెంబరు నుంచి కేసు నడుస్తోందని ప్రస్తుతం ఆర్గ్యూ దశలో ఉందన్నారు. ఇలా కోర్టులో ఉన్న కేసుకు సంబందిత భూమికి విజయపురం మండల తహసీల్దార్ చంద్రశేఖర్ నాయుడు అనే వారికి అనుకూలంగా ఈ ఏడాది జూన్ 24వ తేదీన పొషషన్ సర్టిఫికేట్ మంజూరు చేశారన్నారు. ముకుందరెడ్డిని కార్యాలయానికి పిలిపించి వారికి అనుకూలమైన స్టేట్‌మెంట్ రాయించుకున్నారన్నారు. అలాగే కళైవణ్ణన్, బెంజిమెన్ అనే వారి మధ్య కోరుట్లో ఓఎస్ నెంబరు 83/2024 మేరకు కేసు నడుస్తుంటే బెంజిమెన్‌కు అనుకూలంగా కళైవణ్ణన్ నుంచి పొలం వద్దకే వెళ్లి స్టేట్‌మెంట్ తీసుకున్నారన్నారు. కోర్టులో విచారణలో ఉన్న అంశాలపై తహసీల్దార్ జోక్యం ఎక్కువగా ఉందని అతనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు నివేదించుకున్నారు.

# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, నవంబరు 25, 2025




## అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ



ప్రజాభూమి,యర్రావారిపాలెం:

రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉందని యూనిట్ ఇంచార్జ్ లు నిరంజన్, చిన్నపరెడ్డి అన్నారు.అందులో భాగంగానే కోటకాడపల్లిపంచాయతీ లో అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఎన్నికల సమయంలో రైతులకు సంవత్సరానికి 20 వేలరూపాయలు విడతల వారీగా ఇస్తామని చెప్పిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు.14 వేల రూపాయలను ఆగస్టు, నవంబర్ లో రెండు విడతలుగా రైతుల ఖాతాలో ప్రభుత్వం జామచేసింది. లబ్ధిదారులైన రైతుల ఇంటి వద్దకు వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం గురించి వివరించడం జరుగుతోందని తెలిపారు.రైతన్న జీవితాలలో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వం ప్రథమ లక్ష్యం.పార్టీ మూలసిద్ధాంతంలో రైతు సంక్షేమం ఉంది... పార్టీ జెండాలో నాగలి గుర్తు ఉంది........ కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. హార్టికల్చర్ అసిస్టెంట్ స్వప్న మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం రానివారు సచివాలయం వద్దకు వచ్చి వివరాలు తెలుసుకొని నిబంధనలు పాటిస్తే తప్పక వస్తుందని తెలిపడం జరిగింది. పాస్ బుక్కు ,ఆధార్ కార్డు మరియు ఆధార్, బ్యాంకు ఖాతాకు కచ్చితంగా అనుసంధానం చేసుకోవాలని తెలపడం జరిగింది.సంక్షేమ పథకాన్ని రైతులకు వివరించడంతోపాటుగా గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.గృహనిర్మాణానికి సంబందించినలబ్దిదారులను స్థానిక సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ మధులత అర్హతఉన్నప్రతి ఇంటికి వెళ్లి వారినుంచిఅప్లికేషన్ తీసుకుని ఆన్లైన్ చేయడం జరిగింది.అధికారులు నాయకులు ఇంటింటికి వెళ్లి సమస్య లు తెలుసుకోవడం వాటిని పరిస్కారదిశగా అడుగులు వేయడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి గ్రామకమిటీ అధ్యక్షులు వెంకటరత్నం, రైతుసంఘం డైరక్టర్ జయనరసంహులు, మదన్ మోహన్, శివ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత



రైతన్న మీకోసం కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, చైర్మన్ అమర్నాథ్ యాదవ్

ప్రజాభూమి పులివెందుల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా పులివెందుల మండలంలోని నల్లపురెడ్డి పల్లె గ్రామ సచివాలయ పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకు లు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతాం గానికి లాభాల బాట నడిపించి దిశగా వ్యవసాయం ఉద్యాన పశుసంవర్ధక మత్స్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర జీఎస్డిపిలో 35 శాతం వరకు వాటా అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ను ముందుకు నడిపించే దిశగా స్వర్ణాంధ్ర 2047 కి అనుగుణంగా మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించి 2047 నాటికి 308కోట్లు ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రజల తలసరి ఆదా యం 55 లక్షలు గా చేయాలని ప్రభుత్వా లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు.

ఇందులో భాగంగా మన రాష్ట్రం వ్యవసాయం అనుబంధ రంగాల్లో సగటున సంవత్సరానికి 10 శాతం వృద్ధిరేటు సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది అన్నారు. అదేవిధంగా రైతాంగానికి ఉన్న సమస్యలను తెలుసుకొని అందుకు అనుగు ణంగా పూర్తిస్థాయి కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని రానున్న కాలంలో రైతాంగానికి పెద్ద ఎత్తున మేలు చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని పథకాలను రైతాంగానికి అందే విధంగా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు.రానున్న ఐదు సంవత్స రాలలో రైతును రాజు ను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు విధానాలతో కార్యచరణను అమలు చేస్తున్నాయి అన్నారు. ముఖ్యంగా నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు అగ్రిటెక్, ప్రభుత్వం నుంచి సరైన మద్దతు ధర , పోటు ప్రాసెసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చే వివిధ రకాల పంచ సూత్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరిచే దిశగా వ్యవసాయ విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపట్టనుంది అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతులకు ముఖ్యంగా అన్నదాత సుఖీభవ , పీఎం కిసాన్ ద్వారా సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని లబ్ధి చేరని రైతులు కలిగి ఉండి లబ్ధి చేకూరని ఎడల మా దృష్టికి తీసుకురావాలని రైతును ఉద్దేశించి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల పంటలకు మద్దతు ధర ప్రకటించిందని దీని ద్వారా రైతులు పండించిన ఉత్పత్తులను రైతులకు ఆర్థికంగా భరోసా కల్పించే దిశగా మద్దతు ధరను సద్వినియోగం చేసుకొని రైతాంగం అధిక దిగుబడి సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక రకాల పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రైతులకు తెలిపారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది సచివాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను పర్యాటక హబ్ గా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యాచరణ

- ❖ 18.5 శాతం వార్షిక వృద్ధి రేటు లక్ష్య సాధనకు కృషి
- ❖ 563 కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)పై నిరంతర పర్యవేక్షణ
- ❖ ప్రజారోగ్యం, ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి
- ❖ ప్రత్యేక బృందాలతో నిరంతర క్షేత్రస్థాయి తనిఖీలు
- ❖ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ దిశగా అన్ని శాఖల అడుగులు
- - త్వరలో ఆంధ్రా ట్యాక్సీ మొబైల్ యాప్!
- ❖ ఒకే డిజిటల్ వేదికపై సమస్త పర్యాటక సమాచారం
- ❖ జిల్లా కలెక్టర్‌గా విజయవంతంగా ఏడాది పూర్తిచేసుకొని రెండో ఏడాదిలోకి అడుగు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రాష్ట్రంలో కీలకమైన ఎన్‌టీఆర్ జిల్లాకు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి సమస్యల పరిష్కారంతో పాటు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడంలో టీమ్ ఎన్‌టీఆర్‌తో కలిసి తనదైన పనితీరుతో గుర్తింపు సాధించారు డా. జి.లక్ష్మీశ. జిల్లాలో సేవారంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలున్న నేపథ్యంలో జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యాచరణతో ముందుకెళ్తున్నారు. ఇందులో భాగంగా టూరిజం ప్యాకేజీల వివరాలతో త్వరలో ఆంధ్రా ట్యాక్సీ మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తున్నారు. జిల్లాలో టెంపుల్ టూరిజంతో పాటు ఎకో, హిస్టారికల్ పర్యాటకానికి కూడా మంచి అవకాశాలున్నాయి. కొంత మంది యువతీయువకులను గుర్తించి గైడ్లుగా శిక్షణ కూడా ఇచ్చారు. వివిధ పర్యాటక ప్రాంతాల్లో మంచి నీటి సరఫరా, మరుగుదొడ్లు, రహదారులు వంటి ప్రాథమిక మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నారు. పర్యాటకులకు ఆంధ్రా ట్యాక్సీ యాప్ ఏకీకృత వేదికగా సేవలందించనుంది. కొత్త ఏడాదికి కొండపల్లి బొమ్మల



ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కూడా అందుబాటులోకి వస్తుంది. యోగాంధ్రలోనూ ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సారథ్యంలో రెండు ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు సాధించి యోగాంధ్ర స్ఫూర్తిని దశదిశలా వ్యాపింపజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్షలాది భక్తులు దసరా ఉత్సవాలకు తరలి వచ్చినప్పటికీ ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

**సుస్థిర ఆర్థిక వృద్ధి దిశగా..:**

స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు చేస్తున్న కృషిలో భాగంగా 18.5 శాతం ఆర్థిక వృద్ధికి కృషిచేస్తున్నారు. తలసరి ఆదాయంతో పాటు జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ)లో ప్రగతికి సమగ్ర కార్యాచరణతో పనిచేస్తున్నారు. వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 563 కీలక ప్రగతి సూచికల్లో (కేపీఐ) అభివృద్ధికి కృషిచేస్తున్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కు రానుంది. ఇప్పటికే విజయవాడ సెంట్రల్, మైలవరం నియోజకవర్గాల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులకు, జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎంఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపనలు జరిగాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి వీటి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చొరవ చూపుతున్నారు. జిల్లాలో హరిత విస్తీర్ణాన్ని పెంచేందుకు గ్రామం యూనిట్‌గా లక్ష్యాలను నిర్దేశించి.. 25 శాతం ఉన్న హరిత విస్తీర్ణాన్ని దశల వారీగా 33 శాతానికి తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది తమ కాళ్లపై తాము నిలబడటమే కాకుండా మరో పది మందికి ఉపాధి కల్పించేలా ప్రోత్సహిస్తున్నారు. ఈ సంఘాల్లోని ఫ్యాషన్ డిజైనర్ల ఉత్పత్తులతో ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేసేందుకు చొరవచూపుతున్నారు.

**ఆరోగ్యానికి, ప్రజా భద్రతకు పెద్దపీట:**

ప్రజల ఆరోగ్యానికి, ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు. ప్రతి ఆసుపత్రిలో అత్యంత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేస్తున్నారు. ఎ.కొండూరు ప్రజల చిరకాల వాంఛ అయిన పూర్తిస్థాయిలో కృష్ణాజలాలను కొత్త సంవత్సరంలో పంపిణీకి పూర్తి సన్నద్ధంగా ఉన్నారు. కిడ్నీ వ్యాధులకు అడ్డుకట్ట వేసేందుకు ఈ జల్‌జీవన్ మిషన్ ప్రాజెక్టు ఎంతో సహకరించనుంది. వ్యాధి నిర్ధారణ సేవలతో పాటు డయాలసిస్ సేవలపైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నారు. ప్రత్యేక అధికారుల బృందాలతో నిరంతరం హాస్టళ్లను తనిఖీ చేస్తున్నారు. అదేవిధంగా ప్రజా భద్రతా చర్యల్లో భాగంగా ఆలయాలతో పాటు సినిమాహాళ్లు, పెట్రోల్‌బంక్‌లు తదితరాలను ఎప్పటికప్పుడు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు.

**కొత్త ఆవిష్కరణలకు ఆర్‌టీఐహెచ్ చేయూత:**

యువతరం కొత్త ఆలోచనలను పరిశ్రమల స్థాపన దిశగా నడిపించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) చేయూతనందిస్తోంది.

ఇంక్యుబేషన్, ఆర్థిక మద్దతు, శిక్షణ, మార్కెటింగ్ ఇలా వివిధ అంశాల్లో ఎనికేపాడులోని ఆర్‌టీఐహెచ్ హబ్ స్పోక్ ఇందుకు సహాయసహకారాలు అందిస్తోంది. ఈ స్పోక్ కార్యకలాపాలపై కలెక్టర్ లక్ష్మీశ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## శివారు ప్రాంత పేదల కాలనీల ను విస్మరించిన నగర పాలక యంత్రాంగం

### మురికివాడలను అభివృద్ధి చేయాలి
### సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ

ప్రజాభూమి, కడప సిటీ:

సోమవారం కడప మున్సిపా లిటీ ఆఫీసు వద్ద జరిగిన ము రికివాడలు, శివారు ప్రాంతాల అభివృద్ధి పై జరిగిన ధర్నాలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గం నివసిస్తు న్న శివారు ప్రాంత మురికి వాడ లు,కాలనీలు దశాబ్దాల తరబ డి సిమెంట్ రోడ్లు, మురికి కాల్వలు,తాగునీటి వసతికి నో చుకోకపోవడం దారుణమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నగర ఈస్ట్ జోన్ 2 నుండి 12 వరకు, 25,26,27డివిజన్ ల,కాలనీలలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న దైనందిన సమస్యలను పరిష్కరించాలని కడ ప మున్సిపల్ కార్పొరేషన్ కా ర్యాలయం వద్ద ఆందోళన




చేప ట్టి, కమిషనర్ మనోజ్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఈస్ట్ జోన్ కార్యదర్శి బి. శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళనలో సిపిఐ నగర నాయకులు మద్దిలేటి, బ్రహ్మం, మల్లికార్జున,భాగ్యలక్ష్మి, సుబ్బరాయుడు,ఆచారమ్మ ,నరసమ్మ, మునెమ్మ, శేఖర్, రసూల్, అలీషేర్ తదితరులు పాల్గొన్నా రు


## ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే వైకాపా లక్ష్యం

### పులివెందుల వాటర్ గ్రిడ్ పథకాన్ని త్వరితగతిన పూర్తిచేయాలి
### ఆర్డీవో కు వినతిపత్రం అందజేసిన వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే వైకాపా లక్ష్యమని, పులివెందుల వాటర్ గ్రిడ్ పథకాన్ని పూర్తి చేయాలని, మున్సిపల్ వైకాపా ఇంచార్జ వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం వైకాపా నాయకులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్లపల్లె కిషోర్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్, కౌన్సిలర్ కోడి రమణ, లు ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ చిన్నయ్యను కలసి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గం లో ఉన్న దాదాపు 299 గ్రామా లకు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి త్రాగునీరు అందించాలనే సంకల్పం తో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు సంయుక్తంగా అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ క్రింద ప్రత్యేక దృష్టి సారించి పులివెందుల వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కు 2021 వ సంవత్సరం జూన్ మాసం లో అంకురార్పణ చేయడం జరిగింది అన్నారు. ఈ బృహత్తర పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి దాదాపు 480 కోట్లతో మెగా ఇంజనీరింగ్ సంస్థకు పనులు అప్పగించడం జరిగింది అన్నారు.మాజీ ము ఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రారంభం నుంచే పనులు ఊపందుకోవడం జరిగిందన్నారు. ఈ పథకానికి కావలసిన ముఖ్యమైన భూసేకరణ, లింగాల మండలం పార్నపల్లి వద్ద నీటి శుద్ధి కేంద్రా ల ఏర్పాటు,ఈ పథకానికి కావలసిన నిరంతర విద్యుత్ సరఫరా కోసం కావలసిన విద్యుత్ ఉపకేంద్రం పనులు దాదాపు 25 కిలో మీటర్ల మేర విద్యుత్ లైన్ పనులు మొదటి దశలో శరవేగంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. రెండవ దశ లో నియోజవర్గ వ్యాప్తంగా ఈ బృహత్తర పథకానికి అవసరమయ్యే 188 ఓవర్ హెడ్ ట్యాంకర్ లకు గాను 182 వాటిని , 14 వాటర్ సంప్ లకు గాను 08 వాటిని ,06 ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజ ర్వాయర్ లకు గాను 06 వాటిని 10 గ్రౌండ్ లెవెల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లకు గాను 06 వాటిని అలాగే 07 గ్రౌండ్ లెవెల్ స్టోరేజ్ ట్యాంకర్ లకు గాను 04 వాటిని మొత్తంగా 225 వాటికి 204 నిర్మాణ పనులను అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన పూర్తి స్థాయిలో నిర్మించడం తో పాటు మిగిలిన పెండింగ్ పనులు 90 శాతం పూర్తి కాబడి వివిధ దశల్లో ఉన్నాయి అన్నారు.చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ప్రతి గ్రామానికి త్రాగు నీరు నిరంతరంగా అందించడానికి దాదాపు 1175 కిలోమీటర్ ల మేర వివిధ రకాల పైప్ లైన్ లు వేయాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు.ఈ నేపథ్యంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం లో ఉండగా దాదాపు 1089 కిలో మీటర్ల మేర కావాల్సిన డి ఐ, జి ఐ, ఎంఎస్, హెచ్ డిపి ఈ, పైపులను సరఫరా చేయడం తో పాటు,దాదాపు 50 శాతం పైప్ లైన్ లను పూర్తి చేయడం జరిగింది అన్నారు. దురదృష్టవశాత్తు 2024 జూన్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం తో అప్పటి వరకు శరవేగంగా సాగిన పనులు నత్తనడక గా సాగుతున్నాయి అన్నారు. జగన్ హయాం లో దాదాపు 90 శాతం మేజర్ పనులు జగన్ మోహన్ రెడ్డి హయాం లో దాదాపు 300 కోట్ల పనులు కాంట్రాక్టర్ పూర్తి చేయడం జరిగింది అన్నారు. 2024 జూన్ మాసం ముందు అంటే జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కాంట్రాక్టర్ కు 2024 ఫిబ్రవరి లో కోట్లు బిల్లు విడుదల చేస్తే దాదాపు సంవత్సరం వరకు అంటే 2025 ఫిబ్రవరి వరకు బిల్లులు చెల్లించకుండా చంద్రబాబు ప్రభుత్వం కాల యాపన చేస్తుందన్నారు.నిరంతర త్రాగునీటి ప్రాజెక్ట్ కు కావలసిన ముఖ్యమైన పనులన్నీ కూడా జగన్ ప్రభుత్వం లో పూర్తి చేయడం జరిగింది అన్నారు. హెడ్ వర్క్స్,పంపింగ్ రిజర్వాయర్ లు ,నీటి శుద్ధి రిజర్వాయర్ లు, స్టోరేజ్ రిజర్వాయర్ లు విద్యుత్ లైన్లు,పైపుల సరఫరా వంటి ముఖ్యమైన పనులను 90 శాతం జగన్ మోహన్ రెడ్డి పూర్తి చేస్తే కేవలం పెండింగ్ పైప్ లైన్లు , ట్యాంకర్ కు సంబంధించిన పెండింగ్ పనులు కూడా పూర్తి చేయలేక కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు.జగన్ ప్రభుత్వం లో శరవేగంగా నిర్మాణాలు చేపట్టి దాదాపు 85 శాతం పూర్తి అయిన తర్వాత కేవలం పైప్ లైన్ లకు ట్యాంకర్ లకు కనెక్షన్ ఇవ్వడం టెస్టింగ్ వంటి పనులు చేపడితే పూర్తి అయ్యే ప్రాజెక్ట్ ను పులివెందుల ప్రాంతం పై చంద్రబాబు నాయుడు కక్షతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనం లో ఉన్న ప్రాజెక్ట్ కావడం తో కేంద్రం మొట్టికాయలు వేయడం తో తిరిగి మిగిలిన పైప్ లైన్ కనెక్షన్ లను మాత్రమే పూర్తి చేసి పులివెందుల నియోజక వర్గానికి త్రాగునీరు అందించినట్లు చంద్రబాబు కు పేరు వచ్చేలా కూటమి నేతలు విశ్వప్రయ





త్నాలు చేస్తున్నారు అన్నారు.వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కు అనుసంధానంగా నిర్మిస్తున్న పులివెందుల మునిసిపాలిటీ కి త్రాగునీరు అందించే పథకానికి చంద్రబాబు తూట్లు పులివెందుల వాటర్ గ్రిడ్ పథకం లో భాగంగా పులివెందుల మునిసిపాలిటీ ప్రాంతానికి త్రాగు నీరు అందించేందుకు దాదాపు 60 కోట్లతో పులివెందుల మునిసిపాలిటీ చుట్టూ 5 భారీ స్థాయి ఓవర్ హెడ్, ఓవర్ గ్రౌండ్ స్టోరేజ్ ట్యాంకర్ లు నిర్మించి వాటర్ గ్రిడ్ పథకం క్రింద పైప్ లైన్ ద్వారా స్థానిక పాత జూనియర్ కళాశాల మైదానంలో ఉన్న నీటి శుద్ధి కేంద్రం నుంచి గ్రావిటీ ద్వారా చుట్టూ ఉన్న 5 స్టోరేజ్ ట్యాంకర్ లకు తద్వారా పైప్ లైన్ ద్వారా ఇంటింటికి త్రాగు నీరు నిరంతరం అందించేలా జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుడితే ఈ అర్బన్ ప్రాజెక్ట్ కూడా దాదాపు 85 శాతం పనులు పైప్ లైన్ పనులు పూర్తి స్థాయిలో , దాదాపు 3 స్టోరేజ్ ట్యాంకర్ లను సంపూర్తిగా నిర్మించడం, మిగిలిన 2 ట్యాంకర్ లు 75 శాతం పనులు పూర్తి చేయడం జరిగింది అన్నారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే కాంట్రాక్టర్ కు రావలసిన బకాయిలు చెల్లించకుండా మిగిలిన పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వ్యవహరించడం జరుగుతుందన్నారు.

చంద్ర బాబు ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క శాతం పనులు కూడా చేయకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పరిస్థితి తయారైంది అన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం 8 కోట్లు ఖర్చు పెడితే మిగిలిన పెండింగ్ పనులన్నీ పూర్తి అవ్వడం జరుగుతుంది అన్నారు. తదుపరి పూర్తి స్థాయిలో పులివెందుల మునివిపాలిటీ పరిధిలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందుతుంది వారు తెలిపారు.దాదాపు 299 గ్రామాల కు నిరంతర త్రాగునీరు అందించే బృహత్తర వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ను పులివెందుల అర్బన్ ప్రాంతానికి నీరు అందించే ప్రాజెక్టు ను చంద్రబాబు ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహారిం చకుండా నిర్లక్షం విడనాడి సంపూర్తిగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చంద్రమౌళి, సంపత్, శ్రీరాములు, పద్మనాభరెడ్డి, చెన్నూరు కార్తీక్, వీరారెడ్డి, లక్ష్మి నారాయణ రెడ్డి,కనక, రామకృష్ణ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

ప్రజాభూమి

జనరల్ 13

మంగళవారం 25, నవంబర్ 2025


## వైద్య ఖర్చులకు మానవత ఆర్థిక సహాయం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మండలంలోని రాగోలపల్లి గ్రామ వాసి 7వ తరగతి విద్యార్థి కస్సే సందీప్‌కు కాలు జాయింట్ విరిగి ఆపరేషన్ జరిగింది. మెడిసిన్, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విద్యార్థికి తాళ్లపూడి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తాళ్లపూడి శాఖ తరపున 6,000 రూపాయల ఆర్థికసాయం అందించి నట్లు సంస్థ అధ్యక్షుడు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటి బొట్టునైనా తుడవాలన్నదే మానవత ధ్యేయమని, సంస్థ అధిక మొత్తం విద్య, వైద్య సేవల కోసం ఖర్చు పడుతుందని తెలిపారు. సంస్థ ఫౌండర్ రామచంద్రారెడ్డి ఆశయాల మేరకు మానవులకు సేవ చేయడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులతో పాటు సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంత రావు, తలారి రామ్మోహన్ తదిరులు పాల్గొన్నారు.

## మండపేట మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రకాష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎంపీ హరీష్ బాలయోగి



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం పార్లమెంట్ పరిధిలోని మండపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు వరప్రకాష్ పార్థివ దేహానికి ఎంపీ హరీష్ బాలయోగి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రకాష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## జడ్పిటిసి గెడ్డంకి పరామర్శ

రాష్ట్ర కార్యదర్శి వంటెద్దు వెంకన్న నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం జడ్పిటిసి గెడ్డం సంపత్ రావు ఇటీవలి కాలికి గాయం తో విశ్రాంతి తీసుకుంటున్న జడ్పిటిసి సంపదరావు ని పరామర్శించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంటరీ) వంటెద్దు వెంకన్నాయుడు, చీకట్ల చిన్న, అప్పారీ నాగేంద్ర, గొల్లపల్లి బాబి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## యర్రవరం గ్రామంలో ఘనంగా రైతన్నా మీ కోసం కార్యక్రమం

### డి.హెచ్.ఓ సిరీల్, ఏ.ఓ రాజేష్, హెచ్.ఓ దివ్యశ్రీ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతన్నా మీ కోసంకార్యక్రమం సోమవారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు ఏ వో రాజేష్, హెచ్ ఓ దివ్యశ్రీ, ఆధ్వర్యంలో చేపట్టిన రైతన్నా మీ కోసం కార్యక్రమానికి జిల్లా ఉద్యాన శాఖ అధికారి టీవీ సీరిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలో పలువురు రైతులను అధికారులు నాయకులు బృందంగా కలిసారు. రైతులు అవలంభించ వలసిన రైతు వారి విధానేలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి హెచ్ ఓ సిరిల్, ఏవో రాజేష్, మాట్లాడుతూ రైతన్నా మీకోసం కార్యక్రమము నేటి నుండి వారం రోజులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రతీ మూడు కుటుంబాల రైతులను క్లస్టర్ గా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రచారం ద్వారా రైతులకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్,ప్రోసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి వాటిపై రైతులకు అవగాహన కల్పించమన్నారు. రైతులు ఆర్థికంగా మెరుగుపడే విధంగా వ్యవసాయ పంటలు చేపట్టాలని సూచించారు. పామాయిల్ చిరుధాన్యాలు తదితరు పంటల సాగుకు రైతులు అలవాటు పడాలని అన్నారు. రానున్న 5 సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమము చేపట్టిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ రామరాజు వర్మ, నాయకులు బస్సా ప్రసాద్, మైరాల కనకారావు, గంగిరెడ్ల మణికంఠ, బండారు సూరిబాబు, ఆకుల నాని, వి ఏ ఓ మణికంఠ, వి హెచ్ ఓ మనోజ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సత్యనారాయ, బూరమ్మ, నాగలక్ష్మి, అరుణ, సుగుణ, మార్కెట్ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వ పయనం



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు తీవ్ర సంక్షోభంలో ఉందని, ఇప్పుడు సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా పయనిస్తుందని, సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రతి హామీని అమల్లోకి తెచ్చిందని, 17 నెలల కాలంలో సూపర్ సిక్స్ ని సూపర్ హిట్ చేసిందని, తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత బస్సు, దీపం-2, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, మెగా డిఎస్సీ, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాలు మేరకు రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు ఇంటింటి ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. ఈమేరకు నాయకులు రైతుల ఇండ్ల వద్దకు వెళ్లి వారికి కరపత్రాలను అందించి ప్రచారం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ రెండవ విడత సొమ్ములు రైతుల ఖాతాలో లబ్ధి పొందిన రైతులు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ మాట్లాడుతూ రానున్న 5 సంవత్సరాల్లో రైతును రాజును చేసేందుకు మన ప్రభుత్వం ఈ క్రింది 5 విధానాలతో కార్యాచరణ అమలు చేస్తుందని, నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్కు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు తదితర అంశాలతో రైతులను ఆదుకుంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఇమ్మానియల్, పాయం రామారావు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ అడ్వైజర్ బోర్డు చైల్డ్ లేబర్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి-కాట్రేనికోన

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం మాగం గ్రామానికి చెందిన వేటుకూరి సూర్యనారాయణ రాజు ఆంధ్రప్రదేశ్ స్టేట్ అడ్వైజరీ బోర్డు చైల్డ్ లేబర్ చైర్మన్ గా నియమితులైన సందర్భముగా కాకినాడలో వారి నివాసంలో కలసి శుభాకాంక్షలు తెలిపిన ముమ్మిడివరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొలకోటి వెంకటరెడ్డి కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ కోశాధికారి గ్రంధి నానాజీ జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేయడమైనది.

### రచ్చబండలో మెడికల్ కాలేజీలు

## ప్రైవేటీకరణ చేస్తే పేద విద్యార్థులకు శాపం

### కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం నియోజకవర్గం టోన్ 26,27, 28,29,30 వార్డులు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమాన్ని అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ "డాక్టర్ పినిపే శ్రీకాంత్ స్వామి" ఆధ్వర్యంలో "రచ్చబండ" కార్యక్రమం రూపంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ అధ్యక్షులు సంసాని నాని ,రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు,వంటెద్దు వెంకన్నాయుడు, ఎస్ ఈ సి మెంబర్ కుడుపూడి భరత్ భూషణ్ ,రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి ఉండ్రుబాబ్జీ ,రాష్ట్ర మున్సిపల్ కార్యదర్శి గొవ్వల రాజేష్ ,చైర్మన్ రెడ్డి సత్యనగేంద్రమణి ,కల్వకోలను ఉమా ,కట్టోజు సన్నాయి దాసు ,చిత్రపు రామకృష్ణ ,గోపి రాజీ రమేష్ ,యన్నాబతుల పద్మ,ఖాదర్ , దొంగ చిన్న ,దూడల ఫణి, ఈతకోట శ్రావణ్ ,కొల్లటి దుర్గాబాయి ,వాసర్ల సుబ్బారావు ,కముజు రమణ ,యండమూరి గంగా శ్రీనివాస్ , విత్తనాల మూర్తి ,కల్వకోలను ఉమా ,కల్వకోలను బాబీ ,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

### ప్రత్తిపాడు నియోజకవర్గంలో

## టిడిపిని బలోపేతం చేయడమే ధ్యేయం

### మాజీ మంత్రి రావ్ వెంకట్రావు సృజయ్ కృష్ణ రంగారావుని మర్యాదపూర్వక కలిసిన ఎమ్మెల్యే సత్య ప్రభ



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జోన్-2 కో-ఆర్డినేటర్, మాజీ మంత్రి రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావుని శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతానికి చేపడుతున్న చర్యలు వంటి ముఖ్య అంశాలపై ఎమ్మెల్యే సత్యప్రభ మాజీ మంత్రితో విస్తృతంగా చర్చించారు. పార్టీని నియోజకవర్గం లో మరింత బలపరచేందుకు అవసరమైన జాగ్రత్తలు, అనుసరించాల్సిన వ్యూహాలు, తీసుకోవాల్సిన నూతన చర్యలపై మాజీ మంత్రి వెంకట సుజయ్ కృష్ణ రంగారావు ఇచ్చిన విలువైన సూచనలు, సలహాలను అమలులో పెట్టేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని, బూత్ స్థాయి నుండి పార్టీని ఇంకా బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే సత్యప్రభ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన టిడిపి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## రైతులకు లింగంపర్తి లో అన్నదాత సుఖీభవ పథకంపై అవగాహన సదస్సు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమంలో భాగంగా లింగంపర్తిలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం వలన కలిగే ప్రయోజనాలను ఆయా లబ్ధిదారులకు అవగాహనా సోమవారం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు ఏలేశ్వరం ఎంపీడీవో సి హెచ్ రవి వర్మ హౌసింగ్ ఏఈ రవి తెలుగు యూవత అధ్యక్షుడు పెంటకోట శ్రీధర్. ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు, లింగంపర్తి సొసైటీ మాజీ అధ్యక్షులు చిక్కాల లక్ష్మణరావు వడ్డీ నాగదుర్గ పెంటకోట చిన్న కూటమి నాయకులు గరికి నాగు గెడ్డం సత్తిబాబు విఆర్వోలు నాగేశ్వరావు. లక్ష్మి రైతు సేవ కేంద్రం అధికారులు నాని బాబు రాజకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## తుని పట్టణంలో 10 మంది రౌడీ షీటర్ల పై బైండోవర్ కేసులు నమోదు చేసాం

### -ఎస్సై ఎం గీతా రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి-తుని



తుని పట్టణ పోలీసులు 10 మంది రౌడీషీటర్స్ ను ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్పడకూడదని, అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని, ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని గొడవలలో తమ ప్రమేయం ఉండకూడదు అని కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఒకవేళ ఏదైనా గొడవలో గాని, అసాంఘిక కార్యక్రమంలో గానీ ఎవరి ప్రమేయమైన ఉన్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. తర్వాత వారిని సత్ప్రవర్తన కొరకు తుని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరు పరిచి, ఆరు నెలల పాటు సత్ప్రవర్తన కొరకు బైండ్ ఓవర్ చేయటం జరిగిందని ఎస్ ఐ ఎం గీత రామకృష్ణ తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే.... భావితరాలకు మేలు

- శాస్త్రీయ విధానాలు అవలంబించడం ద్వారా లాభసాటి వ్యవసాయం.
- ముమ్మిడివరప్పాడులో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - రైతుల్ని రాజులుగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం ఆలోచన అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు. సోమవారం రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడు గ్రామంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లి రైతన్నా మీకోసం కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయంతో పాటు వివిధ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయి, కుటుంబాలు బాగుంటాయనే తలంపుతో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులను చైతన్యవంతులను చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పంచ సూత్రాలతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. నీటి భద్రత సూత్రం ద్వారా సాగునీటిని వృధా కాకుండా వినియోగించుకోవడం ముఖ్యమన్నారు. డిమాండ్ ఆధారిత పంటలు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా సరైన సమయానికి సరైన పంట వేయడంతో పాటు సరైన సమయానికి దిగుబడి వచ్చే విధానాలు అవలంబించడం ద్వారా గిట్టుబాటు ధరలు పొందవచ్చన్నారు. అగ్రిటెక్ ద్వారా వ్యవసాయంలో సాంకేతిక సాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. డ్రోన్ల ద్వారా మందులు, ఎరువులు పిచికారీ చేయడం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుందన్నారు. అందుకే వ్యక్తిగతంగా రైతులకు యంత్రాలు సరఫరా, కిసాన్ డ్రోన్ సేవలు అందిస్తోందన్నారు. రైతుల పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలన్నారు. ఈ క్రమంలో ఆ పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ - పి.యం. కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్కరికి రూ. 14 వేల వంతున అందజేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.13,500 ఇవ్వడానికి ఎన్నో రోజులు పట్టేదన్నారు. పంటల మార్పిడితో, వైవిధ్యమైన పంటలు వేయడంతో, ప్రకృతి వ్యవసాయంతో, సేంద్రియ సేద్యంతో, అధునాతన టెక్నాలజీతో, శాస్త్రీయతను వినియోగించుకోవడం ద్వారా రైతులను ముందుకు తీసుకువెళ్లాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. రైతులు సైతం వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా భావించి పెట్టుబడి, ఉత్పత్తి వ్యయం, లాభనష్టాలు బేరీజు వేసుకునే విధానం రావాలన్నారు. పురుగు మందులు ఎక్కువగా వినియోగించడం, యూరియా వాడకం ద్వారా దిగుబడులు ఎక్కువగా వస్తాయనే ఆలోచనావిధానాన్ని రైతులు పునరాలోచించి సమీక్ష జరుపుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. పురుగుమందులతో, యూరియా అధిక వినియోగంతో మనం పండించే పంట మన పిల్లలు తినే ఆహారం విషతుల్యం అవుతుందని తెలుసుకోవాలన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి పెరగడానికి కారణం రసాయన ఎరువులు, పురుగుమందులేనని గుర్తించాలన్నారు. మరలా అందరూ ప్రకృతి సేద్యం, సేంద్రీయ సేద్యం వైపు మరలాల్సిన అవసరం ఉందన్నారు. మంచి ఆహారం, సరైన ఉత్పత్తి, తక్కువ ఖర్చు, సరైన దిగుబడి వైపు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయం గురించి మనకు ఒకరు చెప్పాలా? అనే ధోరణి వదిలేయాలన్నారు. మంచి దిగుబడి, మంచి ఆహారం, మంచి ఆదాయం గురించి ఆలోచించాలన్నారు. పాడి పంట రెండూ ఉండాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, అందులోనూ మహిళా రైతులకైతే 35శాతం సబ్సిడీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. కొబ్బరిలోనే 20 వరకూ పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. అరటికి సంబంధించి 10 వరకూ పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. డైరీలు పెట్టుకోవచ్చని సూచించారు. రైతు కుటుంబానికి సంధించిన మహిళలకు, పిల్లలకు సబ్సిడీ మీద రుణాలు ఇచ్చి పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. వీటిపై అవగాహన కోసం వారం పదిరోజుల్లో రావులపాలెం లో ఒక ఆఫీసు తెరుస్తామని తెలిపారు. నాలుగు మండలాల వారు అక్కడకు వెళ్లి ఆ విషయాలు తెల్సుకోవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి పెట్టాలన్నారు. ఒక బస్తా యూరియా బదులు ద్రవ జీవామృతం వాడితే మంచిదన్నారు. ద్రవ జీవామృతం అంటే ఏదో అనుకోనవసరం లేదని, ఆవుపేడ, ఆవు మూత్రం, శనగపిండి, బెల్లం, గుప్పెడు మట్టి కలిపితే ద్రవ జీవామృతం అవుతుందన్నారు. ఇది వాడితే పంటకు మంచిదని తెలిపారు. ఎరువుల ఖర్చు పెట్టుబడి ఖర్చు తగ్గిస్తే తగిన ఆదాయం లభిస్తుందని ఆ దిశగా రైతులు ఆలోచించాలని సూచించారు.

## ఉప ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే బొమ్మిడి ఘన స్వాగతం



**ప్రజాభూమి - నరసాపురం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏలూరు జిల్లా ఐఎస్ జగన్నాథపురంలో పర్యటించారు. నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ, అభిషేక పూజలు



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం మేడపాడు గ్రామంలో గల శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష మందిరం లో ఆదివారం రాత్రి గురుస్వామి గుర్రాల వెంకట్రావు, పిండి శ్రీనివాస్ స్వామి, చల్లా నరేంద్ర కుమార్ స్వామి, గంధం బాలాజీ స్వామి, అడబాల సుబ్రహ్మణ్యం స్వామి,ఆధ్వర్యంలో లో అయ్యప్ప స్వామి పడి పూజ, అభిషేకం పూజలు అత్యంత ఘనంగా జరిగింది.మేకావెంకటసూర్యనారాయణస్వామి(సూరిబాబు )స్వామి, రాజు స్వామి , ఉండ పల్లి గిరిబాబు స్వామి, కాపిశెట్టి గోపాలరావు స్వామి నేతృత్వంలో అయ్యప్ప స్వామి పడిపూజ, అయ్యప్ప స్వామి ప్రత్యేక అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి పడిపూజ, అభిషేక పూజలలో 50 మంది అయ్యప్ప స్వాములు పాల్గొని భక్తి శ్రద్ధలతో, ఆద్యంతం ఉత్సాహంతో అయ్యప్ప స్వామి పడిపూజ, అభిషేక పూజలు నిర్వహించారు.

## క్షీర రామం లో సప్త ప్రదక్షిణాలలో అధిక సంఖ్యలో భక్తులు



**ప్రజాభూమిప్రతినిధి - పాలకొల్లు**

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు తేదీ సోమవారం సప్త ప్రదక్షిణాలు ఏడు వారములు తిరిగే భక్తులు సంఖ్య సుమారు 600 మంది ప్రదక్షిణాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు ఆలయ ప్రధాన అర్చకులు కిష్టప్ప, సూపర్నెంట్ వాసు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. రాత్రి 7 గంటలకు శ్రీ స్వామివారికి పంచహారతులు సేవ అంగరంగ వైభవంగా జరిగింది.

## రైతులకు ఎల్. జి. జి-600 పెసలు రకంతో అధిక లాభాలు



**ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు**

దెందులూరు గ్రామంలో ఏరువాక కేంద్ర, ఏలూరు శాస్త్రవేత్తలు డా. కే ఫణి కుమార్ మరియు న్. నాగేంద్ర బాబు రైతులకు చిరుసంచులు అందచేశారు . పెసలు లో కొత్త రకం అయిన ఎల్. జి. జి -600 ని రైతులకు అందచేశారు. ఈ రకం పల్లకు తెగులును తట్టుకుని అధిక దిగుబడి ఇచ్చే రకం అని రైతులకు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు భరత్, ప్రశాంత్,సలీం పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్
- రైతు సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం.
- అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకంతో రైతుల కుటుంబాల్లో సంతోషం.
- ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు 20,000.
- ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు.
- "రైతన్నా..మీకోసం" కార్యక్రమం సందర్భంగా ఎంపీ ప్రకటన



**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా**

రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అన్నదాతల్లో అవగాహన కోసం "రైతన్నా.. మీకోసం" పేరుతో సోమవారం నుంచి డిసెంబర్ 2 వరకూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసిన ఏలూరు ఎంపీ.. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలనే లక్ష్యంతో పోలవరం సహా అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే అన్ని ప్రాజెక్టులకు సకాలంలో నీరు విడుదల చేస్తున్నామని చెప్పారు. చిన్న, పెద్ద నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణ పనులన్నీ వేగంగా చేపట్టడంతోపాటు, డ్రిప్, స్ప్రింక్లర్ సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని, బిందు సేద్యంపై 100% రాయితీ పథకాన్ని పునరుద్ధరించామని, తాజాగా రైతన్నల కోసం కిసాన్ డ్రోన్ సేవలు కూడా తీసుకొచ్చామని ఎంపీ చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20,000 ఇస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే రెండు విడతల్లో రాష్ట్రంలోని 46,86,838 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 14 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఇది దేశంలోనే రికార్డు అని, మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయి సహాయం రైతులకు అందించిన ప్రభుత్వం లేదన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. వరి, పెసర, మినుము వంటి పంటలతో పాటు తొలిసారిగా పొగాకును కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో పొగాకు రైతులు అదనంగా పండించిన వర్జీనియా పొగాకు కొనుగోలుకు తాను కేంద్రాన్ని ఒప్పించడం ద్వారా పొగాకు రైతులకు దాదాపు 150 కోట్ల లబ్ది చేకూరిన విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు గతంలో హెక్టారుకు 17 వేల రూపాయలు మాత్రమే ఇస్తుండగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని 8000 పెంచి మొత్తం 25000 ఇస్తున్నామని చెప్పారు. రైతులకు అదనపు ఆదాయంగా ఉంటున్న పశుసంవర్ధక రంగాన్ని కూడా ప్రోత్సహిస్తూ పాలు, మాంసం ఉత్పత్తి పెంపుదలకు చర్యలు చేపట్టామని, మెరుగైన పౌల్ట్రీ పాలసీని తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల్లోనే సూపర్ సిక్స్ సహా హామీలన్నీ అమలు చేసి రికార్డు సృష్టించమన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో 7.92 లక్షల మంది రైతులకు 141.25 కోట్ల రాయితీతో 4.22 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేసామని, రబీలో 11. 77 కోట్లతో 57,500 క్వింటాళ్ల విత్తనాలు ఇచ్చామని ఎంపీ చెప్పారు. ఆక్వా రైతులకు యూనిట్ కు రూ.1.50 తో విద్యుత్ సరఫరా చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. వీటితోపాటు రాష్ట్రంలో ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్) పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా 13 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే విధంగా ఇటీవల జరిగిన విశాఖ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా వరి, గోధుమ, మొక్కజొన్న, చెరకు, మామిడి, కోకో, పామాయిల్, కొబ్బరి, నిమ్మ, కూరగాయలు వంటి పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారని, ఈ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయటం రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. వీటి వలన రైతులు తమ ఉత్పత్తులను స్థానికంగానే విక్రయించుకునే వెసులుబాటు లభించడంతో పాటు గిట్టుబాటు ధర పొందడానికి వీలుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అంతేగాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని స్థానికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పెరుగుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఈ విధంగా రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జిల్లాలో రైతులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి చేస్తున్న కృషిని వివరించే "రైతన్నా.. మీకోసం" కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులను, రైతు సంఘాల నేతలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు.

## ఐక్యమత్యమే బలం - జాతి ఔనత్యానికి పునాది




**ప్రజాభూమి ప్రతినిధి - కొయ్యలగూడెం**

ఐక్యత కలిగి ఉండటం జాతి ఔనత్యానికి పునాది వేస్తుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక మట్టా వారి తోటలో మాలల వన సమారాధన జరిగింది.కొయ్యలగూడెం మండల మాలల ఐఖ్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో ప్రముఖ విద్యావేత్త డాక్టర్ అలుగు ఆనంద శేఖర్ ముఖ్య వక్తగా మాట్లాడారు.ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండర్ భారతదేశంలో ఓడిపోయారని చెప్పారు.భారత దేశ విజయానికి కారణం పురుషోతము మల్ల కారణమన్నారు. అలాంటి వంశం నుంచి మాలలు ఐక్యమత్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కొయ్యలగూడెం మండల పరిషత్ అధ్యక్షులు గంజిమాల రామరావు మాట్లాడుతూ జాతి అభివృద్ధి సంయుక్తంగా కృషి చేయాలని కోరారు. జాతి అభివృద్ధి చెందా లంటే విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. సోబ్బన మోహన్. ఓగిరాల సువర్ణ రత్న కుమార్ మాట్లాడుతూ యువత అందరూ కలిసి ఐక్యత తో ఉండి అంబేద్కర్ ఆశయలు విద్య తోనే సాధ్యం అని అన్నారు. సోబ్బన మోహన్ అధ్యక్షతన తొర్లపాటి. వాసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు. జి .మూర్తి, పాతాళ విజయ నంద. హెూమియో వైద్యులు. నెప్రూ. టి. స్నేహన్.బోడ శేఖర్,శూలం. వెంకట రమణ . బోనరి ఆశీర్వాదం కరుటూరి చంటి, నక్క రామరావు. పాటేశ్వరరావు .కొయ్యలగూడెం మండలంలో వివిధ గ్రామాలనుండి ఉపాధ్యాయులు, ఉద్యోగులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## బొమ్మనంపాడులో ఘనంగా విఘ్నేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం

**ప్రజాభూమి ప్రతినిధి - ముదినేపల్లి**



ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం బొమ్మనంపాడు శివారు సీతారాంపురం గ్రామంలో ఘనంగా విఘ్నేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మరియు ఆలయ దాతలు గ్రామస్తులు విఘ్నేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండ వీర వెంకట ప్రసాద్ జవ్వాది నాగరాజు వేముల నగేష్ గోరంట్ల బలరామయ్య బట్రాజ్ వెంకటరామయ్య గోరింక సూర్యచంద్రరావు పిండుబోయిన వెంకట సురేష్ బోర్డర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు

## సబ్సిడీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు : బుచ్చిబాబు, వ్యవసాయ శాఖ ఏడి



**ప్రజాభూమి ప్రతినిధి - పోలవరం**

పోలవరం మండలం పట్టిసీమలో వ్యవసాయ శాఖ ఏడి బుచ్చిబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించి, గ్రామంలో ఇంటింటికి వెళ్లి రైతులు అవగాహన అవగాహన కల్పించారు. రైతులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

### కొత్త పట్టిసీమలో రైతన్న మీ కోసం కార్యక్రమం

పంటల ఎంపికలోనే లాభం ఉంటుందని, ఏఏ పంటలకు జాతీయంగా డిమాండ్ ఉంటుంది,ఏమేం ప్రయోజనాలు చేకూరుతాయో, అలాగే పంటల్లో ఎరువులు, పరుగు మందులు వాడకుండా ఉంటే గిట్టుబాటు ధర లభించే అవకాశాన్ని రైతులకు అవగాహన కల్పించారు.కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని సబ్సిడీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు , రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సూచనలు , పలు రకాల సేవలు అందిస్తుందని ఏడి తెలిపారు. కార్యక్రమంలో ఏడి బుజ్జిబాబు,సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు దవల వీరన్న, కోడి శ్రీనివాస్, రైతు సేవ కేంద్రం సిబ్బంది సొసైటీ సిబ్బంది సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది అగ్రికల్చర్ వి కృష్ణ, ప్రతి ఇంటింటికి వెళ్లి రైతులకు వివరించారు.

## మార్కెట్ ఫీజు వసూళ్లు రూ. 3.33కోట్లు

### పాలకొల్లు ఏఎంసి కార్యదర్శి ఝాన్సీ రాణి



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఈ ఏడాది ఇంత వరకు రూ. 3,33,97,663 మార్కెట్ ఫీజు వసూలు అయినట్లు పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి బి వి జాన్సీ రాణి తెలిపారు. రూ. 6.65 కోట్లు లక్ష్యంగా పెట్టగా ఇంకా రూ. 3.31 కోట్లు వసూలు కావాల్సి ఉందని కార్యదర్శి ఝాన్సీ రాణి తెలిపారు. పాలకొల్లు మార్కెట్ కమిటీ ట్రెజరీ బ్యాలెన్స్ రూ. 20 కోట్లని తెలిపారు. ఈ మార్కెట్ కమిటీకి ప్రభుత్వం నుంచి రూ. 10 కోట్లు రావాల్సి ఉందని తెలి పారు. ప్రస్తుతానికి ఏఎంసీ రైతుల గెస్ట్ హౌస్ అభివృద్ధి మరమ్మతుల కోసం రూ. 42 లక్షలు మంజూరు అయ్యాయని టెండర్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. మార్కెట్ కమిటీ నిధుల నుంచి నేరుగా లింక్ రోడ్ల నిర్మాణాలు, అభివృద్ధి పనులు కోసం ఖర్చు చేసుకునేందుకు ఇంకా జీవోలు రాలేదని ఏఎంసి కార్యదర్శి ఝాన్సీ రాణి వివరించారు.

## అల్లూరులో రైతన్న మీకోసం వారోత్సవాలు



**ప్రజాభూమి ప్రతినిధి - ముదినేపల్లి**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామంలో రైతన్న మీకోసం అనే కార్యక్రమం కైకలూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు దావు నాగరాజుఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సచివాలయం, రెవెన్యూ, వెటర్నరీ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు

## దెందులూరులో వెల్లివిరిసిన రైతుల ఆనందం - అన్నదాత సుఖీభవ పథకంతో రైతుల హర్షం

**ప్రజాభూమి ప్రతినిధి - దెందులూరు**

బాపిరాజు గూడెం, నడిపల్లి, విజయరాయి, జానంపేట, జగన్నాధపురం, కవగుంట , వంగూరు తదితర గ్రామాల్లో సోమవారం దెందులూరు ఎమ్మెల్యేచింతమనేని ప్రభాకర్ పర్యటించారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి నుంచి పంపించిన అభినందన లేఖలను స్థానిక కూటమి నాయకులతో కలిసి స్వయంగా రైతుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "గత వైసిపి పాలనలో లాగా రైతులను దళారీల అక్రమాలు, దగా చేయడాలు వంటివి లేకుండా పారదర్శకంగా సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తుందని, ఒకవైపు అన్నదాత



సుఖీభవ పిఎం కిసాన్ వంటి పథకాలను సమర్థవంత అమలు చేయడంతో పాటు మరోవైపు ధాన్యం కొనుగోలు జరిగిన తర్వాత రైతులు తమ డబ్బుల కోసం ఏ నాయకుడు, దళారీల గుమ్మం తొక్కే అవసరం లేకుండా గంటల వ్యవధిలోనే రైతుల ఎకౌంట్లో నేరుగా ధాన్యం సొమ్మును జమ చేస్తూ కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాల అండగా నిలుస్తుందని, దెందులూరు నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా నియోజకవర్గంలోని 19950 మంది రైతులకు రెండు విడతల్లో కలిపి ఒక్కొక్కరికి 14000 చొప్పున రూ.27కోట్ల 93లక్షలు రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని, త్వరలోనే మరో 6000 రూపాయలను కూడా రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, ఇప్పటికీ అర్హత కలిగి ఉండి కూడా అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి పొందని రైతులు ఎవరైనా ఉంటే వారి సంబంధిత వ్యవసాయ లేదా ఉద్యాన శాఖ అధికారుల వద్ద తమ వివరాలను లేదా సమస్యను నమోదు చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చార్జింగ్ లైట్ అందజేత



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

పాలకొల్లు మండలం పూలపల్లి రంగరాజు రైస్ మిల్లు ఎదురుగా కూల్ డ్రింక్ షాప్ నిర్వహిస్తున్న కుక్కల సత్యనారాయణమ్మకి, ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చార్జింగ్ లైటు ను ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్, మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ను సత్యనారాయణమ్మ కలిసి చార్జింగ్ లైట్ ఇప్పించాలని కోరగా సమకూర్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ అధ్యక్షులు విగేశన్న శ్రీహరి రాజు, గుబ్బల హరిప్రసాద్, పాలపర్తి చాంద్రాజ్ పాలకొల్లు పట్టణ అధ్యక్షులు గండేటి వెంకటేశ్వరరావు, ఫౌండేషన్ సభ్యులు రావూరి వెంకట అప్పారావు, పీతల శ్రీను, మామిడి శెట్టీ కేశవరావు తదితరు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 15

మంగళవారం, నవంబరు 25, 2025

# రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు

-అధికారులు రాజ్యాంగ బద్దంగా ఉద్యోగం చేస్తున్నారా...

-విలేకరుల సమావేశంలో దీపికా వేణురెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తమపై రాజకీయంగా టిడిపి వారు ఎదుర్కోలేక అధికారులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు బనాయిస్తున్నారని వైసిపి సమన్వయ కర్త దీపికా వేణురెడ్డి ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయని, పట్టణంలోని సూర్య వైన్స్ యజమాని ప్రశాంత్ గౌడ్ పై అక్రమంగా ఎక్సైజ్ సీఐ తనను దూషించారని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అక్రమ కేసు పెట్టారని అన్నారు. సోమవారం వైసిపి కార్యాలయంలో వైసిపి సమన్వయకర్త దీపిక అధ్వర్యంలో వైసిపి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈమెతో పాటు రాష్ట్ర బీసీ సెల్ వర్కింగ్ అధ్యక్షులు రమేష్ గౌడ్, మధుమతి రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు హిందూపురం ఎక్సైజ్ సీఐ లక్ష్మి దుర్గయ్య సూర్య వైన్స్ యజమాని ప్రశాంత్ కు ఫోన్ చేసి నీపై అక్రమ కేసు పెడుతున్నాం... నన్ను క్షమించు, తప్పక అక్రమ కేసులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పెడుతున్నా నని చెప్పిన ఆడియో రికార్డును విడుదల చేశారని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, టీడీపీ నేతల ఒత్తిడితో ప్రశాంత్ గౌడ్ పై అక్రమ కేసు నమోదు చేశారన్నారు. ప్రశాంత్ గౌడ్ నిర్వహిస్తున్న మద్యం షాపు తమకు అప్పగించాలని కొన్ని రోజులుగా ప్రశాంత్ గౌడ్ ను టీడీపీ నేతలు అధికారుల ద్వారా బెదిరిస్తున్నారన్నారు. బీసీల మీద అక్రమ కేసులు పెడుతున్న అధికారులు భారత రాజ్యాంగం ద్వారా ప్రభుత్వ ఉద్యోగం సాధించారా... రెడ్ బుక్ రాజ్యాంగం నుంచి ప్రభుత్వ ఉద్యోగం సాధించారా అంటూ ప్రశ్నించారు. వందలాది మంది అమాయక యువత మీద కేసులు పెట్టి యువతను రాజకీయాల్లోకి రావాల ని పిలుపుని వ్వడంలో అంతర్యం ఏమిటని నారా లోకేష్ ను ప్రశ్నించారు. ఒక బీసీ మహిళా పరి పక్ష నేతగా వ్యవహరిస్తున్న వైసిపి కార్యాల యాన్ని టిడిపి నాయకులు ధ్వంసం చేయడం అంటే బీసీ మహిళపై దాడి చేయడంతో సమానమని మండిపడ్డారు. అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి వైసిపి నాయకులపై హిందూపురంలో అక్రమ కేసులు పెట్టిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గంలో టీడీపీ నేతల బెదిరింపు పెరిగిపోతుందని తెలిపారు. ఈ అక్రమ కేసులపై న్యాయపోరాటం చేస్తామన్నారు. టిడిపి నాయకులు చేస్తున్న అక్రమం, అవినీతిని మేము ప్రశ్నిస్తున్నామన్న ఒకే ఒక ఉద్దేశంతో మా పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం, మా నాయకులపై అక్రమ కేసులు పెట్టడం, మా కార్యకర్తలను విపరీతంగా వేధించడం చేస్తున్నారని తెలిపారు. రాజకీయంగా మమ్మల్ని ఎదుర్కోలేక భౌతిక దాడులు, మానసికంగా వేధింపులకు చేయడం మంచి పద్ధతి కాదని బాలకృష్ణ, వీటిని వారు సూచించారు. ఒక మహిళా అనే విషయాన్ని సైతం మరచి నన్ను నమ్ముకున్న కార్యకర్తలను ఇలా అక్రమ కేసులు బనాయించడం తగదన్నారు. దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. ఎలా వేధించినప్పటికీ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తూ నియోజక వర్గంలో ప్రతి గడపకు వెళ్లి జగన్ చేసిన మేలును వివరిస్తానన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పరిశుభ్రత పనులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం సప్తగిరి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో హిందూ పురం రూరల్ మండల పరిధిలోని సుబ్బి రెడ్డి పల్లిలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా సోమవారం వాలంటీర్లు పరిశుభ్రత పనులు చేపట్టారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, కళా శాల పరిపాలన అధికారి గంగిరెడ్డి మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలకు పారి శుధ్యం మెరుగుపై అవగాహన కల్పించి మురికి కాలువలో చెత్తాచెదారం ప్లాస్టిక్ తదితర వస్తువులను వేయరాదని తెలియజేయడం జరిగిందన్నారు. చెత్తను చెత్త బండికి ఇవ్వాలని, కాలువ శుభ్రంగా ఉంటే మురికి నీరు నిలబడకుండా వాసన రాకుండా దోమలు పెరగకుండా ఉంటాయని తెలియజేశారు. ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మురికి కాల్వలను శుభ్రపరిచి కాలువకు ఇరువైపులా సున్నం, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అదే విధంగా మంచినీటి ట్యాంకు పరిసర ప్రాంతాలను శుభ్రపరచి బ్లీచింగ్, సున్నం చల్లారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నాగేంద్ర, ప్రకాష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రెగ్యులర్ అధికారులను నియమించండి

సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య



ప్రజాభూమి, పుట్లూరు

అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ లో పుట్లూరు మండలానికి సంబంధించిన రెగ్యులర్ తహసిల్దారు, ఎస్సై, పశువైద్యాధికారిని, ఎలక్ట్రికల్ ఏఈ నీ నియమించాలని సిపిఐ పార్టీ ద్వారా వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు డి పెద్దయ్య మాట్లాడుతూ పుట్లూరు మండలంలో తహసిల్దారు ఎస్సై పశువైద్యాధికారి ఎలక్ట్రికల్ ఏఈ గారు బదిలీపై వెళ్లి దాదాపు ఆరు నెలలు అవుతున్నది. మండలంలో అధికారులు లేక రైతులు పాడి రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వెంటనే పై అధికారులను పుట్లూరు మండలానికి నియమించండి. మండల వ్యాప్తంగా ఏ గ్రామంలో ను సక్రమంగా మౌలిక వసతులు కల్పించలేకపోతున్నారు. మరి ఎస్సీ బీసీ, కాలనీలలో సైడ్ కాలవలు లేక, ఉన్న సైడు కాలువలు పూడిక తీయక చిన్నపాటి వర్షం వచ్చిన ఆ నీరు వీధుల్లో చిన్న కుంటల వల్లే ఉంటున్నాయి. అలాగే సిసి రోడ్డు లేవు. వీధిలైట్లు సక్రమంగా లేవు. కాలనీలో ఎక్కడ చూసినా కంప చెట్లు పిచ్చి మొక్కలు ఉన్నాయి. రాత్రిపూట వీధుల్లో వృద్ధులు చిన్నపిల్లలు ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడుతూ రావాల్సి వస్తున్నది. (ఎందుకంటే బురదలో ఎక్కడ జారిపడతామో, వీధిలైట్లు లేక చీకటిలో విష పురుగులు వస్తాయా వస్తాయని) ఈ సమస్య పరిష్కరించండి అని సచివాలయ అధికారుల చుట్టూ ప్రజలు తిరిగిన, సచివా లయాల వద్ద ధర్నాలు చేసిన, స్పందించలేదు. అలాగే వీధుల్లో ఉన్న బురదలో పిచ్చి మొక్కలు నాటి నిరసన తెలిపిన ఎంపీడీవో గారు స్పందించడం లేదు. కావున తమరైన స్పందించి తక్కల్లపల్లి, సూరేపల్లి, కడువకల్లు,అరకటవేముల ఇలా మండలంలోని చాలా గ్రామాల్లో ఒక అధికారిని పంపి సమస్యల నిజామా, లేదా అని అడిగి సమస్యలు పరిష్కరించాలి, లేకుంటే టైం చూసుకుని తమరే మండలం లోని గ్రామాలు సందర్శించి కాలనీలో మౌలిక వసతులు సక్రమంగా అమల అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి, బాలు, పెద్దిరాజు, , రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న! మీకోసం - వారోత్సవాలు: ఏవో కాత్యాయని

ప్రజాభూమి, పుట్లూరు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకుఈ నెల 24 నుండి 29వ తేదీ వరకు జరుగుతాయనీ ఈ కార్యక్రమానికి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు గ్రామ స్థాయిలో పాల్గొంటారు.ఇందులో భాగంగా అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి గౌరవ ముఖ్యమంత్రి గారి 5 సూత్రాలను (పంచ సూత్రాలు) 1.నీటి భద్రత2.డిమాండ్ ఆధారిత పంటలు3.అగ్రిటెక్ 4.ఫుడ్ ప్రాసెసింగ్ 5.ప్రభుత్వం నుంచి మద్దతు రైతులకు వివరించడం జరుగుతుందనీ ఆమె తెలిపారు.

## అరటిరైతులకుగిట్టుభాటుధర కల్పించండి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల సమితి

ప్రజాభూమి, పుట్లూరు



అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి టన్ను22వేలుతో ఉద్యాన శాఖ కోనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం పుట్లూరు మండల సమితి గా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయ డం జరిగింది. సోమవారంపుట్లూరు మండల కేంద్రంలో ని ఎంపిడివో ఆఫీస్ సమీపంలో వీరబ్రహ్మంద్ర స్వామి గుడి దగ్గర విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది.ఈసందర్బంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల అద్యక్షుడు ఎన్. గోపాలకృష్ణ మాట్లాడుతూపుట్లూరు మండల వ్యప్తంగా కోన్ని వందల ఎకరాలలో ఉద్యానపం టలు సాగుచేశారు,వాటిలోఅరటి ఎక్కువ ఎకరాలలో లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి అరటి సాగుచేయడము జరిగినది.మరియు అరటి, బోప్పాయి, చినీ, దానిమ్మ, నిమ్మ, రేగు, జామ, సపోటా, కరివేపాకు,బంతిపూలు,అనేకమైనపంటలుఉద్యానరైతులు సాగుచేసి గిట్టుభాటుధరలేక అష్టకష్టాలు పడుచున్నారు, అరటిరైతులు లక్షలాదిరూపాయలు పెట్టుబడి సంవత్సరము పాటు సాగుచేస్తే,వ్యాపా రస్థులు మద్యవర్తి ధళారులు కుమ్మకై అరటి టన్ను 22వేలు నుండి 2వేలుకుపడిపోయింది. దీంతో లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి తీరా పంట వచ్చే సమయానికి ఇలా ధర అమాంతం తగ్గిపో వడంతో రైతులు అధికంగా నష్టపోవాల్సి వస్తోంది పెట్టుబడులు కూడా తిరిగిరాని పరిస్థితి ఏర్పడింది అందుకోసం ప్రభుత్వమే టన్ను 22 వేల రూపాయలతో కొనుగోలు చేయాలని , ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ ప్రకటించమని చెప్తూనే రైతులకు మాత్రం, హార్టికల్చర్ పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో పూర్తిగా అన్యాయం చేస్తూ ఉందని పేరుకు మాత్రమే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారుతప్ప కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రకాల ఉద్యానవన పంటల పూర్తిగా ధరలు లేక రైతాంగాన్ని తీవ్రంగా నష్టపర చడం జరిగిందన్నారు అదేవిధంగా అరటికీ మరోసమస్య సిగటోమామచ్చ వలన చెట్లపైనే అరటికా యలు మాగుడు,రకరలవ్యాధులతో అరటిరైతులుచాలాఇబ్బందులుపడుతున్నారు అందుకోసమేఅ రటి22వేలుటన్నుతో ఉద్యానశాఖఅదికారులు కోనుగోలుచేసిఅధుకోవాలి,ప్రతిరైతుసేవాకేంద్రములో కోల్డ్ స్టోరేజీలు ఎర్పాటుచేయాలి,ప్రతిఉద్యానరైతుకుతోంభైశాతముతో నాణ్యమైనవిత్తనాలు, మల్చింగ్ పేపర్ , ప్రభుత్వనర్సరీలుద్వారా,మంచినారులు,అందించి అనంతపురముజిల్లానుహర్టీకల్చరల్ హబ్ గా చేసిఅన్నివిధాలుగా ఉద్యానరైతులను అధుకోవాలని ప్రభుత్వాన్ని అంద్రప్రధేశ్ రైతుసంఘముగాడి మాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు టి. వీరయ్య,పి. పూలరంగడు, పెద్ద బాలనరసింహుండు,రైతులు మారుతీ, అంకీరెడ్డీ,గురుస్వామి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గం రైతుల కోసం కీలక ముందడుగు

### ధర్మవరం రైతుల నీటి సంక్షోభానికి శాశ్వత పరిష్కార దిశగా మంత్రి సత్య కుమార్ యాదవ్ ముందడుగు!

హెచ్.ఎన్.ఎస్.ఎస్ కెనాల్ నుంచి పీఏబీఆర్ రైట్మెయిన్ కెనాల్‌కు నీటిని తరలించే అవకాశాలపై హరీష్ బాబు సమీక్ష

రాప్తాడు, రామగిరి, కనగానిపల్లి ప్రాంతాల్లో నీటి తరలింపు అవకాశాల పరిశీలన



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గ రైతుల సాగునీటి అవసరాలు తీర్చడానికి అత్యంత ప్రాధాన్యమైన నిర్ణయ దిశగా మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు చొరవ తీసుకుంటున్నారు. హంద్రీ–నీవా సుజల స్రావంతి ( హెచ్ ఎన్ ఎస్ ఎస్) కెనాల్ నుండి పెన్నా అహోబిలం బ్యాలెన్స్ రిజర్వాయర్ (పి. ఏ.బి.ఆర్) రైట్మెయిన్ కెనాల్‌కు నీటిని మళ్లించే ప్రతిపాదనను అధికారులు ప్రస్తుతం సాంకేతికంగా పరిశీలి స్తున్నారు. ఈ కీలక ప్రణాళిక అమలు అయితే, ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 30 నుండి 40 చెరువులకు దాదాపు 1 టి ఎం సి నీరు అందే అవకాశం ఉంది. ఈ నీటి ప్రాజెక్టు ద్వారా తాడిమర్రి, బత్తలపల్లి మండలాల పరిసర గ్రామాల ప్రాంతాల్లోని వేలాది మంది రైతులకు సాగునీటి కొరత తప్పనుంది. ప్రత్యేకించి ఈ సంవత్సరపు రబీ సీజన్‌లో పంటలు వేసుకోవడానికి ఇది అత్యంత కీలక సమయం కావడంతో, రైతులందరికీ తక్షణం నీరు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్, హంద్రీ–నీవా ఇంజనీరింగ్ అధికారులు, పీఏబీఆర్ ఇంజనీరింగ్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. రైతుల సమస్యలపై ఎప్పుడూ చిత్తశుద్ధితో స్పందించే నాయకుడిగా పేరొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మంత్రి నియోజకవర్గ



ఇన్చార్జ్ హరీష్ బాబు, హంద్రీ–నీవా ఇంజనీరింగ్, పీఏబీఆర్ ఇంజనీరింగ్ అధికారులు, నీటిపారుదల శాఖ బృందం కలిసి రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం, కనగానిపల్లి మండలాల వద్ద నీటిని తరలించే మార్గాలు, సాంకేతిక సాధ్యాసాధ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో: హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ లెవెల్, పీఏబీఆర్ రైట్మెయిన్ కెనాల్‌కు కనెక్ట్ చేసే పొడవు, నీటి ప్రవాహ సామర్థ్యం, లిఫ్టింగ్ అవసరమా లేదా, మోటర్లు/పంపుల సామర్థ్యం, తాత్కాలిక–శాశ్వత నిర్మాణాల సాధ్యత, అన్న అంశాలను అధికారులు సమగ్రం గా పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ— తాడిమర్రి, బత్తలపల్లి రైతులు ఎన్నేళ్లుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఆందోళనను గమనించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, తక్షణమే నీటి తరలింపు అవకాశాలను పరిశీలించమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా, ఈ సంవత్సరమే—ఈ సాగు సీజన్‌లోపే—రైతులకు నీరు అందేలా సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది, అని తెలిపారు. అలాగే, మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజల సమస్యలకు స్పందించే నాయకుడు. రైతుల అవసరం కోసం ఆయన చూపుతున్న చిత్తశుద్ధి, నిబద్ధత ఇలా ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయి. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా మంత్రి సత్య కుమార్ యాదవ్ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు, అని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాఘవేంద్రరావు, సంతోష్ నాయక్, రామాంజి నాయక్, బిజెపి నాయకులు ఆకులేటి వీరనారప్ప, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, సోమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మారుపేరు టిడిపి

-కష్టపడ్డ వారందరికీ గుర్తింపు -

టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరుగా ఉంటోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి పేర్కొ న్నారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ తదితర నాయకులతో సమావేశమై బూత్, క్లస్టర్ తదితర సమావేశాలు, కార్యకర్తల చైతన్యం తదితర అంశాల గురించి చర్చించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూ పురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఓ ప్రత్యేకత ఉంటుందన్నారు. ఆ ప్రత్యేకతను, ప్రతిష్టతను పెంపొందించే బాధ్యత కార్యకర్తలపై ఉంటుందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధిపై ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి చైతన్యవంతులను చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాల న్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులుతో పట్టణ పరిధిలోని బూత్ నంబర్ 108, 114 సంబంధించిన బూతుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ డైమండ్ బాబా, క్లస్టర్ ఇంచార్జిలు రాఘవేంద్ర, ఇందాద్, యూనిటీ ఇన్చార్జిలు ముబారక్, మహబూబ్ బాషా, బీసీ సెల్ అధ్యక్షులు రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్, ఫాజిల్, జహూర్ పాల్గొన్నారు.

## హనుమద్ వ్రతం ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో డిసెంబరు 2, 3 తేదీల్లో నిర్వహించనున్న హనుమద్ వ్రతానికి సంబం ధించి ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం దేవస్థానం ఆవరణలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. డిసెంబరు 2 వ తేదీన సాయంత్రం గుంతకల్లు పట్టణం హనుమాన్ సర్కిల్ నుండి కసాపురం



గ్రామంలోని నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం వరకు బ్రహ్మోత్సవం నిర్వహిస్తామన్నారు. 3వ తేదీ దేవస్థానంలో హనుమద్ వ్రతం ఉంటుందన్నారు. ఇందుకుగాను అవసరమైన ఏర్పాట్లపై తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి ఈ సమావేశంలో చర్చిం చారు. ఈ కార్యక్రమంలో గుంత కల్లు డిఎస్పీ ఆముదాల శ్రీనివాస్, గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, నెట్టికం టి ఆంజనేయ స్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్, ఈఓ మేడిరాజు విజ యరాజు, ఏఈఓ ఓంకార వెంకటేశ్వర్లు, దేవస్థానం అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, వేద పండితులు, అర్చకులు, విద్యుత్తు, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, ఆర్టీసీ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులు మరింత మెరుగుపడాలి

-కార్మికులు విధులకు హాజరు కాకపోతే చర్యలు

-మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. సోమవారం తెల్లవారుజామున ఆయన మొదటి డివిజన్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించికార్మికుల హాజరు పట్టిక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విధుల్లో ఉన్న అధికారులు, కార్మికులకు పలు సూచనలు చేశారు. విధులకు సక్రమంగా హాజరుకాని కార్మికులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రధానంగా పారిశుద్ధ్య కార్యదర్శులు, మేస్త్రీలు ఆయా వార్డుల్లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వార్డులను తరచూ గ్యాంగ్ వర్క్ లు నిర్వహించి పారిశుద్యం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆకస్మిక తనిఖీల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా లేకపోయినా, విధుల్లో ఉండాల్సిన కార్మికులు లేకపోయినా చర్యలు తప్పవని చైర్మన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, వివిధ వార్డుల పారిశుద్ధ్య వివిధ వార్డుల పారిశుద్ధ్య కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రత్యేక గ్రీవెన్స్

- ఫిర్యాదుల స్వీకరణలో బాలకృష్ణ కార్యదర్శులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు బాలకృష్ణ కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసం వద్ద బాలకృష్ణ కార్యదర్శులు మండల స్థాయిలో ఉన్న అందరి అధికారులతో కలిసి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం రూరల్ మండలం వ్యాప్తంగా 14 గ్రామ పంచాయితీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీ రూపంలో బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులకు ఇచ్చి, సమస్యలను వివరించారు. వాటిని పరిశీలన చేసిన వారు వెంటనే ఆయా విభాగాల అధికారులకు ఇచ్చి పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం రూరల్ మండలంలోని 14 గ్రామ పంచాయితీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఇందులో అత్యధికంగా రెవెన్యూ సమస్యలు రావడం జరిగిందన్నారు. మొత్తం 72 మంది సమస్యలను అర్జీ రూపంలో తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఇందులో 21 సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించగా మిగిలిన 51 సమస్యలను త్వరతగతిన పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా వివిధ సమస్యలపై అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలకు, మండల స్థాయి అధికారులకు, సిబ్బందికి ఎమ్మెల్యే కార్యాలయం భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వెంకటేష్, ఎంపీడీఓ మహేశ్వరమ్మ, గృహ నిర్మాణ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, విద్యుత్ శాఖ, విద్యాశాఖ తో పాటు మండల స్థాయిలో ఉన్న అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం




ప్రజాభూమి, హిందూపురం టౌన్

రైతులను అన్ని విధాలా ఆదుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయ డమే ప్రభుత్వ లక్ష్యమై వ్యవసాయ, అనుబంధ విభాగాల అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని సోమవారం హిందూపురం మం డలం బీరేపల్లి గ్రామపంచాయతీలో వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అలాగే హిందూపురం మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో "రైతన్నా మీకోసం" ఇంటింటా సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సబ్సిడీపై అందజేస్తున్న వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, విత్తనాలు తదితర అంశాలపై రైతులకు వివరించారు. దీనికి తోడు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో రైతుల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. రైతులు ఆయా పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హిందూపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి, కిరికెర సింగల్ విండో అధ్యక్షులు శంకర్, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉద్యాన అధికారి మహేష్ ,అంజిరెడ్డి , కేశవరెడ్డి ,సత్యనారాయణ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, హనుమంతరాయుడు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ వేధిస్తున్నాడని కమిషనర్ కు మహిళ ఫిర్యాదు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

గతంలో కురిసిన వర్షాలకు తన సొంత స్థలంలో నిర్మాణం చేసుకున్న ప్రహరీ గోడ కూలిపోవ డంతో అదే స్థలంలో ప్రహరీ గోడ నిర్మాణం చేస్తుంటే ఆ వార్డు కౌన్సిలర్ తమను వేధిస్తున్నాడని బెంగళూరు రోడ్డులో నివాస ఉంటున్న మహిళ కమిషనర్ ముందు వాపోయింది. సోమవారం ఈ విషయంపై ఆ మహిళ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కలిసి తమ సమస్యను వివరించింది. తనకు భర్త లేదని, తన అత్తమామలకు వయసు మీరిందని, పెద్దల నుంచి సక్రమించిన ఆస్తిని కాపాడుకోవాలని, గోడ కూలిపోతే ఆ గోడను నిర్మాణం చేస్తుంటే ఆ వార్డు కౌన్సిలర్ తమను వేధిస్తున్నాడని వాపోయింది. వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని, అదేవిధంగా తమ ఆధీనంలో ఉన్న స్థలాన్ని సర్వే చేయించాలి కోరింది. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ వార్డు కౌన్సిలర్ పై తమకు చర్యలు తీసుకుని అధికారం లేదని, మున్సిపల్ సిబ్బంది ఎవరైనా మిమ్మల్ని వేధించి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. స్థల సర్వేకు సంబంధించి పురపాలక సంఘంలో సర్వేయర్ లేరని, నిబంధనల మేరకు మండల కార్యాలయంలో ఫీజు చెల్లిస్తే మండల సర్వేయర్ వచ్చి సర్వే చేస్తారని సూచించారు.

# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, నవంబరు 25, 2025

16


# అనుమతులు లేని కట్టడాలను కూల్చివేస్తాం

-అనుమతులు లేని నిర్మాణాలకు బిపిఎస్ ద్వారా క్రమబద్దీకరణ

-మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘం వ్యాప్తంగా అనుమతి లేని భవనాలు, అదనపు అంతస్తులు అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తామని, అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన భవనాలకు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బిపిఎస్) 2025 పథకాన్ని సద్వినియోగం చేసుకొని సక్రమం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ విషయంపై సోమవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తన ఛాంబర్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి బి.పి.ఎస్ పథకానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. పురపాలక సంఘ వ్యాప్తంగా అనుమతులు లేకుండా చేసిన నిర్మాణాలను ప్రభుత్వ అనుమతులు మంజూరు చేయడానికి కోసం బిపిఎస్ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. 1985 జనవరి ఒకటవ తేదీ నుంచి 2025 ఆగస్టు 31 వరకు అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన భవనాలతో పాటు అనుమతులు పొంది నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేసిన భవనాలన్నిటిని ఈ పథకం ద్వారా క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు. హిందూపురం పురపాలక సంఘంలో దాదాపు 400 వరకు అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు ఇప్పటికే గుర్తించడం జరిగిందన్నారు. దీంతోపాటు సచివాలయాల్లో ఉన్న ప్లానింగ్ కార్యదర్శులతో పాటు పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది ఇంటింటి సర్వే చేపడతామన్నారు. ప్రతి భవనాన్ని పరిశీలన చేసి అనుమతులు లేని భవనాలు ఎన్ని ఉన్నాయి, అనుమతులు పొందినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఎన్ని నిర్మాణాలు ఉన్నాయి అనే విషయాలపైన సమగ్ర సర్వే చేయిస్తామన్నారు. అక్రమ నిర్మాణం అని గుర్తించిన వెంటనే వారికి నోటీసు ఇచ్చి బిపిఎస్ పథకం ద్వారా సక్రమం చేసుకోవాలని సూచించడం జరుగుతుందన్నారు. అప్పటికీ వారు స్పందించక పోతే ప్రభుత్వ ఆదేశాల మేరకు అలాంటి నిర్మాణాలను కూల్చివేస్తామన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా కఠినమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందన్నారు. వీటితోపాటు ఇప్పటికే పురపాలక సంఘంలో దాదాపు 90 వరకు అక్రమ నిర్మాణాలను గుర్తించి ఛార్జ్ షీట్ వేయడం జరిగిందని, వీరు కూడా బిపిఎస్ పథకం ద్వారా సక్రమం చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశమిచ్చినట్లు వివరించారు. అక్రమ నిర్మాణాలను సక్రమం చేసి అనుమతులు ఇచ్చిన ఉత్తర్వులను కోర్టులో చూపిస్తే అలాంటి కేసులు కొట్టివేయడం జరుగుతుందన్నారు. వచ్చే సంవత్సరం మార్చి 11వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశమిచ్చినట్లు తెలిపారు. అక్రమ నిర్మాణాలను సక్రమం చేసుకునేవారు రూ.10 వేలు చెల్లించి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను చేసుకోవాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి మొత్తం ఎంత చెల్లించాలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఆయా భవనాల యజమానులకు వివరించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు అక్రమ లేఅవుట్లు సక్రమం చేసుకోవడానికి సైతం ప్రభుత్వం అవకాశం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ రెండింటిని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. అయితే ప్రభుత్వ భూములు, ఎండోమెంట్స్, నదీతీరం, వాగు వెంబడి, మాస్టర్ ప్లాన్ లో రోడ్లు, ఓపెన్ స్పేస్, ఉద్యానవనాలకు వినియోగించే స్థలాలు, 2025 ఆగస్టు 31 తర్వాత జరిగిన నిర్మాణాలు, కోర్టులో వివాదాలు ఉన్న వాటికి అర్హత లేదన్నారు. ఈ సమావేశంలో ఏసిపి చంద్రమ్మ, టిపిఓ అబ్దుల్ సత్తార్ లు పాల్గొన్నారు.



## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రథమ భారత స్వాతంత్ర్య సమరయోధుడు

- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

ప్రజాభూమి, వేముల

క్రీస్తుశకం 1857లో జరిగిన ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామానికి అనగా సిపాయిల తిరుగుబాటుకు 10 ఏళ్ల ముందే ఆంగ్లేయుల, ఈస్ట్ ఇండియా కంపెనీ దుష్టపాలనపై తిరుగుబాటు చేసి వీరమరణం పొందిన భారత తొలి స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. సోమవారం వేంపల్లి లో స్వర్గీయ నరసింహారెడ్డి 219వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ నరసింహారెడ్డి పోరాట పటిమ, వీరత్వం ప్రతి తెలుగు వాడికి, ప్రతి భారతీయునికి స్ఫూర్తిదాయకం అన్నారు. నరసింహారెడ్డి పోరాట స్ఫూర్తితో ప్రజాస్వామ్య పద్ధతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుష్ట పాలనపై పోరాటం సాగించాలని తులసి రెడ్డి పిలుపునిచ్చారు.

అబుల్ కలాం ఆజాద్భారతరత్న ,భారత తొలి విద్యాశాఖ మంత్రి స్వర్గీయ అబుల్ కలాం ఆజాద్ అసలైన జాతీయవాది అని, హిందూ ముస్లిం ఐక్యత కోసం, కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం, దేశ స్వాతంత్రం కోసం కృషిచేసిన మహానీయుడిని తులసి రెడ్డి శ్లాఘించారు.అబుల్ కలాం ఆజాద్ 67వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.

పట్టాభి జయంతి

కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు, స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య ధన్య జీవి అని ఆయన 145వ జయంతి సందర్భంగా తులసి రెడ్డి కీర్తించారు.

రక్తదానం మహాదానం

రక్తదానం మహాదానమని అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా తులసి రెడ్డి పిలుపునిచ్చారు .ఆరోగ్యవంతులైన స్త్రీ పురుషులు రక్తదానం చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా ఎంతో మందికి ప్రాణదాతలు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేశు, శ్రీనివాసులు, బద్రీనాథ్, రాఘవయ్య, రవి, రమణ, వినయ్, నాగరాజు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని గాంధీ సర్కిల్ లో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కోసం దాతలు సోమవారం రూ. 2,01,116/ విరాళంగా అందజేశారు. షిరిడి సాయి ఆగ్రోస్ మమత, భరత్ శాశ్వత సభ్యత్వం కింద సంబంధిత విరాళాన్ని అందచేసినట్లు తెలిపారు. దేవాలయ నిర్మాణం కోసం దాతలు విరివిగా ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు. శాశ్వత సభ్యత్వం కింద రూ.2 లక్షల విరాళం అందించడం పట్ల ఆలయ కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## కృషి, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చు

- గుంతకల్లు వన్ టౌన్ సిఐ మనోహర్

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

కృషి, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ మనోహర్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న అక్కచెల్లెలు ఇద్దరూ అమూల్య, నందిని జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. వీరిరువురిని సోమవారం సాయంత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు గుంతకల్లుకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్ళు ఇరువురు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు.వారు చిన్ననాటి నుండి క్రికెట్ పై మక్కువతో మండల జిల్లా రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని వక్తలు పేర్కొన్నారు. అనంతరం అమూల్య నందినిలను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సాలా బాయి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకటేశ్వర్లు, సాయి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ప్రభాకర్, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు చంద్రశేఖర్, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## బూటకపు ఎన్ కౌంటర్లను నిరసిస్తూ ప్రజా సంఘాల ఆందోళన

ప్రజాభూమి ప్రతినిధి గుంతకల్లు:

బూటకపు ఎన్కౌంటర్లను నిరసిస్తూ సోమవారం గుంతకల్లు పట్టణంలో పొట్టి శ్రీరాములు సర్కిల్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నువ్వు డెమోక్రసీ, సిపిఐ, సి ఎల్ సి, ఓపిడిఆర్, సంచార జాతుల సంక్షేమ సంఘం, ఐ ఎఫ్ టి యు, ఏ ఐ ఎస్ ఎఫ్ తదితర వాపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ ను రద్దుపరిచి మావోయిస్టు నాయకులతో మోడీ ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలన్నారు.పోలీసుల అదుపులో ఉన్న తిప్పరి తిరుపతి (దేవ్ జీ) నీ కోర్టులో హాజరు పరచాలని,బూటకపు ఎన్కౌంటర్లకు పాల్పడిన పోలీసులు మీద హత్యా నేరం కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవి ప్రాంతంలో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మా , ఆయన భార్య రాజక్క , టెక్ శంకర్ మరికొందరు మావోయిస్టులను విజయవాడ పరిసర ప్రాంతాలలో పట్టుకొని వచ్చి చిత్రహింసలకు గురిచేసి నిరాయుధలను చేసి ఎదురు కాల్పుల పేరిట బూటకపు ఎన్కౌంటర్లకు పాల్పడి పోలీసులు హత్యలు చేయడాన్ని, ఈ అమానుష హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదివాసులు నివసిస్తున్న దండకారణ్యం ప్రాంతంలో సహజ నిక్షేపా లను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడానికి ఆపరేషన్ కగార్ పేరుతో దాదాపుగా 5 లక్షల మంది పారామిలటరీ సైన్యాన్ని ని ఉపయోగించి మావోయిస్టులను , ఆదివాసులను ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేయడం జరుగుతున్నది..2026 మార్చి 30 కి దేశంలో మావోయిస్టులను లేకుండా చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం పాసిస్ట్ పరిపాలను కొనసాగిస్తూ ఉద్యమకారులను తీవ్రంగా అణచివేస్తోందన్నారు.ఇదే విధానాలను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్రంలో ఆపరేషన్ సంభవ్ పేరుతో జీవించే హక్కును , భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాస్తూ బూటకపు ఎన్కౌంటర్లకు సహకరిస్తోందన్నారు.ఈ బూటకపు ఎన్కౌంటర్లను ప్రజాస్వామ్యకవాదులు ప్రగతిశీల శక్తులు ఖండిస్తూ తమ నిరసనను తెలపాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు అడ్వకేట్ సురేష్ , ఏపీ సిఎల్సి జిల్లా కార్యదర్శి ఆదినారాయణ , ఓపిడిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు , సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు , ముస్లిం మత పెద్ద మాలిక్, ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి , రామదాసు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ , తదితరులు మాట్లాడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు , కమిటీ సభ్యులు జిలాన్ , సత్తార్ , షేక్షావలి,రఘు, బాష , నారాయణ,విశ్వనాథ్, గోపి, జానయ్య,నాగార్జున పాల్గొన్నారు.

## సత్య సాయి బాబా శత జయంతోత్సవాలు చంద్రబాబు లోకేష్ శభాష్ అనిపించారు..

సిపిఐ నాయకులు

- ప్రభుత్వ అధికార ట్రస్ట్ సమన్వయంతో పనిచేసింది

- మాజీ మంత్రి పల్లెకు అభినందనలు తెలిపిన సిపిఐ నాయకులు

ప్రజా భూమి, ధర్మవరం



ఆధ్యాత్మిక విశ్వాసం, సేవ, అధికార ప్రభుత్వ యంత్రాంగం కలయికతో భగవాన్ సత్యసాయి బాబా శతజయంతోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు .... ఇదో చారిత్రాత్మక ఘట్టంగా చరిత్రలో మిగిలిపోతుందని సిపిఐ నాయకులు కితాబిచ్చారు. సత్య సాయి జయంతి ఉత్సవాలు ముగిసిన అనంతరం సోమవారం సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఐ రాష్ట్ర నాయకులు కాటమయ్య, జింకా చలపతి, ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు లు మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డిని తన స్వగృహంలో కలసి ప్రశంసించారు. స్థానిక శాసన సభ్యురాలుగా సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు గత మూడు నెలలుగా పూర్తిగా శతజయంతోత్సవాలపై దృష్టి పెట్టి సక్సెస్ చేయడంలో కీలక పాత్ర పోషించారని వారు అభినందించారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని జయంతోత్సవాలను ముందుండి నడపడం సత్యసాయి పట్ల ఉన్న భక్తి విశ్వాసానికి ఇదో నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తనయుడు నారా లోకేష్ ప్రభుత్వపరంగా ఇక్కడే తిష్ట వేసి అటు ట్రస్ట్ ఇటు ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ ఎక్కడ లోటుపాట్లు రానీయకుండా చర్యలు తీసుకొని ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా విజయవంతంలో తీవ్రంగా కృషి చేశారని వారు పేర్కొన్నారు. సత్య సాయి బాబా ఆశీర్వాదం వల్లనే ఈ వేడుకలను వీరందరి చేత ముందుండి నడిపించారని వారి పేర్కొన్నారు. ఈ శత జయంతి ఉత్సవాలను కళ్లారా చూసి తిలకించడానికి వచ్చిన దేశ విదేశీ భక్తులు సైతం ఇక్కడ ఏర్పాట్లను చూసి పరవశించిపోయారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులతో పాటు ప్రధానంగా పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె సింధూర రెడ్డి లు ప్రభుత్వం తరఫున ప్రత్యేక నిధులు తీసుకురావడం అటు సత్యసాయి ట్రస్ట్ కూడా ఉత్సవాలను భారీగా జరప తలపెట్టాలని భావించడం చూస్తుంటే సత్య సాయి బాబా వెనకుండి భక్తులందరికీ ఎటువంటి లోటుపాట్లు రానీయకుండా పూర్తిగా భక్తి పారావశ్యంతో భక్తులు కొలిచేలా చేశారోమోననిపిస్తోందని వారు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ కూడా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేసి భక్తులు మనశ్శాంతిగా స్వామిని కొలిచేలా చేయడంలో విశేష కృషి చేశారని ప్రశంసించారు.

## వాహనదారులు లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలి



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై సుభాన్

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ప్రధాన రహదారులలో పులివెందుల అర్బన్ ఎస్సై సుభాన్ తన సిబ్బంది తో కలసి సోమవారం వాహనాలు తనిఖీ లు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయ న వాహనాలకు సంబంధించి రికార్డులను పరిశీలించి, రికార్డులు లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాల న్నారు. ఇంటి నుండి బయటకు వచ్చే టప్పు డు హెల్మెట్ ధరించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్, మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, ఆయన సూచించారు.వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గంగమ్మ తల్లి, పోతురాజు స్వామి ల విగ్రహాల ప్రతిష్ట

- జడ్పీటీసీ మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



మండలం లోని పాములూరు గ్రామంలో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా శ్రీ ఎదురు గంగ మ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ విమాన కలశం ప్రతిష్ఠ అలాగే పోతురాజు స్వామి ప్రతిష్ఠ కార్యక్రమాలు గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామమంతా ఉత్సవ వాతావరణం నెలకొని, చిన్నా, పెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర్ రెడ్డి, ఆర్.ఎల్.వి. ప్రసాద్ రెడ్డి, మధు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నారాయణస్వామి రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, ప్రత్యూష రెడ్డి, మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మండల సమాఖ్య వార్షిక సమావేశం

- ఎంపీడీఓ కుళాయమ్మ

ప్రజాభూమి, వేంపల్లె





వేంపల్లె మండల సమాఖ్య వార్షిక సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో కుళాయమ్మ తెలిపారు. ఈ సమావేశములో గత ఆర్థిక సంవత్సర ప్రగతి సమీక్ష చర్చించుట జరిగింది. ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్ట్ నిధుల ద్వారా జీవనోపాదులు మెరుగుపర్చుకోవాల్సిన అవసరాలు తెలియజేశారు. ప్రాజెక్ట్ కార్యక్రమాల ప్రగతి గురించి వివరించారు. అనంతరం పదాధికారల ఎంపిక ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షురాలుగా నీలావతి, కార్యదర్శిగా లక్ష్మి దేవి, కోశాధికారిగా లక్షిప్రసన్న, ఉపాధ్యక్షురాలుగా శివకుమారి, ఉప కార్యదర్శి షబ్ నూర్ లను ఏకగ్రీవంగా ఈసీ సభ్యులు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుళాయమ్మ మాట్లాడుతూ ఎస్ హెచ్ జి సభ్యులు అందరూ పచ్చదనం పరిశుభ్రత పాటించి మండలానికి మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. అనంతరం ఏపీఎం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి సభ్య రాలు జీవనోపాదులు పెంపొందించు కొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. అలాగే ఐసీడీఎస్ సూపర్ వైజర్ మాట్లాడుతూ మహిళలు అందరూ అంగన్వాడీ ద్వారా అందిస్తున్న పథకం లను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి, బ్యాంక్ సిబ్బంది, అన్ని గ్రామసంఘాల ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

## క్రికెట్ బెట్టింగ్ మానకపోతే కఠిన చర్యలు తప్పవు -ఒంటిమిట్ట ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

ప్రజాభూమి ఒంటిమిట్ట:

క్రికెట్ బెట్టింగ్ యువతను దారి తప్పించే ప్రమాదకర అలవాటు అని, ఇందులో పాల్గొనేవారిపై కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఒంటిమిట్ట సబ్ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మలకాటుపల్లి, సాగాలాబాద్ గ్రామాల్లో ప్రజలతో నిర్వహించిన అవగాహన సభలో ఆయన మాట్లాడారు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ పేరుతో అనేక మంది యువకులు అప్పుల పాలై తమ భవిష్యత్తును చీకటిలోకి నెట్టుకుంటున్నారని ఎస్ఐ తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటున్న వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించడంలో ఎలాంటి వెనుకంజ ఉండదని హెచ్చరించారు. గ్రామాల్లో జరుగుతున్న బెట్టింగ్ ర్యాకెట్లను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడతారన్నారు క్రికెట్ బెట్టింగుల వలన ఎంతోమంది వ్యక్తులు తమ సంపాదించిన డబ్బులు, ఉన్న ఆస్తులు, ఇళ్లు, పొలాలు కోల్పోయి రోడ్డున పడిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యల వలన వారి కుటుంబ సభ్యులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు బెట్టింగ్ను పూర్తిగా మానుకోవడం ద్వారా యువత మాత్రమే కాకుండా వారి కుటుంబాలు, స్నేహితులు కూడా సురక్షితమైన, ప్రశాంతమైన జీవితం గడపగలరని ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి గ్రామస్తులకు సూచించారు. గ్రామస్థులు తమ పరిసరాల్లో ఇలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు క్రికెట్ బెట్టింగ్ నిర్మూలనలో ప్రజల సహకారం అత్యంత కీలకమని, సామూహికంగా ముందుకొస్తే మాత్రమే ఈ సమాజ వ్యాధిని అరికట్టవచ్చని ఆయన పిలుపునిచ్చారు.





# నమ్మకమైన ఉత్తమ వస్త్రాలను అందించడమే ఈ లక్కీ షాపింగ్ మాల్ లక్ష్యం

### కాకినాడలో షోరూం ప్రారంభోత్సవంలో పాల్గొన్న నటి ప్రియాంక మోహన్, అనసూయ, హాస్య నటుడు ఆది







**ప్రజా భూమి ప్రతినిధి – కాకినాడ**

తెలుగు చలనచిత్ర తారలు సోమవారం కాకినాడలో సందడి చేశారు. ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ లక్కీ షాపింగ్ మాల్ కాకినాడలో తన 14వ షోరూంను సినీ తారలు ప్రియాంక మోహన్(ఓజి ఫేం), హాస్యనటుడు ఆది, నటి అనసూయ, సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మకమైన నాణ్యతతో పాటు మీ బడ్జెట్ ధరల్లో ఉత్తమ సేవలను, వస్త్రాలనూ అందించడంలో ఇదొక మైలురాయి వంటిదని కాకినాడ, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు. యాజమాన్య ప్రతినిధులు శ్రీను, రత్తయ్య, స్వామి మాట్లాడుతూ జి౦4 ఫ్లోర్లలో ముస్తాబైన ఈ లక్కీ షాపింగ్ మాల్, కాకినాడ ప్రజల ఫ్యాషన్, జీవనశైలిని మార్చబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంపూర్ణ కుటుంబ కొనుగోలు అనుభవాన్ని లక్కీ షాపింగ్‌మాల్ ఇస్తుందన్నారు. ఎత్నిక్ వేర్ నుంచి ఆధునిక వెస్ట్రన్ స్టైల్స్ వరకు, మీకు అందుబాటులో ఉండే ధరలలో, ఆఫర్లతో మీకు ఆహ్వానం పలుకుతోందన్నారు. ప్రముఖ సినీ తార ప్రియాంక మోహన్, ప్రముఖనటి అనసూయ భరద్వాజ్, ఆదిలను చూసేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు ఉత్సుకత కనబరిచారు.

## విదేశాలకు సువార్త ప్రకటిస్తున్న పాస్టర్ ప్రవీణ్ పాల్ కు చిరు సత్కారం



**ప్రజాభూమి ప్రతినిధి – ఏలేశ్వరం**

ఏలేశ్వరం మండలంలోని తిరుమాలి గ్రామంలో మిరాకిల్ మినిస్ట్రీస్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధినేత,కాకినాడ జిల్లా పాస్టర్ ఫెలోషిప్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాస్టర్ పలివెల ప్రవీణ్ పాల్ విదేశాలకు సువార్తకు వెళుతున్న సందర్భంగా ఏలేశ్వరం మండల పాస్టర్ ఫెలోషిప్ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రవీణ్ పాల్ ఆఫ్రికా ఖండంలో మూడు దేశాలు సువార్త చేయుటకు వెళుతున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించామన్నారు. అలాగే ఆయన వెళ్లే ప్రతి చోట దేవుడు ఆయన వెంట ఉండి ఎన్నో అద్భుతాలు జరిగేలా చేయాలని,క్షేమంగా భారతదేశానికి తిరిగి చేరుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు కుంపట్ల పాల్ ప్రసాద్,గౌరవ అధ్యక్షుడు జాన్ విల్సన్ బాబు,ఫౌండర్ ఎస్.ఎలైజా, వైస్ ప్రెసిడెంట్ పి ప్రకాష్ పాల్, సెక్రటరీ ఏబీవీ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ వి నిల్సన్ బాబు,ట్రెజరర్ వాసా సామ్యూల్,బి కుమార్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాలేజి సెంటర్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు



**ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి**

వేగేశ్వరపురం కళాశాల, హైస్కూల్ సెంటర్ లో ఇటీవల కాలంలో మోటార్ వాహనాలు కారణంగా ప్రమాదాలు జరుగుతున్న నేపధ్యంలో తాళ్లపూడి పోలీస్‌లు ఆలోచన మేరకు కాలేజీ సెంటర్‌లో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించారు. ముక్యంగా కాలేజి, హైస్కూల్, కాలేజి విద్యార్థిని, విద్యార్థులు బయటకు వచ్చే సమయంలో వారికి ఎటువంటి ఇబ్బంది ఎదురవ్వకుండా మోటార్ వెహికల్స్ ను కంట్రోల్ చేసేందుకు స్పీడ్ బ్రేకర్ల ఆలోచన చేసినట్లు ఎస్సై టి.రామకృష్ణ తెలిపారు. ఆర్ అండ్ బి కాంట్రాక్టర్, సిబ్బంది సహకారం తో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అతి వేగం ప్రమాదం అన్న నిబంధన అందరూ పాటించాలని ఎస్సై కోరారు.?

## ప్రత్తిపాడు మండలంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల

**ప్రజా భూమి ప్రతినిధి – ప్రత్తిపాడు**

ప్రతిపాడు మండలం లో అన్నదాత సుఖీభవ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సోమవారం ప్రారంభించారు. నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులతో కలిసి గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లను సందర్శిస్తూ కర పత్రాలు పంచుతూ, పథక లక్ష్యాలు, ప్రయోజనాలు గురించి రైతులకు వివరించారు. కూటమి ప్రభుత్వం సుఖీభవ పథకం ద్వారా ఏటా రూ. 20,000 ఆర్థిక సహాయం అందిస్తోంది అని. ఇది రైతుల పై భారం తగ్గించి, సమయానికి విత్తనాలు వేయడానికి, పంటలను సాగు చేసేందుకు ఉపయోగ పడుతోంది. అన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా లబ్ధి పొందిన రైతులు పథకం ఎంతో ఉపయుక్తంగా ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.




## స్పెషల్ ఇంటెలిజెన్స్ రివిజన్ (ఎస్ఆర్ఐ) ప్రక్రియ చాలా విస్తృతమైనది

### ఏలేశ్వరం ఇన్చార్జ్ తాసిల్దార్ ఎం. సూర్యప్రభ



**ప్రజా భూమి ప్రతినిధి – ఏలేశ్వరం**

స్పెషల్ ఇంటెలిజెన్స్ రివిజన్ ఎస్ ఐ ఆర్ 2026 మ్యాపింగ్ ఆఫ్ వాటర్ గూర్చి ఎలక్షన్ సూపర్వైజర్లు బూత్ అధికారులకు సోమవారం స్థానిక నగర్ పంచాయతీ సమావేశ మందిరంలో విస్తృతస్థాయి సమావేశాన్ని ఏలేశ్వరం ఇంచార్జ్ తహసీల్దార్ ఎం సూర్యప్రభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పెషల్ ఇంటిలిజెన్సీ రివిజన్ అనేది భారత ఎన్నికల సంఘం నిర్వహించే ఒక సమగ్రహ ఇంటింటి తనకి కార్యక్రమం అన్నారు. వాటర్ జాబితాలో కచ్చితంగా తప్పులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకునేందుకే ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఏలేశ్వరం ఇన్చార్జి తహసిల్దార్ ప్రత్తిపాడు తాసిల్దార్ ఎం సూర్యప్రభ తెలిపారు. సాధారణంగా ప్రతి ఏటా స్పెషల్ సమ్మరీ రివిజన్ జరుగుతుందని అలాగే కొత్త ఓటర్లు చేర్చడం చనిపోయిన వారి పేర్లను తొలగించడం చిరునామా మార్పు వంటి అంశాలు ఈ సందర్భంగా అధికారులకు అవగాహన కల్పించారు ఎస్ఐఆర్ ప్రక్రియ అనేది దానికంటే చాలా విస్తృతమైనదని ఆమె తెలిపారు ప్రక్రియ ముఖ్యంగా ఇంటింటిని తనిఖీ చేయడం బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లను గుర్తించి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలన్నారు. నకిలీ ఓటర్ల నమోదు చనిపోయిన వారి పేర్లు నమోదు వంటివి వెంటనే తొలగించాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ పి. సూర్యప్రకాశరావు తాసిల్దార్ డిప్యూటీ పుణ్యవతి ఎలక్షన్ అధికారులు బూత్ లెవెల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో బాలికల జట్టు మొదటి స్థానం సాధించింది



**ప్రజాభూమి ప్రతినిధి – పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ బాలికల జట్టు మొదట స్థానం సాధించింది. ఈ నెల 23 24 తేదీలలో కర్నూల్లో జరుగుతున్న 69 వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ రగ్బీ బాలికల పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ బాలికల జట్టు ప్రథమ స్థానం సాధించారు ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్ వెంకటరెడ్డి శివరామకృష్ణ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు పి దొరబాబు చైర్మన్ వియ్యపు రమన్నరాజు అభినందించారు జిల్లా జట్టుకు కోచ్ మేనేజర్లుగా పీడీలు శేషుకుమారి, కే నాగలింగేశ్వరరావు భార్గవ్ వ్యవహరిం చారన్నారు అని కోచ్ లక్ష్మణరావు తెలిపారు

## జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వడం కోసం ఏంపనాల్మెంట్ నిబంధన విధించిన అధికారులను వెంటనే డిస్మిస్ చేయాలి

- కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు



**ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ**

రాష్ట్రము చిన్న పత్రికల జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్ ఇవ్వడం కోసం ఏంపనాల్మెంట్ నిబంధ నలు విధించిన అధికారులని వెంటనే డిస్మిస్ చేయాలని కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్ర బాబు నాయుడుని సోమవారం డిమాండ్ చేశారు. అధికారుల తుగ్లక్ నిర్ణయం కారణంగా వేల మంది చిన్న పత్రికల జర్నలిస్ట్ లకు అన్యా యం జరుగుతోందని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు .గతంలో రాజశేఖరరెడ్డి, జగన్ లు చీకటి జి .ఓ లు తీసుకువచ్చి జర్నలిస్ట్ ల మీద అణచివేత చర్యలు , దాడులకు పాల్పడ్డారు అని, కేవలం ఒక్క సాక్షి దినపత్రిక కు 500 కోట్ల రూపాయల ప్రభుత్వ ప్రకటనలు నిబంధనలుకు విరుద్ధంగా జగన్ సాక్షి కి ఏక పక్షంగా కేటాయించారని గుర్తు చేశారు.

# సమిష్టి కృషి ఫలితంగానే అవార్డులు

### – అభినందన సభలో కమిషనర్ రాహుల్ మీనా

**ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం**

అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషితోనే నగరపాలక సంస్థకు అవార్డులు, ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. ఇటీవల నగరపాలక సంస్థకు 'జల్ సంచాయ్–జన్ భాగీదారీ' అవార్డు వరించిన సందర్భంగా సోమవారం పీజీఆర్ఎస్ హాల్ నందు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జల సంరక్షణలో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ప్రజల భాగస్వామ్యమే ఈ అవార్డుకు కారణమన్నారు. లక్ష్యాలను సమయానికి చేరుకోవడమే కాకుండా, అమలు విధానంలో పారదర్శకత చూపడంతోనే దేశ స్థాయిలో నగరపాలక సంస్థ నాల్గవ స్థానంలో నిలిచిందన్నారు. భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, ప్రజాభాగస్వామ్య కార్యక్రమాలతో అధికారులు అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. ఇదే ఉత్సాహం రానున్న రోజుల్లోనూ కొనసాగించాలని సూచించారు. అనంతరం అవార్డు సాధనలో సేవలందించిన ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సీఓసీ అధికారులు, సిబ్బందిని సత్కరించి మెమొంటోలు, ప్రశంశాపత్రాలు అందజేశారు.



వీరిలో ఈఈ ఎం.వి.కె.మాధవి, డీఈ సత్యనారాయణ, ఏఈ వి.వెంకటేష్, సీఓసీ ఇంఛార్జి రవితేజ, ఇతర సిబ్బంది ఉన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, అన్ని విభాగాల హెచ్ఓడీలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనం లో అంబేద్కర్ చిత్రపటానికి అవమానానికి నిరసన



**ప్రజా భూమి ప్రతినిధి – పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో అంబేద్కర్ భవన్లో అంబేద్కర్ చిత్రపటానికి అవమానం అని పి.వి రావు మాల మహానాడు. బహుజన సమాజ్ పార్టీ, వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో పాడా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి జరిగిన అవమానానికి బాధ్యులు ఎవరైతే ఉన్నారో వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పి.వి రావు మాల మహానాడు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నా మనీ వినతిపత్రం ఇవ్వటం జరిగింది. లేనియెడల ఉద్యమాలు చేస్తామని నాయకులు వివరిం చారు. ఈ కార్యక్రమానికి పి.వి రావు మాల మహానాడు టౌన్ అధ్యక్షులు వేలంగి వెంకటేష్ , జిల్లా సెక్రటరీ కొంగు నూకరాజు, బీ.ఎ.స్పీ పిఠాపురం. ఇంచార్జ్ కండవల్లి లోవరాజు, ఏ.వై.ఎం. అసోసియేషన్ అధ్యక్షులు, చిల్లి నూకరాజు, కూసి నూకరాజు,మాత నాగేశ్వరరావు,దళిత హక్కుల జిల్లా అధ్యక్షులు, సాక రామకృష్ణ, నాగేశ్వరరావు,బల్ల సురేష్, కండవల్లి సుబ్బారావు, మహేంద్రద సింహాచలం, ఏ.వై ఎం. అసోసియేషన్ సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

## 18వ క్యాప్ సి ఐక్య క్రిస్టమస్ పోస్టర్ను ప్రారంభించిన ? పి సి పి డబ్ల్యు ఏ క్రైస్తవ నాయకులు



**ప్రజాభూమి ప్రతినిధి – పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం మండలం దొంతమూరు గ్రామంలో ఈరోజు జరిగిన సర్వసభ్య సమావేశంలో సుమారు 120 మందికి పైగా నియోజకవర్గ పాస్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల నుండి జిల్లా నాయకులు మరియు క్రైస్తవ నాయకులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా కాకినాడ ప్రాంతం నుండి లవింగ్ హాండ్స్ అధినేత మేరా జేసుదాసు వాక్య సందేశం అందించారు. అందులో భాగముగా డిసెంబర్ 2 వ తారీఖున పిఠాపురం పట్టణంలో జరిగే 18 వ ఐక్య క్రిస్టమస్ ఆరాధన కార్యక్రమం యొక్క పోస్టర్లను క్రైస్తవ నాయకులు గౌరవ అధ్యక్షులు రేవరెండ్ డా.శ్యామ్సన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. రేవా. విక్టర్ సామ్యూల్ మాట్లాడుతూ ఇది మనందరం ఐక్యంగా చేసుకుంటే క్రిస్మస్ ఆరాధన ప్రతి గ్రామంలో నుండి ప్రతి సంఘములో నుండి అనేకమంది క్రైస్తవులు వచ్చి ఈ క్రిస్మస్ ఆరాధనలో క్రీస్తును ఆరాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక దైవజనులు దాసిబాబు దైవజనులను సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు దైవజనులు క్రైస్తవ నాయకులు ఫెలోషిప్ అధికారులు పాల్గొన్నారు.

## జ్యోతుల పౌండేషన్ ద్వారా224 జంటలకు పెళ్లి కానుక పంపిణీ.. ఆడపడుచుల కళ్ళల్లో ఆనందం

**ప్రజాభూమి ప్రతినిధి – జగ్గంపేట**

స్థానిక కాపు సామాజిక భవనంలో జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 224 జంటలకు ఒక్కొక్కరికి 20,000 చొప్పున సుమారు 45 లక్షల రూపాయలు చెక్కుల రూపాయలు చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ సృజన కృష్ణ రంగారావు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ పి రాజశేఖర్ హాజరయ్యారు. రాష్ట్రంలోనే జ్యోతుల నెహ్రూ ది ఒక ప్రత్యేక స్థానం ఆయన కుమారుడు తండ్రికి తగ్గ తనయుడిగా తన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న జ్యోతుల నవీన్ కుమార్ కూడా ఆయన పాద యాత్రలో ఇచ్చిన హామీ పెళ్ళి కానుక ప్రభుత్వానికి సంబంధం లేకుండా తన నియోజకవర్గంలో పెళ్లి చేసుకున్న ఆడపడుచులకు జ్యోతుల నెహ్రూ పౌండేషన్ ద్వారా అర్హులైన ప్రతి పేద ఒక్కరికి 20 వేల రూపాయలు చొప్పున అందజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం తన తండ్రి నెహ్రూ నుంచి పుణికి పుచ్చుకున్న నవీన్ ఎంత మంది ఈ విషయం సాధ్యం కాదని చెప్పిన తను ఇచ్చిన హామీ మేరకు ముందుకు సాగుతున్న నాయకులు



జ్యోతుల నెహ్రూ తనయుడు నవీన్ అని నియోజకవర్గ పరిధిలోనే కాకుండా ఉమ్మడి గోదావరి జిల్లాలో పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు ప్రజలు మాట్లాడుకోవడం జగ్గంపేట నియోజకవర్గంలో తమ నాయకులుగా ఉన్నందుకు ఆనందంగా ఉందని మాట్లాడుకోవడం తము అందరికీ చాలా ఆనందంగా ఉందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెళ్లి కానుక అందుకున్న లబ్దిదారులు మాట్లాడుతూ ఈ రోజుల్లో పెళ్ళి కి వచ్చి అక్షింతలు వేసి వెళ్ళి పోతారు కానీ ఇలా సొంత సొమ్ము ను పంచే నాయకులు జ్యోతుల కుటుంబం అని గత 2, నెలలు క్రితం 210 , మందికి పెళ్లి కానుక అందజేశారు, ఇప్పుడు మళ్ళీ ఈ కార్యక్రమం తలపెట్టారు. నవీన్ తల్లి మణెమ్మ, భార్య లక్ష్మీదేవి, లు కూడా ఒప్పుకుని ప్రోచహెంచడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన అడివి అభివృద్ధి సంస్థ చైర్మన్, తెలుగుదేశం పార్టీ జోన్ 2, ఇన్చార్జి సృజయ కృష్ణ రంగారావు చేతుల మీదుగా ఒక్కొక్కరికి 20, వేల రూపాయల చొప్పున మొత్తం 44,80,000 రూపాయలు, 224 చెక్కులు అందజేశారు, ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పిల్లా పాపలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. జగ్గంపేట నియోజకవర్గం క్లస్టర్ ఇన్చార్జి జాస్తి వసంతకృష్ణ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం గండేపల్లి మండలంలో సామూహిక పెళ్లిళ్లు నిర్వహించాలని జ్యోతుల నెహ్రు పౌండేషన్ ద్వారా నిర్వహించాలని సూచించారు దానికి యం ఎల్ ఏ, నెహ్రూ అంగీకరించారు, యం ఎల్ సీ పేరభతుల రాజశేఖర్ మాట్లాడుతూ పెళ్ళి కానుక అందుకున్న ప్రతి ఒక్కరూ నెహ్రూ దంపతులు, తనయుడు నవీన్ దంపతులను గుర్తు చేసుకోవాలని అన్నారు, పౌండేషన్ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎంత కష్టం వచ్చినా తను ఇచ్చిన హామీలను నెరవేర్చి తీరు తాననీ అన్నారు. దానికి ముఖ్య అతిధి గా వచ్చిన సృజయ కృష్ణ రంగారావు ను తనకు తన నియోజకవర్గ ప్రజలకు సహకరించాలని కోరారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. యం ఎల్ ఎ నెహ్రూ మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ఏదో తాను యంఎల్ఎగా ఉన్నంత కాలం ఉంచి ఆపేసేది కాదని తమ కుటుంబం ఉన్నంత కాలం ఈ పౌండేషన్ ద్వారా తన కుమారుడు నవీన్ కుమార్ ఇచ్చిన హామీలను కొనసాగుతాయని ఆయన అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యస్ వి యస్ అప్పలరాజు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, అడప భారత్, తోట రవి, జీను మణిబాబు, వీరం రెడ్డి కాశి బాబు, పోతుల మోహనరావు, పిల్ల చంటిబాబు, కోర్పు సాయి తేజ, అడబాల భాస్కరరావు, కందుల చిట్టిబాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి తదితర కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.